ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం, సెప్టెంబర్ 10, 2025 | సంపుటి - 21 | సంచిక 356 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## ప్రజాకవి కాళోజికి సీఎం నివాళి

న్యూఢిల్లీ, నినాదం:

ప్రజాకవి కాళోజీ నారాయణరావు జయంతి సందర్భంగా ఆమనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఘనంగా నివాళి అర్పించారు. ఢిల్లీలోని తన నివాసంలో ఆ మహనీయుడి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఆయనతో పాటు పలువు ఎంపీలు. కాళోజీ చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతనం ఉప రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు- వేసేందుకు తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలు బయలుదేరారు.

## మావోయిస్టు చీఫ్‌గా మళ్ళీ తెలుగోడే

- కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతి?
- పార్టీని మరింత బలోపేతం చేసేలా చర్యలు



గంగుల రాంగోపాల్, నినాదం బ్యూరో చీఫ్
హైదరాబాద్, సెప్టెంబర్ 9 :

మావోయిస్టు చీఫ్ ( కేంద్ర కమిటీ కార్యదర్శి) గా మన తెలుగోడు తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ బాధ్యత చేపట్టినట్లు తెలిసింది. మావోయిస్టు కేంద్రకమిటీ కార్యదర్శి నంబాళ్ళ కేశవరావు అలియాస్ బసవరాజ్ ఎన్ కౌంటర్ మరణంతో దిశా నిర్దేశనంచేసే నాయకుని కోసం వెతికి కేంద్ర కమిటీ కార్యదర్శిగా తిప్పిరి తిరుపతికి బాధ్యతలు ఇచ్చినట్లుగా సమాచారం. అనేక ఆటుపోట్లు ఎదుర్కొంటున్నా లెక్క చేయకుండా ధీటుగా జవాబిస్తున్న మావోయిస్టులు సమావేశం ఏర్పాటు చేసుకొని సెంట్రల్ మిలటరీ కమిషన్ చీఫ్ గా, పొలిట్ బ్యూరో సభ్యునిగా పని చేస్తున్న తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. ▸▸ తరువాయి2లో..

## ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం 2

### ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన ఏసీబీ

### గవర్నర్ అనుమతి కోరే అవకాశం



హైదరాబాద్, నినాదం:

ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫార్ములా ఈ కార్ రేసు కేసులో ఏసీబీ స్పీడ్ పెంచింది.ఈ కేసుకు సంబంధించిన నివేదికను ఏసీబీ అధికారులు రాష్ట్ర ప్రభుత్వానికి అందించారు. ప్రాసిక్యూషన్ అనుమతి ఇవ్వాలని నివేదిక పంపారు. ఇప్పటికే మాజీ మంత్రి కేటీఆర్‌ను రెండు సార్లు, ఐఏఎస్ అధికారి అరవింద్‌ను మూడు సార్లు ఏసీబీ ప్రశ్నించింది. అనుమతి రాగానే ఇద్దరిపై ఏసీబీ ఛార్జ్‌షీట్ దాఖలు చేయనున్నట్టు- సమాచారం. ఫార్ములా- ఈ కార్ రేసింగ్ వ్యవహారంపై 2024 డిసెంబరు 18న ఏసీబీ కేసు నమోదు చేసింది.



## 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు

### ఆన్‌లైన్‌లో ప్రారంభించిన మంత్రి దామోదర

సంగారెడ్డి, నినాదం:

34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేసు కోవడం సంతోషకరమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. 2

## ఏసీబీకి చిక్కిన టౌన్ ప్లానింగ్ అధికారి

### భారీ లంచం తీసుకుంటుండగా పట్టివేత

సంతకం చేసేందుకు రూ.10 లక్షలు డిమాండ్

హైదరాబాద్, నినాదం:

హైదరాబాద్ శివారులోని నర్సింగి మున్సిపాలిటీలో ఓ మహిళా అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు.





## తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి 2

### తిరుపూరు పరిశ్రామిక వేత్తలతో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

హైదరాబాద్, నినాదం:

తెలంగాణాలో దుస్తుల (అప్పెరల్) పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు రావాల్సిందిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తమిళనాడులోని తిరుపూరు దుస్తుల తయారీపరిశ్రమల యాజమాన్యాలను ఆహ్వానించారు. ఇక్కడి ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లో వస్త్ర పరిశ్రమలు నెలకొల్పడానికి ప్రపంచస్థాయి మౌలిక వసతులు సిద్ధంగా ఉన్నాయనీ తెలిపారు. మంగళవారం నాడు ఆయన తమిళనాడులోని కోయంబత్తూరు, తిరుపూరులను సందర్శించిన సందర్భంగా అక్కడి పారిశ్రామిక వర్గాలు, ఎగుమతిదారులతో మాట్లాడారు.

## గ్రూప్-1 మెయిన్స్ ర్యాంకులు రద్దు

- మెయిన్స్ పునః మూల్యాంకనం చేయండి
- కుదరకపోతే తిరిగి పరీక్ష నిర్వహించండి
- టీఎస్పీఎస్సీకి హైకోర్టు ఆదేశం
- ముచ్చటగా మూడోసారీ గ్రూప్-1 రద్దు..?



గ్రూప్1 మూల్యాంకనం, ర్యాంకింగ్ లిస్ట్‌పై తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. మార్చి 10న ఇచ్చిన ఫలితాల ఆధారంగా ప్రకటించిన జనరల్ ర్యాంకింగ్ లిస్ట్, మార్కుల జాబితాను ఉన్నత న్యాయస్థానం రద్దు చేసింది. సంజయ్ వర్సెస్ యూపీఎస్సీ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పునఃమూల్యాంకనం జరపాలని టీజీపీఎస్సీని ఆదేశించింది. ఈ ప్రక్రియను 8 నెలల్లోపు పూర్తిచేయాలని హైకోర్టు స్పష్టం చేసింది. ఇలా చేయని పక్షంలో మెయిన్స్ పరీక్షలు రద్దు చేయాల్సి వస్తుందని ఉన్నత న్యాయస్థానం వ్యాఖ్యానించింది.

హైదరాబాద్,సెప్టెంబర్9(నినాదం):

గ్రూప్-1మూల్యాంకనంలో అవకతవకలు జరిగాయని, పరీక్షలను రద్దు చేయాలని కోరుతూ కొందరు.. ఇప్పటికే ఎంపిక ప్రక్రియ పూర్తయి ఉత్తర్వుల దశలో ఉన్న పరీక్షలను రద్దు చేయరాదంటూ ఎంపి-కై-న అభ్యర్థులు మరికొందరు వేర్వేరుగా హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ పిటిషన్లపై జులై 7న న్యాయమూర్తి జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు వాదనలు విన్నారు. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించారు. పునఃమూల్యాంకనం సాధ్యం కాకపోతే ఎనిమిది నెలల్లో మళ్లీ మెయిన్స్ పరీక్షలను నిర్వహించాలని స్పష్టం చేసింది. దీంతో ఇప్పటికే సర్టిఫికెట్ వెరిఫికేషన్ అయిన అభ్యర్థులకు చుక్కెదురైనట్లయింది. ఈ పిటీషన్లపై జూలై 7న వాదనలు ముగియడంతో తీర్పును రిజర్వ్ చేసింది. 2023 అక్టోబర్ 21 నుంచి 27 వరకు జరిగిన గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు 21 వేల మంది విద్యార్థులు హాజరయ్యారు. ▸▸ తరువాయి2లో..




## 15వ ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్

- తొలి ప్రాధాన్యతలోనే 452 ఓట్లు
- సుదర్శన్ రెడ్డికి 300 ఓట్లు



ఉప రాష్ట్రపతి ఎన్నికలో ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ గెలుపొందారు. ఎన్నికల పోలింగ్ ప్రక్రియ సాయంత్రం 5 గంటలకు ముగియగా, ఓట్ల లెక్కింపు అనంతరం రాత్రి 7:30 గంటలకు ఫలితాలు వెలువరించారు. ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌కు 452 ఓట్లు- రాగా, ఇండీ కూటమి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డికి 300 ఓట్లు- వచ్చాయి. ఉపరాష్ట్రపతి ఎన్నికలో మొత్తం 97 శాతం పోలింగ్ నమోదైంది. 768 మంది ఎంపీలు ఓటు- హక్కు వినియోగించుకున్నారు. 13 మంది మినహా మిగతా ఎంపీలంతా ఓటు వేశారు.

న్యూఢిల్లీ,సెప్టెంబర్9(నినాదం):

ఇలా ఉండగా, ఉపరాష్ట్రపతి ఎన్నికల బరిలో అధికార ఎన్‌డిఎ కూటమి నుంచి సీపీ రాధాకృష్ణన్, ఇండీ కూటమి నుంచి బి.సుదర్శన్‌రెడ్డి పోటీ- చేసిన సంగతి తెలిసిందే.ఉపరాష్ట్రపతి ఎన్నికల పోరులో అంతిమ విజయం బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్ నే వరించింది. భారత రాష్ట్ర సమితి, బీజేడీ, శిరోమణి అకాలీదళ్ సభ్యులు ఓటు వేయలేదు. ఉపరాష్ట్రపతి అభ్యర్థులుగా ఎన్డీయే తరపున సీపీ రాధా కృష్ణన్, విపక్షాల ఉమ్మడి అభ్యర్థి జస్టిస్ బి.సుదర్శన్ రెడ్డి పోటీ- చేశారు. పార్లమెంట్ నూతన భవనంలోని 'ఎఫ్-101 వసుధ'లో ఉదయం 10 గంటలకు ప్రారంభమైన పోలింగ్.. సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. సాయంత్రం 6 గంటల నుంచి ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టారు. ▸▸ తరువాయి2లో..

## మేడారం అభివృద్ధికి రూ.150 కోట్లు

- సకాలంలో పనులు పూర్తి చేయాలి
- మేడారంపై సీఎం ప్రత్యేక దృష్టి
- దేవుళ్ళ వద్ద రాజకీయం చేసినోళ్ళు ఎవరు ఎదగలేదు
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క

వివరాలు 12



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (ములుగు) (నినాదం):



## టీజీఎస్ ఆర్టీసీ యాత్రాదానం

- ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో యాత్రలను దానం చేసే సదుపాయం
- పోస్టర్ ఆవిష్కరించిన మంత్రి పొన్నం ప్రభాకర్

హుస్నాబాద్,
సెప్టెంబర్ 9(నినాదం):

సామాజిక బాధ్యతలో భాగంగా 'యాత్రాదానం' అనే వినూత్న కార్యక్రమానికి టీజీఎస్‌ఆర్టీసీ శ్రీకారం చుట్టింది. వ్యక్తుల పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, పండుగలు, ఇతర శుభకార్యాలు, తదితర ప్రత్యేకమైన, ఆనందదాయకమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద ▸▸ తరువాయి2లో..

## భారత్‌కు క్షమాపణలు చెప్పాలి 2

### ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్

### ఇండియాకు వ్యతిరేకంగా సెనేటర్ వ్యాఖ్యలపై..

భారత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ ఆల్బనీస్ సూచించారు. ఆస్ట్రేలియాలో కొంత కాలంగా వలసదారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున జరుగుతున్న నిరసనల నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది.

## ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

- వరదలు, వర్షాల వల్ల దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఆదుకోండి
- రుణాల రీ స్ట్రక్చర్‌కు అనుమతించి భారం తగ్గించండి 2
- కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు సీఎం రేవంత్ వినతి



న్యూఢిల్లీ, సెప్టెంబర్9(నినాదం):

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు ఆర్థిక సాయం అందించాలని సిఎం రేవంత్ రెడ్డి కేంద్రాన్ని కోరారు. ఈమేరకు కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ- అయ్యారు. రాష్ట్రంలో భారీ వర్షాల వల్ల సంభవించిన నష్టంపై ఆర్థికమంత్రికి నివేదిక అందజేశారు. ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, కె.రఘువీర్‌రెడ్డి, బలరాం నాయక్ తదితరులు సీఎం వెంట ఉన్నారు. రేవంత్‌రెడ్డి దేశ రాజధాని ఢిల్లీలో పర్యటనలో ఉన్నారు.

## నేపాల్‌లో రాజకీయ సంక్షోభం

### ఆందోళనలు తీవ్రం

- మంత్రి బిష్ణుప్రసాద్‌ను తరిమికొట్టిన జనం
- మాజీప్రధాని ఇంటికి నిప్పుపెట్టడంతో సతీమణి సజీవ దహనం
- వరుసగా మంత్రుల రాజీనామాలు
- ఇప్పటికే ముగ్గురు మంత్రుల రాజీనామా
- దేశం విడిచేందుకు ప్రధాని ఓలి సిద్ధమైనట్లు వార్తలు

2 6



## 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం 2

### ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్, నినాదం:

ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు- చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.

## మావోయిస్టు చీఫ్‌గా మళ్ళీ తెలుగోడే

మొదటిపేజీ తరువాయి



తుపాకీ గొట్టం ద్వారానే రాజ్యాధికారం సాధించాలనే ఆకాంక్షతో ప్రజాయుద్ధానికి తెర లేపి, అలుపెరుగని పోరు సాగిస్తున్నా పాలకుల నిఘాకు చిక్కి శైల్యం అవుతున్న క్రమంలో మావోయిస్టు పార్టీని మరింత బలోపేతం చేసేలా మరోసారి పెద్దన్నగా మన తెలుగోడికే పెద్దపీట వేసింది. గతంలో సాయుధ ఉద్యమానికి నాయకత్వం వహించిన ముప్పాల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతిని కేంద్ర కమిటీ కార్యదర్శి బాధ్యతల నుంచి తప్పించి 2020లో కేంద్ర కమిటీ కార్యదర్శిగా నంబాళ్ళ కేశవరావు అలియాస్ బసవరాజ్ కు నాయకత్వ బాధ్యతలను అప్పగించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని శ్రీకాకుళం జిల్లా కోట బొమ్మాళి మండలం జియోనీపేట గ్రామానికి చెందిన నంబాళ్ళ కేశవ రావు అలియాస్ బసవరాజ్ 2025 మే 21వ తేదీ వరకు కేంద్ర కమిటీ కార్యదర్శిగా పని చేసి ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలోని బస్తర్ డివిజన్ నారాయణపూర్ జిల్లా అటవీ ప్రాంతంలో జరిగిన హోరాహోరీ ఎదురు కాల్పుల్లో నేలకొరిగారు. అనంతరం నాటి "వార్" మావోయిస్టుల దళపతి ముప్పాల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి సూచనల మేరకు మావోయిస్టు ఉద్యమం నడుస్తుందనే ప్రచారం సాగింది. ఇదిలా ఉండగానే నిత్య నిర్బంధాన్ని ఎదుర్కొంటూ కేంద్ర, రాష్ట్ర పాలకుల నిఘాకు చిక్కకుండానే ఎట్టకేలకు మళ్ళీ తెలంగాణ రాష్ట్రం జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణానికి చెందిన తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీకి మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి బాధ్యతలు అప్పగించినట్లు సమాచారం. తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ 1982– 83లో ఇంటర్మీడియట్ చదువుతున్న క్రమంలో ఆర్ఎస్ యు కు కార్యకలాపాలకు ఆకర్షితుడై చురుకుగా పని చేస్తూ అధ్యక్షుని గా ఎన్నికయ్యారు. 1984లో నక్సల్స్ ఉద్యమ విస్తరణకు శ్రీకారం చుడుతున్న క్రమంలో నిర్బంధం పెరగడంతో ఇక్కడ నుండి కరీంనగర్ ఎస్ఆర్ఆర్ కళాశాలలో డిగ్రీ చదివేందుకు చేరాడు. ఈ దశలో పోలీసుల నిర్బంధకాండను తట్టుకోలేక అజ్ఞాతంలోకి వెళ్ళాడు. ఆ నాటి నుంచి నేటి వరకు అంచెలంచెలుగా మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శి గా తిప్పిరి తిరుపతి ఎదిగారు. దళాల్లో చురుకైన వ్యక్తులను చేర్చుకోవడంలో శత్రువులను డేగ కళ్ళతో పసిగట్టడంలో తిరుపతి దిట్టగా నాటి నుంచి నేటి వరకు మావోయిస్టు పార్టీ లో పని చేస్తున్న,లొంగిపోయిన నాయకులు చెప్పుకుంటారు. ముప్పు పొంచి ఉందని ముందే పసి గట్టి శత్రువులను మట్టి కరిపిస్తారని, మావోయిస్టు చీఫ్ గా తెలంగాణ ప్రాంతానికి చెందిన తిప్పిరి తిరుపతి రాష్ట్రంలో మళ్లీ ఉద్యమ ఉధృతికి శ్రీకారం చుట్టి ఖాకీలకు కంటి మీద కునుకు లేకుండా చేస్తారనే ప్రచారం అప్పుడే అప్పుడే ఆరంభమైంది. మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శులు ముప్పాల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి, నంబాళ్ల కేశవ రావు అలియాస్ బసవరాజ్, తిప్పి తిరుపతి అలియాస్ దేవుజీ ముగ్గురు తెలుగోల్లే. కాగా నంబాళ్ల కేశవ రావు అలియాస్ బసవరాజ్ ఒక్కరు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన వారు కాగా ముప్పాల లక్ష్మణ్ రావు అలియాస్ గణపతి, తిప్పిరి తిరుపతి అలియాస్ దేవుజీ తెలంగాణ రాష్ట్రంలోని జగిత్యాల జిల్లాకు చెందిన వారే కావడం గమనార్హం.

## 34 జిల్లాల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్ల ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి

సంగారెడ్డి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీ నుంచి అన్ని జిల్లాల్లోని ప్రభుత్వ వైద్య ఆసుపత్రుల్లో క్యాన్సర్ డే కేర్ సెంటర్లను మంత్రి దామోదర రాజనర్సింహ ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20 బెడ్స్ కెపాసిటీతో 34 సెంటర్స్ ఏర్పాటు– చేసుకున్నామన్నారు. క్యాన్సర్ నివారణకు నోరి దత్తాత్రేయుడి సేవలు మరువలేనివని.. దత్తాత్రేయుడిని ఆరోగ్య శాఖ సలహాదారుగా నియమించుకున్నట్టు చెప్పారు. రేడియేషన్ సెంటర్స్, మొబైల్ కాన్సర్ సెంటర్ ఏర్పాటు– చేయాలన్నది ప్రభుత్వ సంకల్పమని మంత్రి దామోదర రాజనర్సింహ స్పష్టం చేశారు. ప్రతీ గ్రామంలో మొబైల్ కాన్సర్ సెంటర్స్ పని చేస్తాయని పేర్కొన్నారు. జర్మనీ, జపాన్ వెళ్లే స్థాయిలో నర్సులు ఆలోచన చేయాలని సూచించారు. రాబోయే కాలంలో 70 శాతం క్యాన్సర్ పెరగొచ్చు. ముందస్తు స్క్రీనింగ్ తప్పని సరిగా చేయించుకోవాలి. నర్సింగ్ విద్యార్థులకు ఫారెన్ లాంగ్వేజెస్ లో ట్రైనింగ్ ఇప్పిస్తాం. జపాన్, జర్మనీ భాషల్లో ప్రావీణ్యం కలిగి ఉండాలని.. మన దగ్గర ఏడాదికి 3 వేల మందిని నర్సు లను తీర్చిదిద్దుతున్నామని వెల్లడిరచారు.

## ఏసీబీకి చిక్కిన టౌన్ ప్లానింగ్ అధికారి

మొదటిపేజీ తరువాయి

నార్సింగి మున్సిపల్ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ ఆఫీసర్‌గా పనిచేస్తున్న మణిహారిక మంగళవారం లంచం స్వీకరిస్తుండగా అధికారులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. వివరాల్లోకి వెళితే, ఓ బాధితుడికి చెందిన లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీమ్ దస్త్రాలపై సంతకం చేసేందుకు మణిహారిక రూ. 10 లక్షలు లంచం డిమాండ్ చేశారు. బాధితుడు ఆమెకు ఇప్పటికే కొంత మొత్తాన్ని ముట్టజెప్పినట్లు– తెలిసింది. మిగిలిన మొత్తంలో భాగంగా రూ. 4 లక్షలు మంగళవారం తన కార్యాలయంలో స్వీకరిస్తుండగా, ముందుస్తు సమాచారంతో అక్కడే మాటు–వేసిన ఏసీబీ అధికారులు ఆమెను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఆమె వద్ద నుంచి లంచం సొమ్మును స్వాధీనం చేసుకున్న అధికారులు, మణిహారికను అరెస్ట్ చేశారు. అనంతరం ఆమెను ఏసీబీ కోర్టులో హాజరుపరిచి, జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు.

## ఈ-కార్ రేస్ కేసులో కీలక పరిణామం



ఏ1గా కేటీ–ఆర్, ఏ2గా ఐఏఎస్ అర్వింద్‌కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ చీఫ్ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిపై నమోదైంది. 9 నెలల పాటు– ఈ కేసును విచారించిన ఏసీబీ ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఈ కేసులో కేటీ–ఆర్, ఐఏఎస్ అర్వింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డి, కిరణ్ రావు, ఎఫ్ఈఓ లను ప్రాసిక్యూట్ చేసేందుకు గవర్నర్ అనుమతి కోసం ప్రభుత్వానికి రిపోర్టు ఇచ్చింది.. గవర్నర్ అనుమతి రాగానే ఫార్ములా ఈ కార్ రేసులో నిందితులపై చార్జ్ షీట్ దాఖలు చేసే అవకాశం ఉంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఫార్ములా ఈ కార్ ఈ రేస్ నిర్వహణ సంస్థకు హెచ్ఎండీఏ చెల్లింపులు జరిపింది. అయితే ఆర్బీఐ నిబంధనలు ఉల్లంఘించి విదేశీ కంపెనీకి నగదు బదిలీ అయిందని.. దాదాపు రూ.55 కోట్లు– దుర్వినియోగం జరిగినట్లు– ఏసీబీ కేసు నమోదు చేసింది. ఈ కేసులో ముగ్గురిపై ఏసీబీ ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. ఏ1గా మాజీ మంత్రి కేటీ–ఆర్, ఏ2గా సీనియర్ ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ మాజీ ఇంజినీర్ బీఎల్ఎన్ రెడ్డిల పేర్లను ఎఫ్ఐఆర్‌లో చేర్చిన సంగతి తెలిసిందే. అయితే, ఈ కారు కేసులో ఫెమా నిబంధనలు ఉల్లఘించినట్టు– ఈడీ తెలిపింది.

# తెలంగాణలో పెట్టుబడులు పెట్టండి

మొదటిపేజీ తరువాయి

అతిపెద్ద అప్పెరల్ తయారీ కేంద్రంగా తిరుపూరుగ్లోబల్ లీడర్ గా ఎదిగిందనిఆయన అన్నారు. 10 వేల దుస్తుల పరిశ్రమలతో'నిట్ వేర్ క్యాపిటల్ ఆఫ్ ఇండియా'గా తిరుపూరులక్షల మందికి ఉపాధి కల్పిస్తోందనిప్రశంసించారు. దేశంలోని 90 శాతం దుస్తులు, క్యాజువల్ వేర్, స్పోర్ట్స్ వేర్, సాక్సులు, టోపీల లాంటివి కాటన్ ఉత్పత్తులు తిరుపూరు నుంచే ఎగుమతి అవుతున్నాయని చెప్పారు. 1990 నుంచి తిరుపూరు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన దుస్తులను ఎగుమతి చేస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేసారు. నాణ్యతతో కూడినరెడీమేడ్స్ తయారీకి అవసరమయ్యే లాంగ్ స్టేపుల్ (పొడవు పోగుల) కాటన్ తెలంగాణాలో సమృద్ధిగా అందుబాటులో ఉందని శ్రీధర్ బాబు వారికి వివరించారు. తెలంగాణా వ్యవసాయ, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు అధ్యక్షతన ఏర్పాటు చేసే రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరు కావాల్సిందిగా వారిని కోరారు. త్వరలో దీనికి సంబంధించిన సమాచారం అందజేస్తామని తెలిపారు. అందరితో చర్చించిన తర్వాత తెలంగాణా నూతన టెక్స్ టైల్స్ పాలసీని రూపొందిస్తామని వెల్లడించారు. అమెరికా విధించిన 50 శాతం సుంకాల నేపథ్యంలో ఎగుమతులు దెబ్బతిన్నాయని, ఈ సమయంలోవస్త్ర పరిశ్రమ చేపట్టాల్సిన కార్యాచరణపైన కూడా చర్చించవచ్చని శ్రీధర్ బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన హీరో ఫ్యాషన్ గ్రూప్ (రామ్ రాజ్ కాటన్స్) ఛైర్మన్ కెఆర్ నాగరాజన్, ఎండీ సుందరమూర్తిలను ప్రత్యేకంగా కలిసారు.సౌత్ ఇండియా మిల్స్ అసోసియేషన్ (సిమా) సెక్రటరీ జనరల్ కె. సెల్వరాజ్, సంస్థ సభ్యులను తెలంగాణాలో పెట్టుబడులు పెట్టాల్సిందిగా కోరారు. సులభతరపారిశ్రామిక విధానాల అమలుతోతమ ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరిస్తున్న విషయాన్ని ఆయన గుర్తు చేసారు. తిరుపూరు ఎగుమతిదారుల సంఘం గౌరవఛైర్మన్ డా.ఎ. శక్తివేల్, అధ్యక్షుడు కెఎం.సుబ్రమణియన్, కార్యవర్గ సభ్యులు తితుకుమరన్, కుమార్ దొరైస్వామి, సౌత్ ఇండియా మిల్స్ అసోసియేషన్ కు చెందిన కె. సెల్వరాజ్, గోపీ కుమార్ (చంద్ర గ్రూప్), ప్రతినిధి ఎం. ప్రభుదామోదరన్(ఇండియన్ టెక్స్ప్రెన్యూర్స్ ఫెడరేషన్ – కోయంబత్తూరు) లతో శ్రీధర్ బాబు సమావేశమయ్యారు. పెట్టుబడులతో వస్తే వారికి కావాల్సిన వసతులు కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు తిరుపూరులోని నేతాజీ అప్పెరల్ పార్కును సందర్శించి ఇండస్ట్రీ ప్రతినిధులతో మాట్లాడారు. పర్యటనలో టిజిఐఐసి ఎండీ శశాంక, తెలంగాణా టెక్స్ టైల్స్, అప్పెరల్ (KMTP)విభాగం డైరెక్టర్ ధరణి కుమార్ కోగంటి తదితరులు పాల్గొన్నారు.



# టీజీఎస్ ఆర్టీసీ 'యాత్రాదానం'

మొదటిపేజీ తరువాయి

విద్యార్థులను ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం. తాము జరుపుకునే శుభదినాన తగిన మొత్తాన్ని సంస్థకు విరాళంగా అందజేయడం ద్వారా కి టీజీఎస్ఆర్టీసీ బస్సు సదుపాయం కల్పిస్తుంది. హైదరాబాద్ లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంగళవారం యాత్రాదానం కార్యక్రమ పోస్టర్ ను రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తో పాటు ఈడీలు మునిశేఖర్, రాజశేఖర్, ఖుస్రోషా ఖాన్, వెంకన్న, ఫైనాన్స్ అడ్వైజర్ విజయ పుష్ప, హెచ్ఓడీలు శ్రీధర్, శ్రీదేవి, ఉషాదేవి, ప్రభులత, కవిత, తదితరులు పాల్గొన్నారు. యాత్రదానం కార్యక్రమ నిర్వహణ కోసం పేరుతో ప్రత్యేక నిధిని సంస్థ ఏర్పాటు చేసింది. వ్యక్తులతో పాటు ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్ఆర్ఐలు, అసోసియేషన్స్, ఎన్జీవోలు స్పాన్సర్ చేసి.. అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులు, నిరుపేద విద్యార్థులను ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు, విహారయాత్రలకు తీసుకెళ్లొచ్చు. సంతోషకరమైన రోజుల్లో ఈ కార్యక్రమం ద్వారా ఇతరుల్లోనూ ఆనందం కలిగించవచ్చు. ఈ యాత్రాదాన కార్యక్రమాన్ని వ్యక్తులు, కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు కూడా వినియోగించుకోచ్చు. యాత్రాదాన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, పర్యాటక స్థలాలను కవర్ చేస్తే ప్రత్యేక టూర్ ప్యాకేజీలను సంస్థ రూపొందించింది. దాతలు చెల్లించే విరాళం మేరకు కిలోమీటర్ల ఆధారంగా ఏసీ, సూపర్ లగ్జరీ, డీలక్స్, ఎక్స్‌ప్రెస్ బస్సులను విహారయాత్రలకు సంస్థ ఏర్పాటు చేస్తుంది. టూర్ ప్రారంభానికి వారం రోజుల ముందు బస్సులను బుకింగ్ చేసుకోవాల్సి ఉంటుంది.స్థానిక ఆర్టీసీ డిపో అధికారులను సంప్రదించి యాత్రాదానం కింద బస్సులను బుకింగ్ చేసుకోవచ్చు. ఆర్టీసీ హెల్ప్ లైన్ నంబర్లు 040 69440000 / 040 23450033 కాల్ చేసి సమాచారం ఇస్తే సంబధిత ఆర్టీసీ అధికారులు ఫోన్ చేసి యాత్రాదాన టూర్ ప్యాకేజీల వివరాలను తెలియజేస్తారు. యాత్రాదాన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. సామాజిక సేవలో భాగంగా వినూత్న ఆలోచనతో యాత్రాదానం కార్యక్రమాన్ని అమల్లోకి తీసుకువస్తున్న టీజీఎస్ఆర్టీసీ యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. ప్రసిద్ధ దేవాలయాలకు, పర్యాటక ప్రాంతాలకు వెళ్లాలని చాలా మందికి ఉంటుందని, అలాంటి వారికి యాత్రాదానం కార్యక్రమం ఒక వరమని అన్నారు. కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా టీజీఎస్ఆర్టీసీ యాత్రానిధికి విరాళాలు ప్రకటించాలని విజ్ఞప్తి చేశారు. వ్యక్తులు కూడా తమ ప్రత్యేకమైన, ఆనందదాయమైన రోజుల్లో అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, దివ్యాంగులకు యాత్రలను దానం చేసి తమ ఉదారతను చాటుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం క్షేత్రస్థాయిలో విజయవంతం చేయడంలో ఆర్టీసీ సిబ్బంది కృషి చేయాలన్నారు.ప్రజలకు మెరుగైన రవాణా సేవలను అందించడంతో పాటు సామాజిక బాధ్యత గల సంస్థగా ముందుకు వచ్చి యాత్రాదానం అనే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని టీజీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ అన్నారు. భారతదేశంలోనే మొదటిసారిగా ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమం.. మంగళవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా అమల్లోకి వస్తోందని ఆయన వెల్లడించారు. "ఇది సామాజిక సేవ మాత్రమే కాదు. సాంస్కృతిక విలువల పరిరక్షణతో పాటు సమాజానికి ఇచ్చే మానవత్వపు బహుమతి. అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులు, నిరుపేద విద్యార్థులను విహారయాత్రలకు తీసుకెళ్లడం ద్వారా వారికి జీవితంలో మరపురాని అనుభూతి కలుగుతుంది. ఇది ఆధ్యాత్మిక ఆనందంతో పాటు సాంస్కృతిక అవగాహనను కలిగిస్తుంది. దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ మహోన్నత కార్యక్రమంలో భాగస్వాములవ్వాలని కోరుతున్నాం. ముఖ్యంగా సమాజహితానికి ప్రజా ప్రతినిధులు, కార్పొరేట్ సంస్థలు, ఎన్జీవోలు యాత్రాదానాన్ని వినియోగించుకోవాలి." అని సజ్జనర్ కోరారు. యాత్రాదానం నిధికి మంత్రి పొన్నం ప్రభాకర్, సజ్జనర్ చెరో లక్ష విరాళం.యాత్రాదానం నిధికి మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ సజ్జనర్ చెరో లక్ష విరాళంగా ప్రకటించారు. ఈ విరాళానికి సంబందించిన చెక్ లను ఆర్టీసీ ఉన్నతాధికారులకు వారు అందజేశారు. మంత్రి విరాళాన్ని అనాథలు, నిరాశ్రయులైన వృద్ధులకు, నిరుపేద విద్యార్థుల విహారయాత్రలకు వినియోగించనుండగా.. ఆర్టీసీ ఎండీ సజ్జనర్ విరాళాన్ని అక్షయ విద్యా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు తాడ్ బండ్ లోని సైన్స్ సెంటర్ లో సైన్స్ ప్రయోగాలు వీక్షించేందుకు వెళ్లేందుకు రవాణా సదుపాయం కోసం ఉపయోగిస్తారు.




# ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు ఆర్థిక సాయం అందించండి

మొదటిపేజీ తరువాయి



ఈ నేపథ్యంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో సమావేశం అయ్యారు.ఈ భేటీ–లో పలు కీలక అంశాలపై చర్చించారు. ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో కురిసిన భారీ వర్షాలు , వరదల వల్ల సంభవించిన నష్టానికి సంబంధించి ప్రాథమిక అంచనాలను ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కి ఇచ్చింది రేవంత్‌రెడ్డి ప్రభుత్వం. తెలంగాణలో చేపడుతున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ ఏర్పాటుకు ప్రత్యేక నిధులతో పాటు, రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఈ భేటీలో రాష్ట్రంలోని వివిధ ఆర్థిక, అభివృద్ధి అంశాలపై చర్చించారు. ముఖ్యంగా, గత ప్రభుత్వం తీసుకున్న అధిక వడ్డీ రుణాలను రీస్ట్రక్చర్ చేయాలని, అలాగే, తెలంగాణలో విద్యారంగ అభివృద్ధికి సహకరించాలని సీఎం రేవంత్ రెడ్డి కేంద్ర మంత్రిని కోరారు. గత ప్రభుత్వం ఇష్టారీతిగా అధిక వడ్డీలకు తీసుకున్న అప్పులు రాష్ట్ర ప్రభుత్వానికి భారంగా మారాయని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రికి వివరించారు. ఈ రుణాల చెల్లింపులు రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయని, వాటిని తిరిగి చెల్లించడానికి లోన్ రీస్ట్రక్చరింగ్‌కు అనుమతించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో విద్యారంగం అభివృద్ధికి కేంద్రం అండగా నిలబడాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. ముఖ్యంగా, యంగ్ ఇండియా స్కూల్స్, ఇతర విద్యా సంస్థల అభివృద్ధికి ...30 వేల కోట్లు– మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో సుమారు 90 శాతం ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ– వర్గాల పిల్లలకు కార్పొరేట్ స్థాయి విద్యను అందించడమే యంగ్ ఇండియా స్కూల్స్ పథకం ముఖ్య ఉద్దేశ్యం. రాష్ట్రంలోని 105 శాసనసభ నియోజకవర్గాల్లో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను నిర్మిస్తున్నామని, ఇప్పటికే నాలుగు పాఠశాలల నిర్మాణ పనులు మొదలయ్యాయని, మిగతా పాఠశాలలకు సంబంధించి టెండర్లు ముగిశాయని ఆయన తెలిపారు. ఒక్కో పాఠశాలలో 2,560 మంది విద్యార్థులు చదువుకునే అవకాశం ఉందని, మొత్తం 2.70 లక్షల మంది విద్యార్థులు ఈ పాఠశాలల్లో లబ్ధి పొందుతారని చెప్పారు. అత్యాధునిక వసతులు, ల్యాబ్‌లు, స్టేడియాలతో నిర్మించే ఈ 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల నిర్మాణానికి ...21 వేల కోట్లు– ఖర్చు అవుతుందని అంచనా వేశారు. అలాగే, రాష్ట్రంలోని జూనియర్, డిగ్రీ, సాంకేతిక కళాశాలలు, ఇతర ఉన్నత విద్యా సంస్థల్లో ఆధునిక ల్యాబ్‌లు, మౌలిక వసతుల కల్పనకు ...9 వేల కోట్లు– అవసరమని సీఎం తెలిపారు. ఈ నిధుల సమీకరణ కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుకు అనుమతించడంతో పాటు–, పరిమితి నుంచి మినహాయింపు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. విద్యా రంగంపై రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న వ్యయాన్ని పెట్టుబడిగా పరిగణించాలని కూడా ఆయన కేంద్ర మంత్రిని అభ్యర్థించారు.

# కెసిఆర్ స్ఫూర్తితో జాగృతి పోరాటం

### అందరినీ కలుపుకుని సామాజిక తెలంగాణ కోసం పోరు

### జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత

హైదరాబాద్, :

కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తామని ఆ సంస్థ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. కాళోజీ జయంతి సందర్భంగా జాగృతి కార్యాలయంలో కాళోజీ చిత్రపటానికి ఆమె పూలమాల వేసి నివాళులర్పించారు. బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగానూ అంజలి ఘటించారు. అనంతరం కవిత మాట్లాడుతూ.. ఉన్నతమైన ఆశయాలతో అడుగు వేయాలని ఆలోచిస్తున్నాం. ఉన్నతమైన లక్ష్యం దిశగా సంప్రదింపులు జరుగుతున్నాయి. సామాజిక తెలంగాణ సాధించే వరకు జాగృతి కార్యకర్తలు విశ్రమించబోరని అన్నారు. సామాజిక తెలంగాణ సాధన కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగుతాం. కేసీఆర్ అజెండాను తెలంగాణ జాగృతి తరఫున ముందుకు తీసుకెళ్తాం. కాళోజీ స్ఫూర్తితోనే అందరమూ పని చేశాం.. పని చేస్తాం. ఐలమ్మ స్ఫూర్తితో అందరూ విజృంభించి అన్యాయాన్ని ఎదుర్కోవాల్సిన అవసరం ఉందన్నారు.. మంగళవారం నాడు ప్రజాకవి కాళోజీ నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని జాగృతి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి కవిత నివాళులర్పించారు. ఇదే సమయంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె చిత్రపటానికి కూడా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కవిత పలు కీలక వ్యాఖ్యలు చేశారు. సామాజిక తెలంగాణ కోసం తెలంగాణ జాగృతి కృషి చేస్తుందన్నారు. ఉన్నతమైన లక్ష్యంతో ముందుకు వస్తామని.. సామాజిక తెలంగాణ సాధించేవరకు జాగృతి కృషి చేస్తుందని చెప్పారు. అన్ని వర్గాలకు న్యాయం చేసేందుకు జాగృతి కృషి చేస్తుందన్నారు. తెలంగాణ సాధనలో బొంత పురుగునైనా ముద్దాడుతానన్న కేసీఆర్ స్ఫూర్తితో ముందుకు పోతామని కవిత చెప్పుకొచ్చారు. లెఫ్ట్ టు– రైట్ అందర్నీ కులుపుకుని ముందుకు వెళతామన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి వచ్చుంటే సామాజిక తెలంగాణ కోసం కృషి చేసేవారని కవిత పేర్కొన్నారు. అందరి అభిప్రాయాలు తీసుకుని రాజకీయంగా ముందుకు వెళతామని స్పష్టం చేశారామె. ఇదే సమయంలో కాళేశ్వరం ప్రాజెక్టుపైనా కీలక కామెంట్స్ చేశారు.

## 15వ ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్

అధికార ఎన్డీయే కూటమి తరపు సీపీ రాధాకృష్ణన్, ఇండియా కూటమి నుంచి బి. సుదర్శన్ రెడ్డి పోటీలో ఉన్నారు. షెడ్యూల్ ప్రకారం.. మంగళవారం సాయంత్రం 5గంటలకు పోలింగ్ ముగిసింది.. సాయంత్రం 6 గంటలకు ఎన్నికల ఓట్ల లెక్కింపు చేపట్టారు. 96 శాతం మంది సభ్యులు ఓటు– హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల సంఘం పార్లమెంట్ భవనం లోపల పోలింగ్ బూత్‌లను ఏర్పాటు– చేసింది.లోక్‌సభ,రాజ్యసభ సభ్యులు తమ ఓటు– హక్కును వినియోగించుకున్నారు. ఉపరాష్ట్రపతిని పార్లమెంటు ఉభయ సభల సభ్యులతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ఎన్నుకుంటుంది. బ్యాలెట్ రహస్య ఓటు– ద్వారా జరుగుతుంది.లెక్కింపు పూర్తయిన తర్వాత సాయంత్రం తర్వాత ఫలితాలు ప్రకటించారు. ఉపరాష్ట్రపతి ఎన్నికకు ఓటింగ్ మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రారంభమైంది. ప్రధానిమోదీ మొదటి ఓటు– వేశారు. రహస్య బ్యాలెట్ విధానం ద్వారా నిర్వహించే ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పార్లమెంటు– సభ్యులు పార్టీ విప్‌లకు కట్టు–బడి ఉండరు. ఎన్నికలకు ముందు బిజెపి నేతృత్వంలోని ఎన్డీఏ ,కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రతిపక్షాలు రెండూ తమ ఎంపీలతో ఈ ప్రక్రియ గురించి వారికి వివరించడానికి సమావేశాలు నిర్వహించి మాక్ పోల్స్ నిర్వహించాయి.

## గ్రూప్-1 మెయిన్స్ ర్యాంకులు రద్దు

ఆ పరీక్షల ఫలితాలను టీ–జీపీఎస్సీ ఈ ఏడాది మార్చి 10న విడుదల చేసింది. ఈ ఫలితాల్లో అభ్యర్థులకు వచ్చిన మార్కులపై అనేక అనుమానాలు తలెత్తాయి. పరీక్షల్లో జెల్ పెన్నులు వాడటం, కోఠి మహిళా కాలేజీలో పరీక్ష రాసిన అభ్యర్థుల్లో ఎక్కువ మంది సెలెక్ట్ కావడం, తెలుగు మీడియం అభ్యర్థులు తక్కువగా ఎంపిక కావడం, కేవలం 2 సెంటర్ల నుంచే టాపర్లు ఉండటం తదితర అంశాలపై పలువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించారు. ఈ వివాదంపై సుదీర్ఘ విచారణ జరిపిన జస్టిస్ నామవరపు రాజేశ్వరరావు తన తీర్పును వాయిదా వేస్తున్నట్టు– జూలై 7న ప్రకటించారు. తాజాగా ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా రీవాల్యుయేషన్ జరిపించాలని టీ–జీపీఎస్సీని ఆదేశిస్తూ తీర్పునిచ్చారు.

## నేపాల్‌లో ఎగిసిపడుతున్న ఆందోళనలు

ఖాట్మండ్ : సోషల్ మీడియా బ్యాన్‌తో నేపాల్‌లో ఆందోళనలు ఎగిసిపడుతున్నాయి. జెన్ జెడ్ యువత ఆందోళనలు హింసాత్మకంగా మారాయి. సోమవారం భద్రతా బలగాలు జరిపిన కాల్పుల్లో 19 మంది మరణించడం అగ్నికి ఆజ్యం పోసినట్లు– అయింది. ఆందోళనకారులు ప్రధాని కేపీ శర్మ ఓలి నివాసంతో పాటు– అధ్యక్ష, సుప్రీంకోర్టు, పార్లమెంట్ భవనాలపై దాడి చేసి, నిప్పటించారు. ఇదిలా ఉంటే, నేపాల్ రాజధాని ఖాట్మాండులో ఆందోళనలు తీవ్రంగా ఉన్నాయి. ఆర్థిక మంత్రి బిష్ణు ప్రసాద్ పౌడెల్ (65) ఖాట్మాండు వీధుల్లో ఉరికించి కొట్టారు. మాజీ ప్రధాని రఘనాథ్ ఖనాల్ ఇంటికి ఆందోళనకారులు నిప్పటించారు. ఇంటిలో ఉన్న ఆయన భార్య కాలిన గాయాలతో మరణించారు. మాజీ ప్రధాని భార్య రాజ్యలక్ష్మి చిత్రాకార్ మంగళవారం సజీవదహనం అయ్యారని పలు రిపోర్టులు చెబుతున్నాయి. నిరసనకారులు ఆమెను తన ఇంట్లో బంధించిన ఇంటికి నిప్పటించారు. ఈ సంఘటన రాజధాని ఖాట్మాండులోని డల్లు ప్రాంతంలో జరిగింది. చిత్రకర్‌ను కీర్తిపూర్ బర్న్ ఆస్పత్రికి తరలించారు. ఆమె చికిత్స పొందుతూ మరణించారు.

## భారత్‌కు క్షమాపణలు చెప్పాలి

**సిడ్నీ,సెప్టెంబర్9(నినాదం):**

భారత్‌కు వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేసిన సెనెటర్ వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ సూచించారు. ఆస్ట్రేలియాలో కొంతకాలంగా వలసదారులకు వ్యతిరేకంగా పెద్దఎత్తున జరుగుతున్న నిరసనల నేపథ్యంలో ఆమె చేసిన వ్యాఖ్యలపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఆస్ట్రేలియాలో పెరుగుతోన్న జీవనవ్యయాలకు భారత వలసదారులను నిందిస్తూ సెంటర్ రైట్ లిబరల్ పార్టీకి చెందిన సెనెటర్ జసింటా ప్రిన్స్ విమర్శలు చేశారు. తమకు ఓట్లు– పడేలా భారతీయ వలసదారులను రప్పిస్తున్నారని ఈసందర్భంగా అల్బనీస్‌కు చెందిన ఆస్ట్రేలియన్ లేబర్ పార్టీ పైనా ఆమె వ్యాఖ్యలు చేశారు. ఆస్ట్రేలియాకు వలస వచ్చిన భారతీయుల సంఖ్య భారీగా ఉంది. ఆ సంఖ్యను లేబర్ పార్టీకి వచ్చిన ఓటింగ్‌లో మనం చూడొచ్చని ప్రైస్ అన్నారు. ఈ వ్యాఖ్యలు ఆస్ట్రేలియన్–ఇండియన్ కమ్యూనిటీలో తీవ్ర ఆగ్రహానికి దారితీశాయి. వెంటనే ఆమె క్షమాపణలు చెప్పాలని వారంతా డిమాండ్ చేశారు. సొంత పార్టీ కూడా ఆమె వైఖరిని ఖండిరచింది. ప్రైస్ విమర్శలపై అల్బనీస్ స్పందించారు. భారత కమ్యూనిటీకి చెందిన ప్రజలను ఆ వ్యాఖ్యలు బాధించాయి. ఆమె వెంటనే క్షమాపణలు చెప్పాలి. ఆమె సొంత పార్టీ నేతలు కూడా అదే చెప్తున్నారని ఆయన పేర్కొన్నారు. అధికారిక లెక్కల ప్రకారం.. 2023 నాటికి భారత సంతతికి చెందిన 8,45,800 మంది ఆస్ట్రేలియాలో నివసిస్తున్నారు. గత దశాబ్దకాలంతో పోలిస్తే అది రెట్టింపు సంఖ్య. ఈ నిరసనల నేపథ్యంలో కమ్యూనిటీ– గ్రూపులతో న్యూసౌత్ వేల్స్ ప్రభుత్వం సమావేశం నిర్వహించింది. భారత వలసదారులకు అండగా ఉంటామని హామీ ఇచ్చింది. ఇక ఈ పరిణామాలను భారత విదేశాంగ శాఖ సునిశితంగా పరిశీలిస్తోంది. ఎప్పటికప్పుడు ఆస్ట్రేలియా ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతోంది.

## గచ్చిబౌలిలో 600 గజాల కబ్జా స్థలం స్వాధీనం

### హైడ్రా ఆపరేషన్‌లో పార్క్ స్థలానికి రక్షణ

హైదరాబాద్ : హైడ్రా ఏర్పాటైన నుంచి హైదరాబాద్ లో ప్రభుత్వ ఆస్తులను సంరక్షిస్తోంది. కబ్జాకు గురైన కోట్ల విలువ చేసే ప్రభుత్వ స్థలాలను కబ్జాదారుల నుంచి రక్షిస్తోంది. గచ్చిబౌలిలో రూ.11 కోట్ల విలువైన 600 గజాల స్థలాన్ని కబ్జాదారుల నుంచి సెప్టెంబర్ 9న కాపాడినట్లు– హైడ్రా ప్రకటించింది. తెలంగాణ సెక్రటేరియట్ మ్యూచువల్ ఎయిడెడ్ కోఆపరేటివ్ సొసైటీ–కి చెందిన 24 ఎకరాల లే అవుట్‌లో పార్కుల కోసం కేటాయించిన స్థలాన్ని అక్రమంగా అమ్మారని హైడ్రాకు ఫిర్యాదు వచ్చింది. ఫిర్యాదుపై క్షేత్ర స్థాయిలో పరిశీలించిన హైడ్రా ఆక్రమణలను తొలగించి పార్కు స్థలాలకు ఫెన్సింగ్ ఏర్పాటు– చేసింది. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు– చేసి పార్కు స్థలాలుగా గుర్తించింది. అక్రమంగా అమ్మకాలు, కొనుగోళ్లు జరిపిన వారిపై విచారణ మొదలు పెట్టింది. ఎవరు అమ్మారు, ఎవరు కొనుగోలు చేశారనే దానిపై దానిపై దర్యాప్తు చేస్తోంది. ఇంకా ఎన్ని స్థలాలు అక్రమంగా అమ్మినారో గుర్తించి కేసులు నమోదు చేయనుంది హైడ్రా. ఇటీ–వలే ఆగస్టు 25న జూబ్లీహిల్స్ లో వంద కోట్ల విలువ చేసే భూమిని హైడ్రా కాపాడిరది. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ–కి ప్రజావసరాల కోసం ఉద్దేశించిన భూమి 20 ఏళ్లుగా కబ్జాకు గురైందని ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపిన హైడ్రా అక్రమ నిర్మాణాలను తొలగించింది.

# ప్రణాళికాబద్ధంగా ఎదులాపురం మునిసిపాలిటీ అభివృద్ధి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**మునిసిపాలిటీ పరిధిలో పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు**




**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్09 (నినాదం):** ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న ప్రాంతం, కొత్తగా ఏర్పడ్డ మునిసిపాలిటీ ఎదులాపురం అభివృద్ధి కి ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపట్టనున్నట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఎదులాపురం మునిసిపాలిటీ తెల్దారుపల్లి, మద్దులపల్లి లలో మంత్రి పర్యటించారు. మంత్రి పర్యటన లో తెల్దారుపల్లి ముత్యాలమ్మ గుడి నుండి ధోబీఘాట్ వరకు ఎన్ఎస్పీ కెనాల్ మీదుగా రూ. 1.54 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్ పనులకు శంకుస్థాపన, మద్దులపల్లి ఆర్ అండ్ బి రోడ్ నుండి లుంబినివనం వరకు రూ. 69 లక్షలతో నిర్మించిన సిసి రోడ్డు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రిమాట్లాడుతూ తెల్దారుపల్లి ప్రాంతానికి ప్రజా ప్రభుత్వం వచ్చిన 20 నెలల్లోనే రూ. 12.35 కోట్లు మంజూరు చేసినట్లు, వీటితో కొన్ని పనులు పూర్తి కాగా, కొన్ని శంఖుస్థాపన, కొన్ని టెండర్ దశలో ఉన్నట్లు తెలిపారు. అదే విధంగా మద్దులపల్లి ప్రాంతానికి బీటీ రోడ్లు, అంతర్గత సిసి రోడ్లు నిర్మించుకున్నామన్నారు. రాబోయే కొద్ది రోజుల్లో ప్రతి ప్రాంతంలో రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగలేకపోయిన ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా, 500 రూపాయలు గ్యాస్ సిలిండర్, ఉచిత బస్సు ప్రయాణం వంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు భరోసా కల్పించామని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రేషన్ ద్వారా పేదలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వహించిన రేషన్ కార్డు సమస్యలను ప్రజా ప్రభుత్వం ఏర్పడిన వెంటనే పరిష్కరించి కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేశామని అన్నారు. కొత్త రేషన్ కార్డులతో పాటు, రేషన్ కార్డుల్లో సభ్యుల చేర్పులు చేశామన్నారు. పేదలకు అండగా ఉండే మన ప్రభుత్వం మొదటి విడతగా రాష్ట్రంలో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసామని అన్నారు. నియోజకవర్గానికి 3500 ఇండ్లు మంజూరు చేసినట్లు, త్వరలో రెండో విడత ఇస్తామని అన్నారు. ఎవ్వరూ ఆందోళన చెందవద్దని, విడతల వారీగా రాష్ట్రంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు.మంత్రి పర్యటన లో తెల్దారుపల్లి లో అర్హులైన 24 మందికి ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ చేశారు. మద్దులపల్లి లో 22 మంది లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి అందజేశారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, ఆర్ అండ్ బి ఇఇ పవార్, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, అధికారులు, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టీటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **08.09.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **1) తుసాలి జీవన్ హరి రాథోడ్, తండ్రి: తుసాలి కేశావత్ హర్యా రాథోడ్,** వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి: లేబర్ కాంట్రాక్టర్, నివాసం: ఇంటి నెం. 2-74, మాన్య తాండ, అప్పాయిపల్లి (గ్రా॥), మున్ననూర్ (మం॥), వనపర్తి (జిల్లా), పిన్ కోడ్: 509201, ఫోన్ నెం. 9920046225. **2) ఆంజనేయులు ఇస్లావత్, తండ్రి: ఇస్లావత్ లాల్య నాయక్,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: ఆర్‌టిసి కండక్టర్, నివాసం: ఇంటి నెం. 5-12, తేల్లరాళ్లపల్లి (గ్రా॥), కేతేపల్లి (మం॥), వనపర్తి (జిల్లా), పిన్ కోడ్: 509120, ఫోన్ నెం. 8008849403. **3) తులసి జీవన్ రాథోడ్, భర్త: తుసాలి జీవన్ హరి రాథోడ్,** వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇంటి నెం. 2-74, మాన్య తాండ, అప్పాయిపల్లి (గ్రా॥), మున్ననూర్ (మం॥), వనపర్తి (జిల్లా), పిన్ కోడ్: 509201, ఫోన్ నెం: 9867806944. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | **రూ. 32,43,499/-** (రూపాయలు ముప్పై రెండు లక్షల నలభై మూడు వేల నాలుగు వందల తొంభై తొమ్మిది మాత్రమే) |

**WANAPTF2305310001 - స్థిరాస్తి యొక్క వివరణ: షెడ్యూల్-1:** తుసాలి జీవన్ హరి రాథోడ్ పేరున ఉన్న ఆస్తి. వనపర్తి జిల్లా & మున్సిపాలిటీ వద్ద బ్లాక్ నెం. 47లోని సర్వే నెం. 572/2/2/ఇలో ప్లాట్ ఏరియా 133.33 చ॥గ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 41 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** ఇతరుల భూమి, **పడమర వైపు:** 30'-00" అడుగుల రోడ్డు, **ఉత్తరం వైపు:** ప్లాట్ నెం. 42, **దక్షిణం వైపు:** 20'-00" అడుగుల రోడ్డు.

**షెడ్యూల్-2:** తుసాలి జీవన్ హరి రాథోడ్ పేరున ఉన్న ఆస్తి. వనపర్తి జిల్లా & మున్సిపాలిటీ వద్ద బ్లాక్ నెం. 48లోని సర్వే నెం. 571/1బిలో ప్లాట్ ఏరియా 166.66 చ॥గ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 87 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** 20'-00" అడుగుల రోడ్డు, **పడమర వైపు:** ఇతరుల ప్లాటు, **ఉత్తరం వైపు:** ప్లాట్ నెం. 88, **దక్షిణం వైపు:** 30'-00" అడుగుల రోడ్డు.

**షెడ్యూల్-3:** తుసాలి జీవన్ హరి రాథోడ్ పేరున ఉన్న ఆస్తి. వనపర్తి జిల్లా & మున్సిపాలిటీ వద్ద బ్లాక్ నెం. 1లోని సర్వే నెం. 571/1బిలో ప్లాట్ ఏరియా 162.65 చ॥గ॥ల విస్తీర్ణము గల ప్లాట్ నెం. 88 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** 20'-00" అడుగుల రోడ్డు, **పడమర వైపు:** ఇతరుల ప్లాటు, **ఉత్తరం వైపు:** ప్లాట్ నెం. 89, **దక్షిణం వైపు:** ప్లాట్ నెం. 87.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: వనపర్తి
తేది: 08.09.2025

సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# తల్లిదండ్రుల ఆశయ సాధనకు కృషిచేస్తాం

**• దేవిశెట్టి శ్రీనివాస్, కుటుంబసభ్యులు**



**కరీంనగర్, నినాదం :** తమ తల్లిదండ్రులు చూపిన మార్గంలో పయనిస్తూ, వారి ఆశయ సాధనకు కృషిచేస్తామని దేవిశెట్టి శ్రీనివాస్, వారి కుటుంబ సభ్యులు తెలిపారు. వారి తండ్రి స్వర్గీయ దేవిశెట్టి రాజమౌళి గారి పితృయజ్ఞం మంగళవారం కరీంనగర్, గణేష్ నగర్ లోని వారి స్వగృహంలో నిర్వహించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ తమ తండ్రి దేవిశెట్టి రాజమౌళి ఆగస్టు 29న పరమపదించారని, అలాగే జనవరి 17 న తమ మాతృ మూర్తి దేవిశెట్టి రాజమణి గారు పరమ పదించారని తెలిపారు. ఈ విధంగా ఒకే ఏడాదిలో తల్లి దండ్రులు ఇరువురిని కోల్పోవడం తమ కుటుంబంలో తీవ్ర విషాదాన్ని మిగిల్చిందని, వారి మరణం తమకు తీరని లోటని, వారి ఆశయ సాధన కొరకు కృషి చేయటం ఒక్కటే వారికీ తామిచ్చే ఘనమైన నివాళి అవుతుందని దేవిశెట్టి శ్రీనివాస్, ఆంజనేయులు, నవీన్ కుమార్, తోట అనిత పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐ ఓపి ఆర్ మాజీ డైరెక్టర్ బి. రాజమౌళి, ప్రముఖ చెస్ట్ ఫిజిషియన్ బి. సుమన్ కుమార్, పలువురు బంధువులు, మిత్రులు, శ్రేయోభిలాషులు పాల్గొని దేవిశెట్టి రాజమౌళి గారికి ఘనంగా నివాళులర్పించారు.

## లిటిల్ స్టార్ హైస్కూల్లో తెలుగు భాష దినోత్సవం



**చేవెళ్ళ సెప్టెంబర్ 09 (నినాదం):** చేవెళ్ళ నియోజవర్గం శంకర్‌పల్లి లిటిల్ స్టార్ హై స్కూల్ లో తెలుగు భాష దినోత్సవ వేడుకలు నిర్వహించారు. మంగళవారం ప్రజాకవి కాళోజి నారాయణరావు జయంతి సందర్భంగా పాఠశాలలో ఆయన చిత్రపటానికి యాజమాన్యం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం డైరెక్టర్ సంజీత్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ బిడ్డ తెలుగు భాషాభిమాని అయిన కాళోజీని స్మరించుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా తెలంగాణ భాష దినోత్సవంగా ప్రకటించిందని గుర్తు చేశారు. కాళోజి తన రచన ద్వారా తెలంగాణ భాష సౌందర్యాన్ని తెలంగాణ ప్రజల ఆవేదనను ప్రపంచానికి చాటి చెప్పారని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఎస్టీ హోదా పరిరక్షణకై పోరాడాలి

**హోదా కాపాడాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలదే**

**లంబాడీల ఆత్మగౌరవ శాంతి ర్యాలీ : ఎల్ - జేఏసీ**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (హనుమకొండ) (నినాదం):** లంబాడీల ఎస్టీ హోదాను కాపాడే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలదేనని ఎల్జేసి తేల్చి చెప్పింది. ఈ మేరకు మంగళవారం హనుమకొండ జిల్లా కేంద్రంలో ఎల్ జేఏసీ పిలుపు మేరకు లంబాడీల ఆత్మగౌరవ భారీ శాంతి ర్యాలీ నిర్వహించారు. ఏకశిలా పార్కు సమీపంలోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, అమరుడు టాను నాయక్ విగ్రహం వద్ద నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ లంబాడీల ఎస్టీ రిజర్వేషన్లను కాపాడాలంటూ లంబాడీలపై నిరాధార ఆరోపణలు చేస్తున్న రాజకీయ నాయకులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్వార్థపర కోయ, గోండుకు చెందిన కొందరు రాజకీయ నాయకుల వైఖరిని మార్చు కోవాలన్నారు. తెలంగాణలోని లంబాడీలను రాజ్యాంగ బద్ధంగా ఎస్టిలో చేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం నేడు కూడా రాష్ట్రంలో అధికారంలో ఉందని అన్నారు. లంబాడీల ఎస్టీ రిజర్వేషన్ లను కాపాడవలసిన బాధ్యత కూడా రాష్ట్ర ప్రభుత్వానిదే అన్నారు. లంబాడీల పట్ల నిర్లక్ష్యం చేస్తే రాబోయే స్థానిక ఎన్నికల్లో తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. లంబాడీల ఎస్టీ హోదాపై ప్రభుత్వం అనుకూల ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికలలోను లంబాడీల వ్యతిరేకమైన పార్టీలను బొంద పెడతామని హెచ్చరించారు. కాంగ్రెస్, బిజెపి, కమ్యూనిస్టు పార్టీలు తమ వైఖరిని స్పష్టం చేయాలని చెప్పారు. ఆయా పార్టీలో ఉన్న లంబాడి రాజకీయ నాయకులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఆయా పార్టీల నుండి లంబాడీలు బయటికి వచ్చి ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. లంబాడీల ఎస్టీ హోదా పరిరక్షణకై 32 జిల్లాలలో లంబాడీల ఆత్మగౌరవ ర్యాలీలు, సభలను నిర్వహించి నిరసనను తెలుపాలని కోరారు.

**శాంతి ర్యాలీకి పోలీసుల అనుమతి నిరాకరణ..**

లంబాడీల ఎస్టీ హోదా పరిరక్షణకై హనుమకొండలో మంగళవారం నిర్వహించిన భారీ శాంతి ర్యాలీలో ఉద్రిక్తత నెలకొంది. శాంతి ర్యాలీకి జిల్లా పోలీసు యంత్రాంగం అనుమతి ఇవ్వకపోవడాన్ని లంబాడి జేఏసీ నాయకులు తీవ్రంగా ఖండించారు. తమ హక్కుల కోసం శాంతి ర్యాలీ నిర్వహించుకున్నందుకు వస్తే పోలీసులు అడ్డుకోవడం సరైనది కాదన్నారు. ఈ క్రమంలో ఏకశిలా పార్కు వద్ద లంబాడీలకు పోలీసుల మధ్య కాసేపు ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ కార్యక్రమంలో లంబాడీ జాయింట్ యాక్షన్ కమిటీ (ఎల్ - జేఏసీ) కన్వీనర్ జైసింగ్ రాథోడ్, కన్వీనర్ జాటోత్ కిషన్ నాయక్, సమన్వయకర్త వి.ఎన్ నాయక్, ఎల్ఆర్పి జాక్ నేత రాజు నాయక్, అముగోత్ వినోద్, ఎల్ జాక్, లంబాడి జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు వాంకుడోత్ వీరన్న నాయక్, పోరిక గోవింద నాయక్, వీరమ్మ గోపి సింగ్ నాయక్, కార్పొరేటర్ లావుడియా రవి నాయక్, బానోత్ వసంత్ నాయక్, వెంకన్న, బానోత్ సేవా నాయక్, లావుడియా రమేష్ నాయక్, అజ్మీర లక్ష్మణ్ నాయక్ అజ్మీరా సమ్మయ్య నాయక్, సభావత్ నాగరాజు నాయక్ 5 వేల మంది లంబాడీలు పాల్గొన్నారు.

**కెనరా బ్యాంక్ Canara Bank** సిండికేట్ Syndicate

**హెచ్ఓ: బెంగుళూరు**
**ఆర్ఓ: హైదరాబాద్ నార్త్**

బ్రాంచ్ ఆఫీస్: టోలిచౌక్-1 (3459), హైదరాబాద్

**డిమాండ్ నోటీసు**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసు.

**రుణగ్రహీత పేరు: రుణగ్రహీత: మెస్సర్స్ గాయత్రి లాజిస్టిక్స్,** ఫ్లాట్ నెం. 202, 2వ అంతస్తు, అమృత శ్రీనివాస అపార్ట్‌మెంట్, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **భాగస్వామి-1: శ్రీ తిరుమల శెట్టి రమేష్ తండ్రి పుల్లయ్య,** ఫ్లాట్ నెం. 202, 2వ అంతస్తు, అమృత శ్రీనివాస అపార్ట్‌మెంట్, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **భాగస్వామి-2 & తనఖాదారు: శ్రీమతి టి. లక్ష్మి కోటేశ్వరి భర్త తిరుమల శెట్టి రమేష్,** ఫ్లాట్ నెం. 202, 2వ అంతస్తు, అమృత శ్రీనివాస అపార్ట్‌మెంట్, గోపాల్ నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **భాగస్వామి-2 & తనఖాదారు: శ్రీమతి టి. లక్ష్మి కోటేశ్వరి భర్త తిరుమల శెట్టి రమేష్,** ఫ్లాట్ నెం. 205, గుప్తాస్ రెసిడెన్సీ, శాతవాహన నగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072. **నిరర్థక ఆస్తి (ఎన్‌పిఎ)గా వర్గీకరించిన తేది: 29-08-2025. రావలసిన బకాయి మొత్తం: రూ. 19,84,424.80/-** (రూపాయలు పంతొమ్మిది లక్షల ఎనభై నాలుగు వేల నాలుగు వందల ఇరవై నాలుగు మరియు పైసలు ఎనభై మాత్రమే)ల వివరాలు భవిష్యత్తు వడ్డీతో సహా. **డిమాండ్ నోటీసు తేది: 04.09.2025**

**సెక్యూరిటీ/లుల సంక్షిప్త వివరాలు:** తెలంగాణ రాష్ట్రం (ఇంతకుముందు బాలానగర్ మం॥, రంగారెడ్డి జిల్లా), మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా, కూకట్‌పల్లి మం॥, జిహెచ్ఎంసి కూకట్‌పల్లి సర్కిల్, హైదర్‌నగర్ గ్రా॥, గోపాల్ నగర్ కోఆపరేటివ్ హౌసింగ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ వద్ద సర్వే నెం. 148 నుండి 155లోని 55 చ॥గ॥ల భూమి అవిభాజ్యవాటా కలిగిన (600 చ॥గ॥లలోనిది) ప్లాట్ నెం. 382 & 383లలో నిర్మించబడిన "అమృత శ్రీనివాసం" నందు 1500 చ॥అ॥ల బిల్టప్ ఏరియా (కామన్ ఏరియాలు కలుపుకొని) మరియు 80 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా కలిగిన మున్సిపల్ నెం. 16-2-100/382 & 383/202, పిటిఐఎన్ నెం. 1231602526 గా (రెండవ అంతస్తులోనిది) గల ఫ్లాట్ నెం. 202 యావదాస్తి. **భూమి కొరకు సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నెంలు. 335 & 336, **దక్షిణం:** 30'-0" వెడల్పు రోడ్డు, **తూర్పు:** ప్లాట్ నెం. 381, **పడమర:** పొరుగువారి భూమి. **ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** ఖాళీ ప్రదేశం, **పడమర:** కారిడార్, స్టెయిర్ కేస్ & లిఫ్ట్. **టైటిల్ హోల్డర్ పేరు: శ్రీమతి టి. లక్ష్మి కోటేశ్వరి భర్త తిరుమల శెట్టి రమేష్, MODTD DOC NO. 11167/2021, CERSAI ASSET ID: 200059438224, CERSAI SECURITY INTEREST ID: 400058911029.**

మా బ్రాంచ్ వద్ద మీరు వినియోగించుకున్న రుణాలకు సంబంధించి, వడ్డీ మరియు వ్యయాలు మొదలైన వాటితో పాటు పైన తెలిపిన చెల్లించవలసిన మిగులు బకాయితో నిరర్థక ఆస్తిగా వర్గీకరించినారు. మేము సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సవివరమైన డిమాండ్ నోటీసును మీకు కొరియర్/తిరుగు రశీదుతో కూడిన రిజిస్టర్డ్ పోస్టు ద్వారా ఇది వరకే పంపగా అది బట్వాడా కాకుండా తిరిగి వచ్చింది. **60 రోజులలోగా** పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించడంలో మీరు విఫలమైనచో సదరు చట్టములోని సెక్షన్ 13(4) ప్రకారం రుణగ్రహీతలకు సొంతమైన సెక్యూరిటీలను **స్వాధీనం చేసుకొనగలమని** ఆ నోటీసు ద్వారా మా ఉద్దేశ్యాన్ని మేము తెలియజేశాము. SARFAESI చట్టం క్రింద తదుపరి చర్య నివారించేందుకు పైన నిర్దేశించిన నోటీసు తేదీ నుండి **60 రోజులలోగా** (1) నోటీసులోని పూర్తి వివరాల కొరకు మీకు అడ్రెస్ చేసిన అసలు నోటీస్/ కవర్‌ను మరియు కొరియర్/పోస్టల్ అథారిటీస్‌చే జారీ చేయబడిన వాటిని దిగువ సంతకముదారు నుంచి తీసుకోవాల్సిందిగా మరియు (2) వడ్డీ మరియు వ్యయాలు మొదలైన వాటితో పాటు మిగిలిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా మీకు సూచించడమైనది.

తేది: 09.09.2025, ప్రదేశం: హైదరాబాద్ — సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

# ఉత్తమ సమాజ రూపకర్తలు ఉపాధ్యాయులు

**ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి**

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా గురు పూజోత్సవ వేడుకలు**

**అతిథులుగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి**




**మేడ్చల్ మల్కాజిగిరి ప్రతినిధి, సెప్టెంబర్9, (నినాదం):** జన్మనిచ్చేది తల్లిదండ్రులు.. సమాజం పట్ల బాధ్యతగా ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు.! తద్వారా సమాజ నిర్మాతలుగా నిలిచేది కూడా ఉపాధ్యాయులేనని ఎం ఎల్ సి ఎవిఎన్ రెడ్డి అన్నారు. మంగళవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా గురుపూజ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా ఎంఎల్ సి ఎవిఎన్ రెడ్డి, ముఖ్య అతిథిగా జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా, జిల్లా విద్యాశాఖాధికారి విజయకుమారి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎం ఎల్ సి ఎవిఎన్ రెడ్డి మాట్లాడుతూ గురువులు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ సమాజ రూపకల్పన జరుగుతుందన్నారు. ఉత్తమ సమాజరూపకర్తలు గురువులేనన్నారు. ఏరంగంలోనైన ప్రతిభావంతులుగా రాణించాలంటే అందుకు కారణం గురువులేనన్నారు. గురువు యొక్క ప్రాముఖ్యతను అందరికి తెలియజేయడానికే ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటా మన్నారు. ఉపాధ్యాయ వృత్తి మీద సమాజం ఆధారపడి ఉంటుందని, విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దితేనే సమాజం బాగుంటుందని అన్నారు. ఎంతో మంది టీచర్ల భాగస్వామ్యంతోనే చాలా మంది ఉన్నతమైన పదవులలో ఉన్నారని అన్నారు. ఉపాధ్యాయుడంటే ఒక గ్రంధాలయమని, విద్యార్థిలోని నైపుణ్యాన్ని బయటికి తీసేలా విద్యార్థులను తీర్చిదిద్దాలన్నారు. మంచి చెప్పడమే కాకుండా తాము ఆచరిస్తూ ఆదర్శంగా నిలవాలని అన్నారు. విద్యతో పాటు వినయం, సంస్కారం, జ్ఞానాన్ని అందించాలన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ రాధికగుప్తా మాట్లాడుతూ విద్యా పరంగా రాష్ట్ర స్థాయిలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రత్యేక స్థానంలో ఉందని, అందుకు ఉపాధ్యాయులే కారణమని అన్నారు. జిల్లాలో సుమారుగా 500 స్కూల్స్ ఉన్నాయని అందులో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే తప్పనిసరిగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. టీచర్స్ విద్యనందించడంతోపాటు డాటా ఎంట్రీ, ఎలక్షన్ విధులు ఇలా అనేక సందర్భాలలో అదనపు బాధ్యతలు నిర్వహిస్తూ తమ సేవలందిస్తారని అన్నారు. మీరు అందించే సేవలకు ధన్యవాదాలు తెలుపుతూ, మీ నుండి ఆశించేది నాణ్యమైన విద్య నందించడమేనని అదనపు కలెక్టర్ అన్నారు. గత సంవత్సరంలో పదవ తరగతిలో కొంతమంది విద్యార్థులు తెలుగు, ఇంగ్లీషు, మ్యాథ్స్ లో ఫెయిల్ అయ్యారని, ఈ సంవత్సరం అందురు విద్యార్థులు ఉత్తీర్ణులయ్యేలా కృషి చేయాలని టీచర్లకు సూచించారు. మారుతున్న టెక్నాలజీ ద్వారా వినూత్న పద్ధతులలో విద్యనందించాలని అన్నారు. ప్రభుత్వ బడుల బలోపేతం కోసం సమస్యలతోరండి పరిష్కారంతో వెళ్లండని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. పాఠశాలలలో మౌళిక వసతులు, అదనపు గదుల సమస్యలు ఏవైన తమ దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలని సూచించారు. ఉత్తమ ఉపాధ్యాయులకు అందించే అవార్డులు కొలమానం కాదని, టీచర్లందరు ఉత్సాహంగా విధులు నిర్వహిస్తూ పిల్లలను ఇన్ స్పైర్ చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. అదనపు కలెక్టర్ ముందుగా అందరికి గురుపూజా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అత్యంత గౌరవ ప్రదమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని అదనపు కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఉత్తమ సేవలు అందించిన ఉపాధ్యాయులను మెమోంటోతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల అధ్యక్షులు, సభ్యులు, టీచర్లు, తదితరులు పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ పట్టుబడ్డ అవినీతి తిమింగలం

**ఎల్ఆర్ఎస్ పర్మిషన్ కోసం రూ.4 లక్షలు**

**డిమాండ్ చేసిన టౌన్ ప్లానింగ్ అధికారి మనిహారిక**


**మీడియా సమావేశంలో వెల్లడించిన డి.ఎస్.పి శ్రీధర్**




**రంగారెడ్డి జిల్లా/చేవెళ్ల సెప్టెంబర్ 09 (నినాదం):** ఎల్ఆర్ఎస్ ఫైల్ ప్రొసీడింగ్ ఇచ్చేందుకు 4 లక్షల రూపాయల లంచం తీసుకుంటూ నార్సింగి మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిణి మణిహారిక ఏసీబీ అధికారులకు రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడింది. రంగారెడ్డి జిల్లా నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధి మున్సిపల్ కార్యాలయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. హైదరాబాద్ ఏసీబీ డి.ఎస్.పి శ్రీధర్ వెల్లడించిన వివరాల ప్రకారం,మంచిరేవుల కు చెందిన వినోద్ అనే వ్యక్తి 1000 గజాల స్థలానికి 2021 లో 1000 రూపాయలు కట్టి ఎల్లారేస్ ఫైల్ అప్లై చేశాడు. ఆపై ఆ ప్లాటుకు ఫీజును సైతం ఆన్ లైన్ లో చెల్లించాడు. అయితే అట్టి ఫైల్ ను పరిశీలించి ప్రొసీడింగ్ ఇవ్వాల్సిన మున్సిపల్ అధికారులు , బాధితున్ని వద్దనుంచి 5 లక్షల రూపాయలు లంచం డిమాండ్ చేయగా 4.5 లక్షల రూపాయలకు బేరం కుదిరింది. అందులో భాగంగా నార్సింగ్ మున్సిపాలిటీ లోని టౌన్ ప్లానింగ్ డిపార్ట్ మెంట్ లోని తన ఛాంబర్ లో 4 లక్షల రూపాయలు లంచం ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నామని , కార్యాలయంతో పాటు అధికారిని నివాసాల్లో సైతం సోదాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

# ఇందిరమ్మా... ఇదెందమ్మా?

**రూ.52 కోట్లు మంజూరయ్యేనా.!**



**జగిత్యాల ప్రతినిధి (నినాదం):** ఎత్తుకుంటే సంకకు రాడు.. దించితే దిగడు. ఆయన సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముఖ్యమంత్రి స్థాయి అనుభవం. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆయనను గౌరవిస్తున్నట్టు నటిస్తున్నారు. తాటిపర్తి జీవన్ రెడ్డి కాంగ్రెస్ ధృతరాష్ట్ర కౌగిలిలో నలుగుతున్నారు. 15 ఏళ్లు టిఆర్ఎస్ పార్టీలో ఉన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారడంతో కాంగ్రెస్ పార్టీ మంత్రులు నెత్తిన పెట్టుకొని చూసుకుంటున్నారు. 70 కోట్ల నిధులు ఇచ్చి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయమని చెప్పారు. ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పట్టపగ్గాలు లేవు . కొబ్బరికాయలు కొట్టడం శంకుస్థాపన చేయడం కాంట్రాక్టర్లు నియోజకవర్గ ప్రజలతో బిజీ బిజీ గడుపుతున్నారు.

జగిత్యాల నియోజకవర్గంలో తెలంగాణలో ఎక్కడ లేని రాజకీయ పరిస్థితులు ఉన్నాయి. నూకపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఇందిరమ్మ ఇండ్ల పునరుద్ధరణ కోసం జిల్లా కలెక్టర్ 52 కోట్ల నిధులు అవసరమని అంచనాలు వేసి గత నెల రోజుల క్రితం ప్రభుత్వానికి నివేదించారు. రోజులు గడుస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పునరుద్ధరణ నిధులు మంజూరు కాకపోవడంపై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర తాటిపర్తి జీవన్ రెడ్డి పరపతి ఎంతుందో ఈ 52 కోట్ల నిధుల మంజూరుతో తేటతెల్లం కాబోతుంది. గత ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జీవన్ రెడ్డి అంశంలో అనేకసార్లు ఇబ్బందులు పడ్డారని 52 కోట్ల నిధులు మంజూరు కష్టమైన అనే ప్రచారం జరుగుతుంది. మరోవైపు జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు జీవన్ రెడ్డికి మధ్య సంవత్సర కాలంగా విభేదాలు పగసూర్యానే ఉన్నాయి. నూకపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని ఇందిరమ్మ ఇండ్లను కూలదోసి వాటి స్థానంలో డబుల్ బెడ్ రూమ్ అర్హులకు హాస్పిటల్లో ఒక స్కూలు దేవాలయం నిర్మాణం చేయాలని నిపంతో దాదాపు 100 ఇండ్లను కూల్చివేసిన సంఘటన రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది ఈ నేపథ్యంలో జీవన్ రెడ్డి మిగిలిన ఇందిర మైండ్లను పునర్దరించి అర్హులకు అందజేయాలని ఉద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డిని ఆశ్రయించారు దీంతో జిల్లా అధికారులు అంచనాలు వేసి ప్రభుత్వానికి నివేదించిన ఇప్పటివరకు నిధులు మంజూరు కాకపోవడంతో అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈమధ్య జీవన్ రెడ్డి సోదరుడు దేవేందర్ రెడ్డి కుమార్తె వివాహానికి సీఎం హాజరవుతారని అందరు ఊహించిన సీఎం రాకపోవడం పట్ల అనేక అనుమానాలు వ్యక్తమయ్యాయి. జీవన్ రెడ్డి మరదలు తాటిపర్తి విజయలక్ష్మి జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలుగా ఉన్నారు. హైదరాబాదులోని ఒక కార్పొరేటర్ ఇంట్లో జరుగుతున్న కార్యక్రమానికి హాజరైన సీఎం రేవంత్ రెడ్డి ఓ జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కూతురు పెళ్లికి హాజరు కాకపోవడం పై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి జీవన్ రెడ్డికి పాజిటివ్ గా ఉన్న కచ్చితంగా నూకపల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీకి అధికారులు పంపిన నివేదికల ప్రకారం 52 కోట్ల నిధులు మంజూరు చేస్తారని ఎదురుచూస్తున్నారు. ఇప్పటివరకు నిధుల ఊసే లేదు మరోవైపు ఈ మధ్యనే పార్టీలో చేరిన జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు దాదాపు 100 కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసింది దీంతో 50 కోట్లతో జగిత్యాల పట్టణంలోని సీసీ రోడ్లు ఇతర పనులతో ప్రతిరోజు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ బిజీగా ఉన్నారు అలాగే మిగతా నిధులతో డబుల్ బెడ్ రూమ్ లబ్దిదారులకు ఆసుపత్రి పాఠశాల నిర్మాణం కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయి. పార్టీ మారిన ఎమ్మెల్యే పై సీఎం రేవంత్ రెడ్డికి ఎమ్మెల్యేని అభిమానం ఉందని మొదటి నుంచి పార్టీ పట్టుకొని ఉన్న జీవన్ రెడ్డి నీ సీఎం రేవంత్ రెడ్డి పట్టించుకోవడంలేదని ప్రచారం జరుగుతుంది. రానున్న స్థానిక ఎన్నికల్లో టికెట్ల అంశంలో గంగులగూడ పరిస్థితి నెలకొనే ఆస్కారం లేకపోలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కి అధిక ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధి నిధులు మంజూరు చేయడంతో జీవన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు రోజురోజుకు తినమరుగవుతుందని ప్రచారం కూడా జరుగుతుంది జీవన్ రెడ్డి వెంట ఉన్న కొంతమంది కార్యకర్తలు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ దోషించడం పట్ల కూడా జీవన్ రెడ్డికి మైనస్ అవుతుందని చర్చ కూడా నడుస్తుంది. సంజయ్ కుమార్ జీవన్ రెడ్డితో కలిసి పని చయడానికి ఎప్పటినుండే ప్రయత్నం చేస్తున్న జీవన్ రెడ్డి మాత్రం అందుకు ఒప్పుకోకపోవడంతో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు కూడా అసహనం వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తుంది. చివరి అంకంలో ఇలాంటి దుస్థితి నెలకొంటుందని ఎవరు ఊహించని పరిస్థితి. ఇప్పటికైనా ఎమ్మెల్యేను కలుపుకొని ముందుకు వెళితే పార్టీకి గాని నియోజకవర్గ ప్రజలకు మేలు జరుగుతుందనేది రాజకీయ విశ్లేషకులు చెబుతున్న మాట. నూకపెల్లి హౌసింగ్ బోర్డ్ ఇందిర మహిళలకు 52 కోట్లు మంజూరు కాకపోతే జీవన్ రెడ్డి పరిస్థితి ఏంటి జగిత్యాల నియోజకవర్గం లో కాదు ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో కూడా ఇదే చర్చ నడుస్తుంది.

## పిజి ఎంట్రాన్స్ ఫలితాల్లో కొడంగల్ విద్యార్థుల ప్రతిభ

**కె.అనిల్ ఫిజిక్స్‌లో 69వ ర్యాంక్**

**కే.జగదీష్ ఎంఏ తెలుగులో 14వ ర్యాంక్**

**కొడంగల్, సెప్టెంబర్,09(నినాదం):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన పోస్ట్ గ్రాడ్యుయేషన్ ప్రవేశ పరీక్షల ఫలితాలలో కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు స్టేట్ ర్యాంక్ లు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ బి.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. తమ కళాశాలలో గ్రాడ్యుయేట్ పూర్తిచేసిన కే.అనిల్ ఫిజిక్స్ సబ్జెక్ట్ లో స్టేట్ 69 ర్యాంక్,కె.జగదీష్ తెలుగు సబ్జెక్టులో స్టేట్ 14 ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.వీరితోపాటు కె.రమేష్ కెమిస్ట్రీ సబ్జెక్టులో సెంట్రల్ యూనివర్సిటీ,అనిల్ గణితం సబ్జెక్టులో, కెమిస్ట్రీ లో ఆర్. స్వాతి, బి.అశ్విని, బి.కుమారి, బి.ప్రమీల, బాటనీ సబ్జెక్టులో అభినయ, వేణు,లు వివిధ ర్యాంక్ లు పొందినట్లు ఆయన అన్నారు. ఈవిధంగా స్టేట్ ర్యాంక్ సాధించిన విద్యార్థులను కళాశాల అధ్యాపకులు అభినందించారు.

# నానో యూరియాతో అనేక ప్రయోజనాలు

## రైతుల్లో చైతన్యం రావాలి
### నాగర్‌కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (నినాదం):** నానో యూరియా తో అనేక ప్రయోజనాలు ఉన్నాయని రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గ పరిధిలోని పెద్దకొత్తపల్లి మండలం కొత్తపేట గ్రామంలో, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంని, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేసినారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ. నానో యూరియా వాడకం వల్ల పంటల దిగుబడిలో అద్భుతమైన ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. నానోటెక్నాలజీ సహాయంతో తయారైన ద్రవ రూపంలోని ఈ ఎరువు పంటలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని, పంటల ఆరోగ్యం, ఉత్పత్తి నాణ్యతను



పెంచడంలో ఇది ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు. సాంప్రదాయ యూరియా వాడకం వల్ల పర్యావరణం, భూగర్భ జల వనరులు మరియు నేలకు నష్టం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. తక్కువ మొత్తంలో వాడే నానో యూరియా మట్టి, నీటి కాలుష్యాన్ని తగ్గించడంలో సహాయపడుతుందని చెప్పారు. పంటలకు అధిక దిగుబడి మాత్రమే కాకుండా మెరుగైన పోషక విలువలు అందించడంలో కూడా నానో యూరియా ఉపయోగకరమని వివరించారు. నానో యూరియా ద్రవ రూపంలో ఉండటంతో రవాణా, నిల్వ చేయడం సులభతరమని కలెక్టర్ పేర్కొన్నారు. రైతులకు క్షేత్ర స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నానో యూరియా వాడకాన్ని విస్తృతంగా ప్రోత్సహించాలన్నారు. రైతులు పంటలకు రసాయన ఎరువులు వేస్తేనే దిగుబడులు వస్తాయని భావిస్తున్నారని, నానో యూరియా కూడా పచ్చిరొట్ట, సేంద్రియ, జీవన ఎరువుల మాదిరిగా పంటల పోషక విలువలను పెంచడంలో, నేల సారాన్ని కాపాడడంలో సహాయపడుతుందని అన్నారు. సంప్రదాయ యూరియా వాడకం వల్ల నత్రజని వాయువుగా మారి వాతావరణంలోకి వెళ్లిపోవడం, పొటాష్, ఫాస్ఫరస్ లభ్యత తగ్గడం జరుగుతుందని తెలిపారు. నానో యూరియా ఈ సమస్యలకు పరిష్కారం చూపుతుందని, నేల సారాన్ని కాపాడటానికి నానో సాంకేతికత ఆధారిత ఎరువుల వాడకాన్ని రైతులు అవలంబించాల్సిన అవసరముందని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, మండల వ్యవసాయ అధికారులు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు షూస్ పంపిణీ
### కూసుమంచి మండలంలోని 62 పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ



**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 09 (నినాదం):** పాలేరు నియోజకవర్గంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారులకు ఉచితంగా షూస్ పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి సూచనల మేరకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ శ్రీకారం చుట్టింది. మంగళవారం కూసుమంచి మండలం నరసింహులగూడెంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి స్వయంగా 1 నుంచి 5వ తరగతి చదువుతున్న బాలబాలికలకు షూస్ అందజేశారు. మిగిలిన ప్రాంతాల్లో ఆయా ప్రాంతాల కాంగ్రెస్ పార్టీ నాయకులు పంపిణీ నిర్వహించారు. కూసుమంచి మండలంలోని 62 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో 1700 జతల షూస్ పంపిణీ చేశారు. కొత్త షూస్ అందుకున్న చిన్నారులు ఆనందంతో కేరింతలు కొట్టారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఎల్లప్పుడూ పేదల అంటే మక్కువ చూపే నాయకుడని ఆయన సూచనల మేరకు పీఎస్ఆర్ ట్రస్ట్ తీసుకుంటున్న ఈ తరహా చర్యలు చిన్నారుల భవిష్యత్తుకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయన్నారు. ఒక చిన్న అవసరాన్ని తీర్చడం ద్వారా పిల్లల్లో చదువుపై ఆసక్తి పెంచడం మంత్రి ప్రత్యేక తల్లిదండ్రులకు వ్యయ భారాన్ని తగ్గించడంతో, చిన్నారులకు సౌకర్యం కల్పించడంలో పెద్ద సహాయం. ఇలాంటి సేవా చర్యలు మరిన్ని జరగాలని ఆశిస్తున్నాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిల్లలు తల్లిదండ్రులు,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కార్మికులు బతకాలంటే మోడీ దిగాలి
### రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్
### నూతన జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా విక్రమ్, ఉపేంద్ర



**ఖమ్మం, సెప్టెంబర్ 09(నినాదం):** మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఇలాగే మరి కొన్ని సంవత్సరాలు వుంటే ఈ దేశంలో కార్మికులు పరిస్థితి మరింత దిగజారి కనీస ప్రమాణాలు పడిపోవడం ఖాయం అని తెలంగాణ పబ్లిక్, ప్రయివేటు ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పుప్పాల శ్రీకాంత్ ఆందోళన వ్యక్తం చేశారు. మంగళవారం మంచికంటి పంక్షన్ హల్ జిల్లా ట్రాన్స్ పోర్ట్ 4వ మహాసభ రాందాస్ జరిగింది. ముందుగా జెండా ఆవిష్కరణ ను శ్రీకాంత్ చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ దేశంలో లాభాలు వున్న ప్రభుత్వ రంగ సంస్థలను మోడీ ఫ్రెండ్ అదానీ, అంబానీ లకు ధారాదత్తం చేశారు అని ఆరోపించారు. కార్మికుల చెమటతో ధనవంతులు గా ఒకవైపు పెట్టుబడిదారులు బాగా పెరిగారు అని కానీ కార్మికులకు కనీస వేతనం ఇవ్వడానికి మోడీ చట్టం తేవడం లేదు అని ఆరోపించారు.రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి, ఆటో డ్రైవర్లకు నెలకు 12 వేల రూపాయలు ఇవ్వాని డిమాండ్ చేశారు. డ్రైవర్లకు కనీస వేతనం 26000 ఇవ్వాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పనిగంటలు 10 గంటలకు తీసుకురావడం దారుణం అని విమర్శించారు. దేశంలో ట్రాన్స్ పోర్ట్ రవాణా కార్మికులు ఒకరోజు సమ్మె చేస్తే దేశ ఆర్థిక వ్యవస్థ స్తంభిస్తోంది అని అటువంటి ట్రాన్స్ పోర్ట్ రంగం పై కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపి చూపించి డ్రైవర్ లపై కఠినమైన చట్టాలు తెచ్చారు అని ఆరోపించారు. రాబోయే కాలంలో జాతీయ కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్ లు ,రాష్ట్ర వ్యాపిత కార్మిక సంఘాలను కలుపుకుని పెద్ద ఎత్తున సమీకరించి సమ్మెలకు పిలుపు ఇస్తాం అని హెచ్చరించారు. 10 సంవత్సరాలు జైలు శిక్ష , ఏడు లక్షల జరిమానా ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు కఠినంగా శిక్ష విధించే భారత న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2) ని రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు అలాగే టూవీలర్ ద్వారా నడుస్తున్న రాపిడో ఓలా ఉబర్ లాంటి సంస్థల రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. అనంతరం ఈ మహాసభ జిల్లా ట్రాన్స్ పోర్ట్ సంఘం నూతన అధ్యక్షుడిగా వై విక్రమ్‌ను, కార్యదర్శి గా జిల్లా ఉపేందర్ ను, కోశాధికారిగా ధరావత్ రాందాస్ ను ఎన్నుకున్నారు. 31 మంది సభ్యులతో జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టి విష్ణు, నాయకులు పి మోహన్ రావు, బాబు పాల్గొన్నారు.

## ఎంపీ కార్యాలయంలో ఘనంగా కాళోజీ జయంతి

**ఖమ్మం, సెప్టెంబర్ 09(నినాదం):** పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అని తెలంగాణ ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసి తెలంగాణ రాష్ట్ర సాధనలో తన కలం ద్వారా కోట్ల మందిని ఐక్యం చేసిన ప్రజాకవి, స్వాతంత్ర్య సమరయోధుడు, పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత కాళోజీ నారాయణరావు జయంతిని పురస్కరించుకొని సెప్టెంబర్ 9న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర క్యాంపు కార్యాలయం ఖమ్మంలో మహాకవి కాళోజి నారాయణరావుకు ఘనంగా నివాళులర్పించారు. ఖమ్మం నగర మాజీ కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి... కార్పొరేటర్లు, పలువురు మాజీ కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు బిఆర్ఎస్, బిజెపి, సహా ఇతర పార్టీలకు, వివిధ సామాజిక వర్గాలకు చెందిన వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి కాళోజీ అని, ఆయన కవిత్వం కేవలం సాహిత్యమే కాకుండా సామాజిక మార్పుకు మార్గం చూపిన శక్తివంతమైన ఆయుధమని అన్నారు. పేదల వేదన, ప్రజల ఆశలు, సామాజిక అన్యాయాలను ప్రతిబింబించేలా ఆయన రచనలు నేటికీ తరతరాలకు ప్రేరణనిస్తు న్నాయని వారు గుర్తుచేశారు. స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించి, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడిన ప్రజాకవి కాళోజీ అని వారు అన్నారు. సాదాసీదా జీవనం గడిపి, తన ఆలోచనలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడని వారు అన్నారు. నాడు తెలంగాణ తొలి ముఖ్య మంత్రి కేసీఆర్ పాలనలో కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా ప్రకటించడం గర్వకారణమని వారు గుర్తు చేశారు. కాళోజీ కలలు, ఆకాంక్షలు సాకారం చేసే దిశగా మనమందరం ముందుకు సాగాలని వారు



కోరారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల గాంధీ, బిఆర్ఎస్ ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు, మాజీ కార్పొరేటర్ తోట రామారావు, ఖమ్మం నగర కార్పొరేటర్ బుడిగం శ్రీనివాసరావు బి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు ఎండి పాషా, తెలంగాణ ఉద్యమకారులు పగడాల నరేందర్, బీఆర్ఎస్ డివిజన్ మహిళ అధ్యక్షురాలు బత్తుల వసంత, రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్నాటి సోమయ్య, వద్దిరాజు యువసేన నాయకులు సుంకర చిరంజీవి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు రామనాథం, పి శరత్, వసంత లక్ష్మి, కే పద్మ, చీర్ల కోటేశ్వరరావు, గొట్టం శ్రీనివాసరావు, బిజెపి ఖమ్మం టౌన్ నాయకులు దాసరి మధు, వడ్డెర సంఘం జిల్లా నాయకులు బత్తుల వెంకన్న, చల్లా గాంధీ, ప్రవీణ్, వైకే బాబు, అశోక్, టీ యూ డబ్ల్యూ జె (టీ జె ఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వనం నాగయ్య, వీడియో జర్నలిస్ట్ జానపాటి ఈశ్వర ప్రసాద్, రిపోర్టర్ పిన్ని సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా కాళోజీ జయంతి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (నినాదం):** తన ప్రతి అక్షరాన్ని తెలంగాణ ప్రజల హక్కుల కోసం ఆత్మ గౌరవం కోసం సంధించిన ప్రజాకవి పద్మభూషణ్ కాళోజీ అని నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. మంగళవారం నాగర్‌కర్నూల్ ఐడీవోసీ కార్యాలయ ఆవరణలో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రజాకవి కాళోజీ నారాయణరావు 111వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ జయంతిని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విశేషమని పేర్కొన్నారు. కాళోజీ నారాయణరావు జీవితమంతా తెలంగాణ భాషా సాహిత్య సేవ దిశగా సాగిందని తెలిపారు. ఆయుధాలతో కాకుండా అక్షరాలతో గెలిచే వీరులు ఉన్నారని, పుట్టుక నీది, చావు నీది, బతుకంతా దేశానిది అనే నినాదంతో ఆయన దేశ ప్రజలకు ప్రేరణనిచ్చారని అన్నారు. నేటి తరం యువత కాళోజీని ఆదర్శంగా తీసుకొని సమాజ హితానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆయన కలం గళం విప్పితే నిజాం నిరంకుశత్వం గడగడలాడిందని, ఆయన అక్షరం గర్జన చేస్తే రజాకార్ల గుండెల్లో రైళ్లు పరిగెట్టాయని గుర్తుచేశారు. సామాన్యుడి భాషలో, యాసలో కవిత్వం రాసి తెలంగాణ



ప్రజల కష్టాలను, కన్నీళ్లను, పోరాటాలను, ఆకాంక్షలను ప్రపంచానికి చాటిచెప్పిన కాళోజీ సేవలకు గుర్తింపుగా తెలంగాణ ప్రభుత్వం ఆయన జయంతిని అధికారికంగా తెలంగాణ భాషా దినోత్సవం గా నిర్వహిస్తోందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ ఇన్‌చార్జి అధికారి యాదగిరి, , కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, బీసీ సంక్షేమ సహాయ అధికారి శ్రీరాములు, స్పోర్ట్స్ అధికారి సీతారాం నాయక్, బీసీ యువసేన జిల్లా అధ్యక్షుడు నీష లక్ష్మయ్య, బీసీ పొలిటికల్ జేఏసీ అరవిందాచారి, బీసీ సంక్షేమ సంఘాల నాయకులు, వసతిగృహాల అధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## హెచ్‌ఐవి ఎయిడ్స్ రోగులపై.. వివక్ష చూపకూడదు
### డాక్టర్ వెంకటరావు



**ఖమ్మం, సెప్టెంబర్ 09 (నినాదం):** హెచ్‌ఐవి ఎయిడ్స్ రోగులపై వివక్ష చూపకుండా వారికి వైద్యం అందించాలని డాక్టర్ వెంకటరావు అన్నారు. సోమవారం ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ, జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి సమావేశం మందిరములో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో పనిచేస్తున్న వివిధ విభాగాల అధిపతులకు హెచ్‌ఐవి ఎయిడ్స్ పేషెంట్ల పై వివక్ష చూపకూడదని అందరిలాగే వారికి కూడా ట్రీట్మెంట్ అందించాలని హెచ్‌ఐవి రోగులకు ఉన్న హక్కుల గురించి హెచ్‌ఐవి ఆక్ట్ 2017 గురించి రవికుమార్ హెచ్‌ఈఓ, డాక్టర్ పి. వెంకటరమణ, జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి (ఎయిడ్స్ %ఽ% లేపరసి) అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎం నరేందర్ అడిషనల్ డీఎంఈ మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ ఎల్ కిరణ్ కుమార్, హెూదా ఆర్థోపేదిక్, డాక్టర్ బి. ఎల్ కిరణ్ కుమార్, డిప్యూటీ సూపరింటెండెంట్, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ యూనిట్ సభ్యులు డి సత్య కుమార్, డీపీఎం, మహమూద్ అలీ, వీరయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జీపీ కార్యాలయ నూతన భవనాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**పాలేరు, సెప్టెంబర్ 09(నినాదం):** పాలేరు నియోజకవర్గంలో తెలంగాణ రెవెన్యూ గృహ నిర్మాణం సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మంగళవారం పర్యటించారు. ఈ కార్యక్రమములో కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ,కార్యాలయం నూతన భవనాన్ని ప్రారంభించారు. నర్సి లగుడెంలో గ్రామంలో కిష్టాపురం నుండి పోచారం వరకు రూ 1.61 కోట్ల రూపాయలతో,చేపట్టనున్న పిఆర్ రోడ్డు మరమ్మతులకు శంకుస్థాపన చేశారు. కిష్టాపురం గ్రామంలో కిష్టాపురం నుండి పోచారం వరకు రూ.161 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పిఆర్ రోడ్డు మరమ్మతులకు కిష్టాపురం,నుంచి ముత్యాల గూడెం వరకు,240 కోట్ల రూపాయలతో చేపట్టనున్న పిఆర్ రోడ్డు మరమ్మతలకు శంకుస్థాపన చేశారు. జుజ్జులరావుపేట గ్రామంలో రూ.88 లక్షలతో జుజ్జులరావు పేట,ఆర్ అండ్ బి రోడ్డు నుండి మల్లాయిగూడెం పిఆర్ రోడ్డు వరకు,బీట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.కూసుమంచిలోని జూనియర్ కళాశాల నూతన భవన నిర్మాణ పనులు పరిశీలించి త్వరగా పూర్తిచేయాలని,కాంట్రాక్టర్ ను ఆదేశించారు.కూసుమంచి తాసిల్దారు కార్యాలయంలో శాండో బజారును ప్రారంభించారు.ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు తక్కువ ధరలకే ఇసుక అందించాలని సందేశించారు.ఒక్క టన్ను గోదావరి ఇసుకను రూ. 1100 కే అందించానట్టు పొంగలేటి తెలిపారు.ఇతర అవసరాలకు టన్ను ఇసుక రూ.1300కి విక్రయించడం జరుగుతుందని, పేర్కొన్నారు.కూసుమంచి లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి మండలంలో 42 ఖమ్మం రూరల్ మండలంలో 82 మొత్తం 124 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మి చెక్కుల పంపిణీ,పాలేరు నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 20 మంది క్రైస్తవ మహిళ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమాలను ఉద్దేశించి మంత్రి పొంగులేటి మాట్లాడుతూ,రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాము.గత ప్రభుత్వము ఎనిమిది లక్షల పంతొమ్మిది వేల కోట్ల అప్పు చేసింది, పేదవారికి కష్టం కలగకుండా ఈ ప్రభుత్వము ఆదుకుంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇల్లు ఇచ్చాము.పేదలకు ఇల్లు కడితే కమీషన్ రాదనే,గత బిఆర్ఎస్ ప్రభుత్వము ఇల్లు కట్టేయలేదు. కాలేశ్వరం ప్రాజెక్టు కడితే కొన్ని లక్షల కోట్లు దండుకోవచ్చని,ఆనాటి ప్రబుద్ధులు ఆలోచన చేశారు.గత ప్రభుత్వానికి భిన్నంగా ఇందిరమ్మ ప్రభుత్వం లో పేదల కోసం మంచి కార్యక్రమాలు అమలు చేస్తున్నాము. రాబోయే మూడు సంవత్సరాల్లో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామన్నారు.

## విద్యార్థులు ఏరోజు పాఠాన్ని ఆరోజే నేర్చుకోవాలి
### మైనార్టీ గురుకుల, కళాశాలను
### ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్
### విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేసిన కలెక్టర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (నినాదం):** నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం కొల్లాపూర్ పట్టణంలోని తెలంగాణ మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడుస్తున్న బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను ఆకస్మికంగా సందర్శించారు. కలెక్టర్ విద్యార్థులతో మమేకమై మంచిగా చదువుకోవాలని ఏరోజు పాఠాన్ని ఆరోజు పూర్తిగా వచ్చేంతవరకు నేర్చుకోవాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు మెరుగయ్యే విధంగా ఉపాధ్యాయులు బోధన అందించాలన్నారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. భోజనం బాగుంటుందా మెనూ ప్రకారం పెడుతున్నారని కలెక్టర్ విద్యార్థిని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినులకు వండిన భోజనం నాణ్యతను స్వయంగా పరిశీలించి, అందులో ఉపయోగిస్తున్న పదార్థాల నాణ్యతను కూడా తనిఖీ చేశారు. భోజన సరఫరా విధానం, వంటగది నిర్వహణ, నిల్వ సదుపాయాలను పర్యవేక్షించారు. పాఠశాలలోని పలు విభాగాలను, సదుపాయాలను, పరిశీలించారు. కలెక్టర్, విద్యార్థుల సంఖ్యను, వారికి అందజేస్తున్న ఆహారం వివరాలను ప్రిన్సిపల్ మరియు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.



వంటగదిలో ఉన్న కూరగాయలు, బియ్యం మరియు ఇతర వస్తువులను తనిఖీ చేసి, వాటి రికార్డులను స్టాక్ రిజిస్టర్తో పోల్చి చూసారు. భద్రత, పరిశుభ్రత ప్రమాణాలను పాటించడంలో నిర్లక్ష్యం ఉండకూడదని స్పష్టం చేశారు. బియ్యం నాణ్యతను కలెక్టర్ పరిశీలించారు, వంటగదిని ప్రతిరోజూ పూర్తిగా శుభ్రం చేయాలని సూచించారు. తనిఖీల సమయంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాఠశాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. కలెక్టర్ ఈ అంశాలను విని తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన 10వ తరగతి గదిలోకి వెళ్లి విద్యార్థులతో నేరుగా మాట్లాడారు, వారి చదువు, అవసరాలు, సదుపాయాలపై అభిప్రాయాలను తెలుసుకున్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను సమగ్రంగా పరిశీలించి, పూర్తి నివేదిక సమర్పించాలని ప్రిన్సిపల్‌కు ఆదేశించారు. రోజువారీ పర్యవేక్షణలో భాగంగా పాఠశాలలోని సదుపాయాలను మెరుగుపరచడంపై దృష్టి సారిస్తామని కలెక్టర్ పేర్కొన్నారు. సందర్శన ముగిసిన అనంతరం విద్యార్థినిలతో కలిసి సహపంక్తి విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## ఎస్టీ జాబితా నుండి లంబాడీలను తొలగించాలి



**గుండాల, సెప్టెంబర్ 9 (నినాదం):** గుండాల మండలకేంద్రంలో ఆదివాసీ నాయకులు ఆదివాసీ శ్రేయోభిలాషి లు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశం లో ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1976 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ పాలన ఎమర్జెన్సీ కాలంలో 342 ఆర్టికల్ ప్రకారం పార్లమెంటులో ఎటువంటి తీర్మానం జరగలేదు . 1976 కంటే ముందు లంబాడాలు బీసీలుగా చలామణి అవుతున్నారు వారు 76 తర్వాత పార్లమెంట్లో ఎటువంటి తీర్మానం లేకుండా ఎలా ఎస్టీలుగా పరిగణించబడతారు అని అన్నారు. ఎస్టీ జాబితా నుండి లంబాడి లను తొలగించాలని, ఏజెన్సీ లో ఆదివాసీ చట్టాలు అమలు చేయాలని గుండాల మండలం కేంద్రం లో సెప్టెంబర్ 16తేదీన భారీ ర్యాలీ సభ నిర్వహించాలనీ ఈ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ గుండాల మండల ప్రధాన కార్యదర్శి కల్తీ లక్ష్మణ్, కోశాధికారి అరేం సందీప్, సలహాదారులు పెండకట్ల నాగరాజు,పూనెం వసంతరావు, పూకే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లివర్ పరీక్ష శిబిరం విజయవంతం




**కల్వకుర్తి, సెప్టెంబర్ 09 (నినాదం) :** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకా నంద సేవా బృందం ఆధ్వర్యంలో ప్రముఖ ఏఐజీ ఆసుపత్రి సహకారంతో కల్వకుర్తి మండలం తోటపల్లి గ్రామంలో మంగళవారం ఉచితంగా లివర్ పరీక్ష శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 120 మంది గ్రామస్థులకు లివర్ స్కానింగ్, రక్త పరీక్షలు నిర్వహించారు. ఆనంతరం డాక్టర్ల పేషెంట్లకు సలహాలు, ఉచితంగా మందులను అందజేశారు. స్వామివివేకానంద సేవా బృందం అధ్యక్షుడు శివ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని గ్రామాల్లో నిర్వహించడం గ్రామీణ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. గ్రామాల్లో ప్రజలు తెలియ కుండానే మద్యానికి బానిసలు కావడంతో వారి శరీరంలోని లివర్ ఇతర అవయ వాలు దెబ్బతింటున్నాయని అన్నారు.కాబట్టి ప్రజల్లో ఆరోగ్య సమస్యలు రాకుండా ముందుగానే వారికీ ఇలాంటి ఉచిత శిబిరాలు నిర్వహించడం వలన ఆరోగ్యాన్ని కాపాడుకుంటారని శివ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్య సిబ్బంది డా. రోహిత్ కుమార్, శ్రీ దేవి ప్రసన్న, కీర్తి, మానస, వైభవ్, గురు, నాయకులు మొగిలి దుర్గాప్రసాద్,మట్ట నరేష్ గౌడ్, రమేష్ గౌడ్, కందే ప్రకాష్,లింగారెడ్డి, లక్ష్మారెడ్డి, ఖాజా, సేవా బృందం సభ్యులు లక్ష్మి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## వైరా గ్రేట్ విజన్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వీల్‌చైర్ వితరణ





**వైరా, సెప్టెంబర్ 9 (నినాదం):** గ్రేట్ విజన్ క్లబ్ అధ్యక్షులు లయన్ జాలా పుల్లారావు ఆధ్వర్యం లో లింగన్నపేట కు కి చెందిన దివ్యాంగుడు అంగడాల పుల్లయ్య కు వీల్ చైర్ ను క్లబ్ అధ్యక్షులు పుల్లారావు పుట్టినరోజు సందర్భం గా అందించటం జరిగింది.ఈ కార్యక్రమము లో పాస్ట్ డిస్టిక్ గవర్నర్ లయన్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ, దివ్యాంగులను ఆదుకోవటం లో వైరా గ్రేట్ విజన్ క్లబ్ ముందు వుంటుంది అని తెలిజేశారు. ఈకార్యక్రమము లో డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభకరరావు, విజన్ కోఆర్డినేటర్ ఉంద్రు శ్యామ్ బాబు,సిహెచ్ నాగేశ్వరరావు, ఉంద్రు వరలక్ష్మి, తోటకూర శ్రీకాంత్, సెక్రటరీ గంగవరపు కిషన్, ట్రెజరర్ వుయ్యూరు రామకృష్ణ, జాలా మహాలక్ష్మి, కె గోపీ, దగ్గుల రాజశేఖర్ రెడ్డి మరియు లయన్స్ సభ్యులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేయాలి
### నాగర్‌కర్నూల్ జిల్లా డీఈవో రమేష్ కుమార్



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 9 (నినాదం):** ఉపాధ్యాయులు తమ విధులపట్ల అంకిత భావంతో పనిచేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధించి ఉత్తమపౌరులుగా తీర్చిదిద్దాలని డీఈవో రమేష్ కుమార్ అన్నారు. తాడూర్ మండలంలోని ఇంద్ర కల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళ వారం డిఇఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పాఠశాల పరిసరాలను తరగతి గదులను, ఉపాధ్యాయుల బోధన తీరును పరిశీలించారు. అనంతరం వంట సామగ్రి, వంట గదిని పరిశీలించి పలు సూచనలు చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు పౌష్టికాహారం తీసుకుని వ్యక్తిగ త పరిశుభ్రత పాటించి బాగా చదువుకోవాలని అన్నారు. ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు.

## మున్సిపల్ కమిషనర్‌ను కలిసిన జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్



**వైరా, సెప్టెంబర్ 9 (నినాదం):** వైరా మున్సిపాలిటీ కమిషనర్ గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన గురు లింగం ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించినట్లు, స్థానిక వైరా పట్టణ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి ఎల్ నవీన జ్యోతి తెలిపారు.ఇటీవల మున్సిపాలిటీ కమిషనర్ల ట్రాన్స్ఫర్ లో భాగంగా వైరా పట్టణ మున్సిపాలిటీ కమిషనర్ గా సూర్యాపేట నుంచి బదిలీపై విచ్చేసిన ఎం గుర్ లింగం ని మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల తరపున స్థానిక వైరా మున్సిపాలిటీ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు అభినందనలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా వైరా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శానిటేషన్ మరియు మిగతా పరిశుభ్రత విషయంలో మున్సిపాలిటీ సిబ్బంది సహకరించే విధంగా చూడాలని కోరారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ గురులింగం మాట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధిలో తన వంతు సహకారం అందజేస్తానని తెలియజేశారు.

# నాలుగు దశల్లో ఏపీలో స్థానిక ఎన్నికలు

**సన్నాహాలు చేపట్టిన రాష్ట్రెన్నికల కమిషన్**

**ఇవిఎంల వాడకంపై చర్చిస్తామన్న కమిషనర్ నీలం సాహ్ని**

**అమరావతి, సెప్టెంబర్9 (నినాదం) :** ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికలను నాలుగు దశల్లో జరుపుతామని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని వెల్లడిరచారు. మంగళవారం నాడు అమరావతిలో ఎస్‌ఈసీ నీలం సాహ్ని మాట్లాడుతూ.. ఈవీఎంలతో ఎన్నికల నిర్వహణపై ప్రభుత్వంతో సంప్రదిస్తామ న్నారు. అయితే మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, బిహార్‌లో జరిగిన ఎన్నికల్లో ఈవీఎంలను వాడారని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు. ఇక ఈవీఎంల కొనుగోలు, వినియోగంపై త్వరలో నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. మరోవైపు ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికలను మూడు నెలల ముందుగానే అంటే.. 2026, జనవరిలో నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తుంది. ఐదేళ్ల పదవీ కాలం ముగియడానికి మూడు నెలలు ముందుగా ఎన్నికల నిర్వహణకు చట్టంలో ఉన్న వెసులుబాట్ల మేరకు ఏర్పాట్లు- చేయాలని భావిస్తోంది. ఈ మేరకు పంచాయతీరాజ్, పురపాలక శాఖ కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఇటీవల లేఖలు రాశారు. నగర పాలక, పురపాలక సంస్థలు, నగర పంచాయతీల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్ల పదవీ కాలం 2026, మార్చిలో.. అలాగే సర్పంచుల పదవీ కాలం సైతం వచ్చే ఏడాది ఏప్రిల్‌లో ముగియనుంది. దీంతో మూడు నెలలు ముందే ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ తన లేఖలో తెలిపారు. షెడ్యూల్ మేరకు 2025 అక్టోబర్ 15లోగా వార్డుల పునర్విభజన, రిజర్వేషన్ల ప్రక్రియ పూర్తి చేయాలి. అక్టోబర్ 16 నుంచి నవంబర్ 15లోగా వార్డుల వారీగా ఓటర్ల జాబితాను సిద్ధం చేసి ప్రచురించాలి. నవంబర్ 1 నుంచి 15వ తేదీలోగా ఎన్నికల అధికారుల నియామకం పూర్తి చేయాలి. నవంబర్ 16 నుంచి 30లోగా పోలింగ్ కేంద్రాలు ఖరారు, ఈవీఎంలు సిద్ధం చేయడం, సేకరణ వంటివి పూర్తి చేయాలి. డిసెంబర్ 15లోపు రిజర్వేషన్లు ఖరారు చేయాలి. డిసెంబర్ చివరి వారంలో రాజకీయ పార్టీలతో సమావేశాలు నిర్వహించాలి. చివరకు అంటే.. 2026 జనవరిలో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసి.. అదే నెలలో ఫలితాలు ప్రకటించాల్సి ఉంటుంది.

# రాధాకృష్ణన్‌కు చంద్రబాబు, పవన్ అభినందనలు

**అమరావతి,సెప్టెంబర్9 (నినాదం) :** భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికై-నసీపీ రాధాకృష్ణన్‌కు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభినందనలు తెలిపారు. జాతికి సేవ చేసేందుకు వచ్చిన అవకాశంలో ఆయన విజయం సాధిస్తారని నమ్ముతున్నట్లు సీఎం చంద్రబాబు విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రజాస్వామిక విలువలను కాపాడటంలో ఆయనకు ఉన్న అపారమైన అనుభవం ఉపయోగపడుతుందని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. భారత ఉపరాష్ట్రపతిగా ఎన్నికైనందుకు సి.పి.రాధాకృష్ణన్ కు ఏపీ విద్య, ఐటీ- శాఖల మంత్రి నారా లోకేష్ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ఆయన అపార అనుభవం, రాజనీతిజ్ఞత, ప్రజా సేవ పట్ల నిబద్ధత మన దేశాన్ని ఎంతో సుసంపన్నం చేస్తాయన్నారు. జ్ఞానం, గౌరవంతో ప్రజలకు సేవ చేయడంలో ఆయన గొప్ప విజయం సాధించాలని కోరుకుంటున్నట్లు నారా లోకేష్ తెలిపారు. ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్‌కు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అభినందనలు తెలిపారు. ఆయన అపార అనుభవంతో దేశానికి సేవ చేస్తారని అన్నారు.

# ఎక్కడా ఎరువుల కొరత లేదు

**జి.కొండూరు పర్యటనలో కలెక్టర్**

**విజయవాడ, సెప్టెంబర్9 (నినాదం) :** జిల్లాలో అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, ముఖ్యమంత్రి సూచనల మేరకు ఎరువుల పంపిణీ జరుగుతోందని.. ఎక్కడా యూరియా కొరత లేదని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టర్ లక్ష్మీశ.. జి.కొండూరులో పర్యటించారు. మండలంలో ఎరువుల పంపిణీ స్థితిగతులను పరిశీలించారు. రైతులతో ముచ్చటించి, పంటల దశల వారీగా వినియోగించాల్సిన మోతాదుపై అవగాహన కల్పించారు. డ్రోన్ల ద్వారా నానో యూరియాను పిచికారీ చేసే విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడా యూరియా కొరత లేదని.. రైతులు అవసరం మేరకు యూరియా, ఇతర ఎరువులను వినియోగించాలని, ఈ విషయంలో వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది సూచనలను పాటించాలని సూచించారు. గత మూడు రోజులుగా ఎరువులపై ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పిస్తున్నా మని.. సమీప సొసైటీ-లో ఎరువుల నిల్వలు, వచ్చే వారం రోజుల్లో కొత్తగా వచ్చే ఎరువుల పరిమాణం, నానో యూరియా ప్రయోజనాలు, యూరియాను ఏ దఫా ఎంత వేయాలి.. తదితర విషయాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో 32 డ్రోన్ల ద్వారా నానో యూరియా స్ప్రేయింగ్ డెమో నిర్వహిస్తూ రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. నిరంతరం ఎరువుల రవాణా, సరఫరాపై పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు. ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా రైతులకు ఎరువులను అందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.

# చెత్తపన్ను వేసినా తొలగని చెత్త

**చెత్త డబ్బుల్లోనూ మాయాజాలం**

**మంత్రి నారాయణ ఘాటు విమర్శలు**

**నంద్యాల,సెప్టెంబర్9 (నినాదం) :** గత ప్రభుత్వం చెత్తపన్ను వసూలు చేసింది కానీ చెత్తను తరలించలేదని పురపాలక మంత్రి నారాయణ అన్నారు. చెత్త పన్నులను కూడా మళ్లించిన ఘనత వారిదని ఎద్దేవా చేశారు. పారిశుద్ధ్యంలో కూడా పైసలు రాబట్టారని అన్నారు. 85 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తరలించకుండా అలాగే వేదిలేశారని విమర్శించారు. మంగళవారం నంద్యాల జిల్లా డోన్‌లో డంపింగ్ యార్డ్‌ను మంత్రి నారాయణ, డోన్ ఎమ్మెల్యే కోట్ల సుజాతమ్మ పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'గత ప్రభుత్వం వదిలేసిన చెత్తను అక్టోబర్ 2 లోపు రీసైక్లింగ్ చేస్తాం. 2014-19లో చంద్రబాబు 10 వేస్ట్ ఎనర్జీ ఇచ్చారు. దీంట్లో ఒకటి గుంటూరు, మరొకటి విశాఖపట్నంలో పూర్తయ్యాయి. అవగాహన లేక వైకాపా ప్రభుత్వం 8 వేస్ట్ ఎనర్జీ ఎ÷-లాంట్‌లను నిలిపివేసింది. గత ప్రభుత్వం చేసిన రూ.10 లక్షల కోట్ల అప్పులను కడుతూ, సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తున్న ఘనత చంద్రబాబుకే దక్కుతుంది. వచ్చే ఏడాది మార్చిలోపు రాష్ట్రంలో టిడ్కో గృహాలను పేదలకు అందిస్తాం. రాష్ట్రంలో ఉన్న 123 మున్సిపాలిటీల్లో వైకాపా ప్రభుత్వం వార్డుల విభజనను అస్తవ్యస్తంగా చేసింది, వాటిని సరిచేస్తాం అని మంత్రి పేర్కొన్నారు.

# ఇంద్రకీలాద్రిపై 22 నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు

**సీఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందచేత**




**విజయవాడ, సెప్టెంబర్9 (నినాదం) :** ఇంద్రకీలాద్రిపై కొలువుదీరిన కనకదుర్గమ్మ ఆలయం శరన్నవరాత్రి ఉత్సవాలకు సిద్ధమవుతోంది.. అయితే, దసరా మహోత్సవాలకు హాజరు కావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం అధికారులు, అర్చకులు.. ఆహ్వానించారు. క్యాంప్ కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన అధికారులు, అర్చకులు.. ఈ నెల 22వ తేదీ నుంచి అక్టోబర్ 2వ తేదీ వరకు ఇంద్రకీలాద్రిపై జరగనున్న దసరా ఉత్సవాలకు రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందించారు. ఈ సందర్భంగా అర్చకులు సీఎం చంద్రబాబును ఆశీర్వదించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో దుర్గ గుడి ఈవో శీనా నాయక్, దేవాదాయ శాఖ కమిషనర్ రామచంద్రమోహన్, అర్చకులు పాల్గొన్నారు. కాగా, బెజవాడ దుర్గమ్మ దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను విజయవంతంగా నిర్వహించడంపై ఆంధ్రప్రదేశ్ సర్కార్ ఫోకస్ పెట్టింది. దసరా మహోత్సవాల ప్రణాళికలు, భక్తుల రద్దీ నిర్వహణ, క్యూ లైన్లు, భద్రతా ఏర్పాట్లు-, పార్కింగ్, త్రాగునీరు, వైద్య సహాయం, శానిటేషన్ వంటి అంశాలపై ఇప్పటికే మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమీక్షించారు. అన్ని విభాగాలు పరస్పరం సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. అమ్మలగన్నయమ్మ.. ఆమహాశక్తి.. విజయవాడ దుర్గమ్మ దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లను వేగవంతం చేశారు అధికారులు. దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. మహోత్సవాల కోసం చేపడుతున్న ఏర్పాట్లు-, భక్తుల రద్దీకి అనుగుణంగా వేసిన ప్రణాళికలపై మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని మంత్రి దిశానిదేశం చేశారు. సెప్టెంబర్ 22 నుంచి ఇంద్రకీలాద్రిపై దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరగనున్నాయి. ఈ ఏడాది పదకొండు రోజుల పాటు-, అమ్మవారు పదకొండు రకాల శోభాయమాన అలంకారాలలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. లక్షలాదిగా భక్తులు ఈ ఉత్సవాలకు తరలి వస్తారని అంచనా వేస్తున్నారు.

# జగన్ సీమ ద్రోహిగా మిగిలిపోవడం ఖాయం

**ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

**అమరావతి, సెప్టెంబర్9 (నినాదం) :** మాజీ సీఎం జగన్ రాయలసీమ ద్రోహిగా మిగిలిపోయారని ఏపీ ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు వ్యాఖ్యానించారు. రాయలసీమలో జగన్‌కు ఒక్క ఓటు కూడా రాదని వ్యాఖ్యానించారు. రైతుల ముసుగుతో అన్నదాతలను వైకాపా దగా చేస్తోందని విమర్శించారు. యూరియా సంక్షోభం సృష్టించేందుకు కుట్ర పన్నుతున్నారని ధ్వజమెత్తారు. రైతు సమస్యలపై చర్చించే ధైర్యం ఉంటే వైకాపా ఎమ్మెల్యేలు అసెంబ్లీకి రావాలని సవాల్ విసిరారు. అసెంబ్లీలో అడుగుపెడితే ఆ పార్టీకి గంట సమయం ఎక్కువ ఇచ్చేందుకు సిద్ధమన్నారు. సంక్షోభాలను అవకాశంగా మలచుకోవడంలో సీఎం చంద్రబాబును మించినవారు లేరని ప్రశంసించారు. కరవు సీమలో కియా కార్లను పరుగెత్తించిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. హంద్రీనీవాలో నీళ్లు పారించి సస్యశ్యామలం చేశారన్నారు. రానున్న రోజుల్లో రాయలసీమలో వైకాపా జీరోకి పడిపోనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల దెబ్బ నుంచి వైకాపా ఇంకా కోలుకోలేదు. సూపర్ 6.. సూపర్ హిట్ సభకు అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం సంతోషం. జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదని సురేంద్రబాబు అన్నారు.

# పిఎస్‌ఆర్‌కు దక్కని ఊరట

**మరో ఆరునెలల సస్పెన్షన్**

**ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం**

**అమరావతి, సెప్టెంబర్9 (నినాదం) :** సీనియర ఐపీఎస్ అధికారి పీఎస్‌ఆర్ ఆంజనేయులుకు ప్రభుత్వం మళ్లీ షాక్ ఇచ్చింది. ఆయనపై విధించిన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలల పాటు పొడిగించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మంగళవారం జారీ చేశారు. ముంబైకి చెందిన నటి కుమారి కాదంబరి జత్వానికి వ్యతిరేకంగా నమోదైన కేసులో ఐపీఎస్ అధికారి.. అధికార దుర్వినియోగానికి పాల్పడినట్లు- గతంలో నిర్ధారణ అయిన సంగతి తెలిసిందే. అయితే పీఎస్‌ఆర్ ఆంజనేయులు సస్పెన్షన్‌పై రివ్యూ కమిటీ-.. సెప్టెంబర్ 2వ తేదీన సమావేశమైంది. అందులో భాగంగా జత్వాని కేసులో తాజా పరిణామాలను ఈ రివ్యూ కమిటీ- పరిశీలించింది. సస్పెన్షన్ ఎత్తి వేస్తే.. ఈ కేసును ఆయన ప్రభావితం చేసే అవకాశాలున్నాయని ఈ రివ్యూ కమిటీ ఏకాభిప్రాయం వ్యక్తం చేసింది. దీంతో ఆయన సస్పెన్షన్‌ను మరో ఆరు నెలలపాటు- పొడిగించాలని ప్రభుత్వానికి రివ్యూ కమిటీ సిఫార్సు చేసింది. దీంతో అందుకు అనుగుణంగా సీఎస్ కె. విజయానంద్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో 2026, మార్చి8 వ తేదీ వరకు పీఎస్‌ఆర్ ఆంజనేయులుపై సస్పెన్షన్ పొడిగించినట్లు అయింది. ఇక ఇదే కేసులో ఐపీఎస్ అధికారి కాంతి రాణా టాటాపై ఇప్పటికే ప్రభుత్వం సస్పెన్షన్ వేటు- వేసింది. ఆయనపై కూడా మరో ఆరు నెలల పాటు- పొడిగించింది. రాణా టాటాపై ఉన్న సస్పెన్షన్ వేటు- ఎత్తి వేస్తే.. ఈ కేసుపై ప్రభావం చూపే అవకాశం ఉందని రివ్యూ కమిటీ- తన సమావేశంలో అభిప్రాయపడింది. ఇదే కారణాన్ని ప్రభుత్వానికి వివరించింది. దాంతో కాంతి రాణా టాటాపై సైతం ప్రభుత్వం సస్పెన్షన్‌ను పొడిగించింది. దీంతో 2026, మార్చి 8వ తేదీ వరకు ఆయనపై సస్పెన్షన్ విధించింది.

# ప్రజాసంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పాలన

**జగన్ ప్యాలెస్ నుంచి బయటకు వస్తే మంచిది**

**నేటి అనంత సభ ఏర్పాట్లు పరిశీలించిన అనిత**

**సీమలో వైకాపా కనుమరుగేనన్న కేశవ్**





**అనంతపురం, సెప్టెంబర్9 (నినాదం) :** ప్రజా సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. మాజీ సీఎం జగన్ రెడ్డి ప్యాలెస్ నుంచి బయటకు వస్తే పూర్తి వాస్తవాలు తెలుస్తాయని.. అంతేగాని తప్పుడు ప్రచారాలు చేస్తే మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం బుధవారం అనంతపురంలో సూపర్ సిక్స్ సూపర్ హిట్ భారీ బహిరంగ సభను నిర్వహించనుంది. ఈ నేపథ్యంలో ఏపీ హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత సభా ఏర్పాట్లను దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. సభా ప్రాంగణం వద్ద ఏర్పాటు- చేసిన కమాండ్ కంట్రోల్ రూమ్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. డ్రోన్ వ్యవస్థ ద్వారా తొలిసారిగా భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా హోంమంత్రి అనిత మాట్లాడుతూ.. 6 వేల మంది పోలీసులతో సూపర్ 6 సూపర్ హిట్ సభకు పటిష్ట భద్రత ఏర్పాటు- చేసినట్లు- తెలిపారు. 15 నెలల్లో రాష్ట్రంలో మాదక ద్రవ్యాల సరఫరాను పూర్తిగా నియంత్రించామన్నారు. సోషల్ మీడియా నియంత్రణకు త్వరలోనే చట్టం రాబోతోందని మంత్రి పేర్కొన్నారు. ఫేక్ ప్రచారాలు చేసే వారిని ఖచ్చితంగా నియంత్రిస్తామన్నారు. అనంతరం, పార్కింగ్ ప్రదేశాలతోపాటు- వీఐపీల భద్రతా ఏర్పాట్ల వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. అలాగే, సభ కారణంగా ఎక్కడా ట్రాఫిక్ జామ్ కాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు మంత్రి అనిత కీలక ఆదేశాలు జారీ చేశారు. అరాచకం, విధ్వంసానికి జగన్.. అభివృద్ధి, సంక్షేమానికి చంద్రబాబు కేరాఫ్ అడ్రస్ అని మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. రాయలసీమ ప్రాంతంలో వైకాపా పూర్తిగా పట్టుకోల్పోయిందని చెప్పారు. అనంతపురంలో బుధవారం 'సూపర్‌సిక్స్-సూపర్‌హిట్' విజయోత్సవ సభ నిర్వహించనున్న నేపథ్యంలో మీడియాతో ఆయన మాట్లాడారు. తెదేపాకు పట్టున్న రాయలసీమలో మరింత పట్టుబిగించేలా సభ జరుగుతోంది. గతంలో ఎన్టీఆర్.. ఇప్పుడు చంద్రబాబు, బాలకృష్ణ రాయలసీమ నుంచి ప్రాతినిధ్యం వహించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని పయ్యావుల తెలిపారు. రానున్న రోజుల్లో రాయలసీమలో వైకాపా జీరోకి పడిపోనుందని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు అన్నారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీ-సీ ఎన్నికల దెబ్బ నుంచి వైకాపా ఇంకా కోలుకోలేదు. సూపర్ 6.. సూపర్ హిట్ సభకు అనంతపురం ఆతిథ్యం ఇవ్వడం సంతోషం. జగన్ అరాచకాలపై ప్రజలకు ఇంకా కోపం పోలేదని సురేంద్రబాబు అన్నారు.

# నేటికి రెండేళ్లు.. తండ్రి అరెస్ట్‌పై లోకేశ్ భావోద్వేగం



**అమరావతి, సెప్టెంబర్9 (నినాదం) :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి అధినేత చంద్రబాబు నాయుడు ని అప్పటి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైసీపీ ప్రభుత్వం అరెస్ట్ చేసి నేటికి రెండు సంవత్సరాలైంది. ఈ విషయాన్ని ఏపీ మంత్రి, చంద్రబాబు తనయుడు నారా లోకేశ్ గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు తన ఎక్స్ ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. రెండు సంవత్సరాల క్రితం ఇదే రోజున, నా తండ్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిని అన్యాయంగా అరెస్టు చేశారు. ఈ ఘటన మా కుటుంబానికి మాత్రమే కాదు, ప్రజాస్వామ్యానికే ఒక చీకటి అధ్యాయంగా నిలిచిపోయింది. ఆ క్షణం అనుభవించిన బాధ అలాగే ఉంది. మా సంకల్పం కూడా అలాగే ఉంది. ఆయన ధైర్యం, గౌరవం, ఆంధ్రప్రదేశ్ ప్రజలపై ఆయనకున్న అచంచలమైన విశ్వాసం.. న్యాయం, సత్యం కోసం మా పోరాటానికి స్ఫూర్తినిస్తూనే ఉన్నాయి' అని నారా లోకేష్ అన్నారు.

# శానిటేషన్ డ్రైవ్‌లో ఎమ్మెల్యే.. స్థానికుల నుంచి ప్రశంసలు



**నరసరావుపేట, సెప్టెంబర్9 (నినాదం) :** నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు 14వ వార్డు కంభంపాలెంలో నిర్వహించిన శానిటేషన్ డ్రైవ్‌లో స్వయంగా పాల్గొని, ప్రజాసేవలో తన నిబద్ధతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన శానిటేషన్ వర్కర్స్‌తో కలిసి పనిచేస్తూ, సైడ్ కాలువల శుభ్రత మరియు వీధుల్లో ఫాగింగ్ వంటి పనులను చేపట్టారు.స్థానిక ప్రజల ఆరోగ్యం, పరిశుభ్రతను మెరుగుపరచడం కోసం ఈ శానిటేషన్ డ్రైవ్ నిర్వహించినట్లు డాక్టర్ చదలవాడ తెలిపారు. కాలువల్లోని మురుగు, చెత్తను తొలగించి, వీధులను శుభ్రం చేయడం ద్వారా పరిసరాలను స్వచ్ఛంగా ఉంచేందుకు కృషి చేశారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సిబ్బందితో ఆయన సమన్వయంగా పనిచేయడం స్థానికుల్లో ప్రశంసలు అందుకుంది."పరిశుభ్రత అనేది మనందరి బాధ్యత. స్వచ్ఛమైన వాతావరణం ఆరోగ్యకరమైన జీవనానికి ఆధారం. ఈ దిశగా మనం అందరం కలిసి పనిచేయాలి," అని డాక్టర్ చదలవాడ అన్నారు. ఈ కార్యక్రమం స్థానికుల్లో పరిశుభ్రతపై అవగాహన పెంచడంతో పాటు, ప్రజా ప్రతినిధిగా ఆయన చూపిన చొరవ సమాజంలో సానుకూల సందేశాన్ని అందించింది.స్థానిక నాయకులు, శానిటేషన్ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భవిష్యత్తులోనూ ఇలాంటి శానిటేషన్ డ్రైవ్‌లను కొనసాగించి, నరసరావుపేటను స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దేందుకు కట్టుబడి ఉన్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

**ఐపీఎస్ అధికారి సంజయ్‌కు దెబ్బ మీద దెబ్బ..**

# రెండు రోజుల కస్టడీకి అనుమతి

**అమరావతి, సెప్టెంబర్9 (నినాదం) :** అధికారి సంజయ్ కు దెబ్బ మీద దెబ్బ తగిలింది. రెండు రోజుల కస్టడీ కి విజయవాడ ఏసీబీ కోర్టు అనుమతి ఇచ్చింది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగం కేసులో మరింత లోతు విచారణ చేయాలని, ఈ మేరకు కస్టడీకి ఇవ్వాలని ఏసీబీ అధికా రులు కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం.. ఐపీఎస్ అధికారి సంజ య్‌ను రెండు రోజుల పాటు కస్టడీకి ఇస్తూ ఏసీబీ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే అంతకుముందు సంజయ్ కు ఇదే కోర్టులో బిగ్ షాక్ తగిలింది. తన రిమాండ్ గడువును ఈ నెల 23 వరకు పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయనను జైలుకు తరలించారు. గతంలో సంజయ్ బెయిల్ రద్దు కావడంతో ఆయనను జుడీషియల్ రిమాండ్ కు తీసుకున్నారు. తాజాగా రిమాండ్ పొడిగించడం, అలాగే కస్టడీకి ఇవ్వడం రెండు జరగడంతో ఈ రోజే ఆయనకు వరుస దెబ్బలు తగిలాయి.


# చెరువులు పల్లెల ప్రగతికి ఆధారాలు

**చెరువుల పునరుద్ధరణపై కలెక్టర్ ఆదేశాలు**

**విజయవాడ, సెప్టెంబర్9 (నినాదం) :** చెరువులు పల్లెల ప్రగతికి ఆధారాలని.. నీటి నిల్వ సామర్థ్యం పెంపు, భూగర్భ జలాల వృద్ధి, పర్యావరణ ప్రయోజనాలు, వ్యవసాయ ఉత్పాదకత - అన్నదాతల ఆదాయాల పెంపు వంటి బహుళ ప్రయోజనాలకు చెరువులు చిరునామా అని, ఈ నేపథ్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్‌ఆర్‌ఆర్) పథకాన్ని సద్వినియోగం చేసుకోవడం ముఖ్యమని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన నీటి వనరుల మరమ్మతులు, నవీకరణ, పునరుద్ధరణ (ఆర్‌ఆర్‌ఆర్) పథకానికి సంబంధించి జిల్లాస్థాయి అమలు, పర్యవేక్షణ కమిటీ- సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాగు, తాగు నీటి అవసరాలను తీర్చే చెరువుల నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచేలా ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేలా, భూగర్భ జలాల రీఛార్జ్ జరిగేలా ప్రత్యేక పనులు చేపట్టాల్సిన అవసరముందన్నారు. నీటి వనరుల సుస్థిర నిర్వహణకు సామాజిక భాగస్వామ్యంతో పాటు- స్వయం సమృద్ధి వ్యవస్థల మద్దతు అవసరమన్నారు. ట్రిపుల్ ఆర్ పథకం కింద తాజాగా మైలవరం, విజయవాడ రూరల్, రెడ్డిగూడెం మండలాల పరిధిలోని ఎనిమిది చెరువులు, నీటి వనరుల అభివృద్ధికి సంబంధించి రూ. 14.19 కోట్లతో పనులను ప్రతిపాదించడం జరిగిందని.. తాజా సమావేశంలో నిపుణులు సూచించిన అంశాల మేరకు ట్రిపుల్ ఆర్ పథకం లక్ష్యాలు నెరవేరేలా డీపీఆర్‌లు ఉండేలా చూడాలన్నారు. చెరువు కట్టల పటిష్టీకరణ, సుందరీకరణ, వాకింగ్ ట్రాక్ వంటివి ఏర్పాటుతో పర్యాటకంగా కూడా అభివృద్ధికి వీలుంటుందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు. సమావేశంలో ఇరిగేషన్ సర్కిల్ ఎస్‌ఈ ఆర్.మోహన్‌రావు, కమిటీ- కన్వీనర్ పి.గంగయ్య, కేంద్ర జల సంఘం నుంచి నామినేట్ అయిన డీడీ కె.శంకర్, సైంటిఫిక్ ఆఫీసర్ టి.వెంకటగిరి, డ్వామా పీడీ ఎ.రాము, గ్రామీణ నీటి సరఫరా ఎస్‌ఈ ఎస్.విద్యాసాగర్, గ్రౌండ్ వాటర్ డీడీ ఎం.నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీని పరుగులు పెట్టిస్తున్న సీఎం చంద్రబాబు

**తెలంగాణ ఎమ్మెల్యే మల్లారెడ్డి**



**తిరుమల, సెప్టెంబర్9 (నినాదం) :** రాష్ట్రాన్ని సీఎం చంద్రబాబు బాగా అభివృద్ధి చేస్తున్నారని తెలంగాణకు చెందిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. అభివృద్ధిని చంద్రబాబు పరుగులు తీయిస్తున్నారన్నారు. మంగళవారం ఉదయం తిరుమల శ్రీవారిని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మల్లారెడ్డి మాట్లాడారు. ఏపీకి ప్రధాని మోదీ రూ.లక్షల కోట్లు కేటాయిస్తున్నారని చెప్పారు. నా పుట్టినరోజు నాడు ఏటా స్వామి వారి దర్శనానికి వస్తుంటా. గతేడాది యూనివర్సిటీలు కావాలని కోరుకున్నా. దేశంలోనే 3 పెద్ద డీమ్డ్ వర్సిటీ-లు నడిపిస్తున్నా. తెలంగాణలో భారత రాష్ట్ర సమితి హయాంలో పదేళ్లలో దేశంలో ఎక్కడా లేని అభివృద్ధిని కేసీఆర్ చేశారు. హైదరాబాద్‌కు మల్టీ నేషనల్ కంపెనీలను కేటీఆర్ తీసుకొచ్చారు. తెలంగాణలో ప్రస్తుతం రియల్ ఎస్టేట్ పరిస్థితి బాగాలేదు. గతంలో ఏపీలో అమ్ముకుని హైదరాబాద్ వచ్చే వారు. ఇప్పుడు పరిస్థితి మొత్తం రివర్స్ అవుతోంది. తెలంగాణ వాళ్లు ఏపీలో ఆస్తులు కొని వ్యాపారాలు చేస్తున్నారు. మళ్లీ కేసీఆర్ అధికారంలోకి వస్తే పాతరోజులు వస్తాయని మల్లారెడ్డి అన్నారు.

# ఎపిలో పిడుగులతో కూడిన వర్షం

**రానున్న మూడ్రోజులు అప్రమత్తం**



**అమరావతి, సెప్టెంబర్9 (నినాదం) :** ఉపరితల ఆవర్తన ప్రభావం కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజులపాటు- పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయిన వాతావరణ శాఖ వెల్లడించింది. ఇవి ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వివరించింది. అల్లూరి, ఏలూరు, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో పలు చోట్ల ఈ వర్షాలు కురుస్తాయని తెలిపింది. మిగతా జిల్లాల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ స్పందించారు. పిడుగుపాటు-, భారీ వర్షాలు నేపథ్యంలో గురువారం నుంచి మత్స్యకారులు వేటకు వెళ్ల వద్దని సూచించారు. ఇక తీరం వెంబడి గంటకు 40 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీస్తాయని తెలిపారు. చెట్ల క్రింద, శిథిలావస్థలో ఉన్న భవనాలలో.. భారీ హోర్డింగ్స్ వద్ద నిలబడ వద్దని ప్రజలకు సూచించారు. భారీ వర్షాలు నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ ఎండీ ప్రకార్ జైన్ సూచించారు.

# ఉల్లి రైతులకు ఊరట.. రూ.10 కోట్లు మంజూరు..



**కర్నూలు, సెప్టెంబర్9 (నినాదం) :** కొద్ది రోజుల క్రితం కర్నూలు జిల్లాలో ఉల్లి రైతులు పంటను అమ్ముకోలేక తీవ్ర నష్టాలు చవిచూశారు. సరైన ధరలు లేక, కొనుగోలు చేసేందుకు వ్యాపారులు ముందుకు రాకపోవడంతో.. చాలా మంది రైతులు తమ పంటను మార్కెట్ యార్డులో వృథాగా వదిలివేసిన ఘటన ప్రభుత్వం దృష్టికి వెళ్లింది. దీంతో ప్రభుత్వం ఉల్లి రైతులను ఆదునేందుకు తక్షణ చర్యలు చేపట్టింది. తీవ్ర సంక్షోభం ఎదుర్కొంటున్న ఉల్లి రైతులకు ఉపశమనం కల్పించేందుకు సీఎం చంద్రబాబు నడుంబిగించారు. తక్షణమే కనీస మద్దతు ధర చెల్లించేలా చర్యలు చేపట్టాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సంక్షోభ సమయంలో ఉల్లి రైతులకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం రంగంలోకి దిగింది. కొద్ది రోజుల క్రితం కనీసం రూ.100కు అయినా కొనుగోలు చేయాలంటూ రైతులు వ్యాపారుల కాళ్లావేళ్లా పడి ప్రాధేయపడినప్పటికీ ఫలితం దక్కలేదు. ఇదే సమయంలో ప్రభుత్వం అర్లీ ఖరీఫ్ లో ఉల్లి పండించిన రైతులకు రూ.1200 మద్దతు ధర చెల్లించేందుకు ముందుకొచ్చింది. ఈ మేరకు రూ.10 కోట్ల నిధులను మంజూరు చేసింది. ఉల్లి కొనుగోళ్లను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీచేసింది.

# ఐదుగురు స్మగ్లర్ల అరెస్ట్



**కడప, సెప్టెంబర్9 (నినాదం) :** అన్నమయ్య జిల్లా రాజంపేట అటవీ పరిధిలో 9 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకుని, ఐదుగురు స్మగ్లరును టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. టాస్మ్ ఫోర్స్ హెడ్ ఎల్. సుబ్బారాయుడు,ఇతర అధికారుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగాటాస్క్ ఫోర్స్ టీమ్ టీమ్ రాజంపేట అటవీ పరిధిలోని ఎస్ఆర్ పాలెం ఫారెస్ట్ బీటులో కూంబింగ్ చేపట్టారు. రోళ్ళ మడుగు, తుమ్మల బైలు జంక్షన్ వద్ద కొంతమంది వ్యక్తులు ఎర్రచందనం దుంగలు మోసుకుని వెళుతూ కనిపించారు, వారిని సమీపించడంతో ఆ వ్యక్తులు పారిపోవడానికి ప్రయత్నించారు. దీంతో టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని వెంబడించి ఐదుగురిని పట్టుకున్నారు. వారి వద్ద 9 ఎర్రచందనం దుంగలు లభించాయి. ఆ దుంగలను స్వాధీనం చేసుకుని, పట్టుబడిన వ్యక్తులను విచారించగా వారు తమిళనాడు రాష్ట్రానికి చెందిన వారుగా గుర్తించారు. దుంగలతో సహా వారిని తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్‌కు తరలించారు. సీఐ సురేష్ కుమార్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## స్థానిక సమరంపై మీనమేషాలు !

సంపాదకీయం

రెండు తెలుగు రాష్ట్రాల్లో స్థానిక ఎన్నికలు జరగాల్సి ఉంది. తెలంగాణలో మాత్రం ఈ నెలాఖరులోగా నిర్వహించాలని హైకోర్టు ఆదేశించింది. బిసి రిజర్వేషన్ల పంచాయితీ తేలకపోవడంతో ప్రభుత్వం వెనకాముందూ ఊగిసలాడుతోంది. ఎపిలో మాత్రం ఇంకా ఎలాంటి అడుగు పడడం లేదు. ఇటీవల పులివెందుల,ఒంటిమిట్ట జడ్పీటిసి ఎన్నిక మాత్రం పెద్ద ఎత్తున జరిపించారు. నిజానికి గ్రామాలను బలోపేతం చేయాలంటే సర్పంచ్‌లే కీలకం. కానీ గ్రామాలను బలోపేం చేసే విశగా ప్రభుత్వాల కార్యాచరణుండడం లేదు. గ్రామాలను తమ గుప్పిట్లో పెట్టుకుని రాజధాని నుంచి పాలిస్తున్నారు. గ్రామాలు ఆర్థికంగా బలోపేతం కాకుండా ప్రభుత్వాల మీద ఆధారపడాల్సి వస్తోంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చి దాదాపు రెండేళ్లు కావస్తున్నది. సిఎం రేవంత్ నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మెల్లగా అడుగులు వేస్తున్నా.. అనేక జటిల సమస్యలకు పరిష్కారం చూపేదిశగా పాలన సాగాల్సి ఉంది. అనేక గ్రామీణ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు. ఇదే సమయంలో విపక్ష బిఆర్ఎస్ కేవలం విమర్శక పాత్రకే పరిమితం అయ్యింది. తమ పదేళ్ల పాలన వైఫల్యాలపై సమాధానం ఇవ్వడం లేదు. కాళేశ్వరం, ఇ కార్ రేసింగ్, ఫోన్ ట్యాపింగ్ కావచ్చు..అప్పులు కావచ్చు.. వ్యవస్థలను భ్రష్టు పట్టించడం కావచ్చు.. ధరణిపేరుతో దోపిడీ కావచ్చు...భూములను చెరపట్టడం కావచ్చు..ఇలా చెప్పుకుంటూ పోతే అనేకానేక సమస్యలపై నిత్యం వస్తున్న విమర్శలను పట్టించుకోకుండా అతితెలివితో ఎదురుదాడి విమర్శలకు దిగుతున్నారు. ఈ క్రమంలో తెలంగాణ మరో ఎన్నికల సమరానికి తెరలేవనుంది. స్థానిక సంస్థల ఎన్నికలు త్వరలోనే జరగనున్నాయి. సర్పంచ్, మండలాలు, జడ్పీల ఎన్నికలు జరగనున్నాయి. ఈ మేరకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. ఈ ఎన్నికలు కూడా అధికార కాంగ్రెస్‌కు, విపక్ష బిజెపి, బిఆర్ఎస్‌లకు కీలకం కానున్నాయి. కిందిస్థాయిలో పట్టు సాధించాలంటే ఈ ఎన్నికల్లో విజయం సాధించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అధికార కాంగ్రెస్ పాలనాతీరులో మార్పు రావాల్సి ఉంది. మూస పాలనకు, తాయిలాలకు దూరంగా ఉండాలి. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా కార్యక్రమాలు ఉండాలి. కొత్తగా రేషన్ కార్డులు ఇస్తోన్న ప్రభుత్వం..ఉన్న రేషన్ కార్డుల్లో నకిలీవెన్ని అన్న గుర్తింపు చేయడం లేదు. రేషన్ కార్డుల ఏరివేత తరవాతనే కొత్త రేషన్ కార్డులు చేపడితే బాగుండేది. అలాగే బియ్యం ధరలు మండిపోతున్న వేళ..కిలో రూపాయి బియ్యం పథకాన్ని సమీక్షించాలి. రూపాయికి కొత్తిమీర కూడా రాని ఈ రోజుల్లో ఇంకా ఈ పథకాలన్ని కొనసాగించడం సరికాదు. ఇకపోతే గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు పట్టుగొమ్మగా ఉన్న గ్రామలను అభివృద్ధి పరచి, సర్పంచ్‌లను బాధ్యులను చేసేలా కార్యక్రమాల రచన జరగడం లేదు. గ్రామస్థాయి నుంచి ప్రణాళిక సాగివుంటే గ్రామాలు బాగుపడి రాష్ట్రం, దేశం బగుపడేది. కానీ అలాంటి ఆలోచన కార్యరూపం దాల్చడం లేదు. గ్రామాలను బలోపేతం చేస్తే పట్టణాలకు వలసలు తగ్గుతాయి. పట్టణాలపై భారం పడదు. గ్రామాల్లో విద్య,వైద్యం, సాగు,తాగునీ టి సమస్యలపై ప్రధానంగా దృష్టి సారించాలి. అన్నీ సచివాలయం నుంచి సిఎంల పర్యవేక్షణలో జరగడం వల్ల గ్రామాలు వట్టిపోవడానికి కారణం అవుతున్నాయి. గ్రామస్థాయిలో ప్రణాళికలు రచించి అమలయ్యేలా కార్యాచరణ సాగేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ఆర్థికంగా పంచాయితీలు బలోపేతంగా లేకపోవడంతో పాటు,సర్పంచ్‌లు కూడా బాధ్యతా రహితంగా వ్యవహరించడంవల్ల ఇంతకాలం గ్రామాల్లో పక్కాగా ప్రణాళికలు జరగలేదు. కేంద్రం నేరుగా నిధులు ఇస్తోంది. అయినా వాటిని పక్కదారి పట్టించారు. వివిధ పథకాలతో సర్పంచ్‌లకు బాధ్యత లేకుండా చేస్తున్నపెత్తనాన్ని తగ్గించుకుని, స్థానిక సంస్థలకు రాజీవ్ హయాంలో ఇచ్చి సవరణల ప్రకారం అధికారాలను బదిలీ చేయాలి. సమాంతర వ్యవస్థలను ఏర్పాటు చేయడం సరికాదు. ఎపిలో వలంటీర్ల వ్యవస్థ ద్వారా గ్రామా సర్పంచ్ వ్యవస్థను గత జగన్ ప్రభుత్వం భ్రష్టు పట్టించింది. సర్పంచ్‌లకు బాధ్యతలు లేకుండా చేయడం సరికాదు. ఎపిలో ఆర్బీకెలతో పెత్తనం సాగించారు. ఎన్నికైన సర్పంచ్‌ల ను డమ్మీలుగా చేస్తూ..వారికి నిధులు కేటాయించ కుండా..వారిని పనిచేయనీయకుండా పెత్తనం చెలాయిం చడంతో గ్రామాలు సమగ్ర అభివృద్ధికి నోచుకోలేదు. గ్రామాలకు ఏమి అవసరమన్నది గుర్తించి నిధులు విడుదలచేసి, అమలు చేయించేలా కార్యాక్రమాలు సాగివుంటే ఆర్థికవ్యవస్థ ఎప్పుడో బలోపేతం అయ్యేది. గ్రామాల్లో సర్పంచ్‌లు పటిష్టంగా పనిచేయడంతో పాటు ప్రణాళికలు సిద్ధం చేసేలా అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలి. అప్పుడే ఆశించిన లక్ష్యం నెరవేరుతుంది. గ్రామాలను పటిష్ట పాలనా కేంద్రలుగా తీర్చి దిద్దాలి. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయి ఉద్యోగులను పనిచేసేలా చేయాలి. అలాగే పనులకు సంబంధించి గ్రామాల్లో తీర్మానం చేయించి అమలు చేయించాలి. సిఎం స్థాయిలో కేవలం పర్యవేక్షణ మాత్రమే ఉండాలి. కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగేలా అవసరమైతే ప్రణాళికలను అమలు చేయాలి. అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలి. గ్రామాలను యూనిట్‌గా కార్యక్రమాల రచన సాగాలి. ప్రతి పనికీ సర్పంచ్‌లను, గ్రామ వార్డు సభ్యులను బాధ్యులను చేయాలి. అప్పుడే ఏ పథకం అయినా ఆశించన ఫలితం సాధిస్తుంది. అలాగే ఎన్ని కార్యక్రమాలు చేపట్టినా పారిశుద్ధ్య కార్యక్రమాలు ముందుకు సాగడం లేదు. ప్రధానంగా పారిశుద్ధ్యం అన్నది పంచాయితీల సామాజిక బాధ్యతగా చేయాలి. స్వచ్ఛత అన్నది వ్యక్తిగతమైన శ్రద్ధకు సంబంధించి నదే అయినా ఇతర దేశాలతో పోలిస్తే భారత్‌లో ఇలాంటి శ్రద్ధ తక్కువనే చెప్పాలి. చెత్తను వీదుల్లో పడేయడం, కాలువల్లో పడేయడం ద్వారా గ్రామాల్లో పారిశుద్ధ్యంపై బాధ్యత లేకుండా పోయింది. చెత్త ఎత్తేయడం అధికారుల పని అన్న భావనలో ప్రజలు ఉన్నారు. పారిశుద్ధ్యం, పచ్చదనం, పర్యావరణపై గ్రామాల్లో పెద్ద ఎత్తున ప్రచారం సాగాలి. చైతన్యం చేయాలి. గ్రామస్థాయిలో పనులకు సర్పంచ్‌లను బాధ్యులను చేయడం ద్వారా మంచి ఫలితాలు సాధించవచ్చు. ఏ గ్రామానికి ఆగ్రామ సర్పంచ్‌ను బాధ్యుడిని చేస్తే సరిపోయేది. పారిశుద్యం, వీధులు శుభ్రంగా ఉంచుకోవడం, చెత్తాచెదారం ఎక్కడపడితే అక్కడ వేయడం, ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించడం తదితర అంశాలు సామాజిక బాధ్యత కావాలి. ఈ రకమైన చైతన్యం కోసం ఉద్యమించాల్సి ఉంది. పరిశుభ్రత లోపించిన కారణంగానే వ్యక్తిగతంగానే గాక పరిసరాల శుభ్రతా లోపించి అతిసారం, కలరా వంటి వ్యాధులు పెచ్చరిల్లుతున్నాయి. మురికివాడల వద్ద ఖాళీ ప్రదేశాలు, పొలం ప్రాంతాలు, గ్రామాల శివారు స్థలాలు, రైలు పట్టాల పరిసరాల్లో కాలకృత్యాలు హానికరంగా పరిణమిస్తున్నాయి. చాలా పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులకు ప్రతినెలా వేలాది రూపాయల వేతనాలుగా అందిస్తున్నారు. అయినా మార్పులు కానరావడం లేదు. ఓటుబ్యాంక్ రాజకీయాల కారణంగా ప్రజలు అచేతనంగా తయారయ్యారు. వారిని బాధ్యులను చేసేలా చర్యలు ఉండడం లేదు. సర్పంచ్‌లను, పంచాయితీల పాలకవర్గాలను విశ్వాసంలోకి తీసుకుని వారిని బాధ్యులను చేసినప్పుడే గ్రామాల రూపురేఖలు మారగలవు.

## బాసరలో శరన్నవరాత్రి ఉత్సవాలు

బాసర సరస్వతీ అమ్మవారి సన్నిధిలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలో సెప్టెంబర్22వ తేది నుంచి దసరా మహోత్సవాలను నిర్వహించాలని నిర్ణయించారు. అక్టోబర్ 3వ తేది వరకు జరిగే ఉత్సవాల ఏర్పాట్లపై ఆలయ అధికారులు ఇప్పటికే సమీక్ష నిర్వహించారు. భక్తులకు అవసరమైన వసతి సౌకర్యాలు గురించి చర్చించారు. అమ్మవారి ఆలయంతో పాటు ఉప ఆలయాలు, వివిధ మండపాలకు ప్రతి ఏడాది మాదిరిగానే విద్యుత్‌దీపాలతో అలంకరించాలని అందుకు సంబంధించి పనుల కోసం టెండర్లు పిలవాలని నిర్ణయించారు. అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు,అక్షరాభ్యాసాలకు లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ ఇవో తెలిపారు.



# రాష్ట్ర అవతరణ అనంతరం తెలంగాణ మౌలిక స్వరూపం

### వెనకబడ్డ ప్రాంతాలు- ప్రణాళికలు



భారతదేశంలో 29వ రాష్ట్రంగా ఏర్పడిన తెలంగాణ లో విభిన్న అంశాలు అభివృద్ధి, వెనుక బాటుతనం నిర్ణయించడానికి ముఖ్యంగా వ్యవసాయం పరిశ్రమలు మౌలిక వసతులు జనాభాను ఆయా రంగ అభివృద్ధి సూచికల ఆధారంగా లెక్కిస్తారు. సాంఘిక ఆర్థిక స్థితిగతులపై ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో మొట్ట మొదటగా వి వి రామబ్రహ్మం విశ్లేషణ చేశారు. రమణ శర్మ అనేవారు తెలంగాణలో తమ స్థాయి విశ్లేషణలు ప్రాంతీయ సమతుల్యం సాధించాలన్న వెనుకబాటు తనం తొలగిపోవాలన్న ప్రణాళికలతో పాటు రంగాలవారి సెక్టర్ ప్రణాళిక కూడా చాలా ముఖ్యమని చెప్పారు. వారి విశ్లేషణలో జిల్లాలోని వ్యత్యాసం ఉన్నదని విషాదపరచారు. తెలంగాణ రాష్ట్రం వివిధ రకాలైన వనరులు ఉన్నప్పటికీ ప్రణాళిక అభివృద్ధిలో వివిధ రకాలైన సమస్యలను ఎదుర్కొంటుంది. దీనికోసం ఒక ప్రాంతంలో వివిధ రకాల ప్రణాళికలు అభివృద్ధి బోర్డులను స్థాపించి ఆ ప్రాంతాన్ని "పర్స్పెక్టివ్ ప్లాన్" చిత్రానికి సంబంధించిన ప్రణాళికలు తయారు చేశారు. గత 60 సంవత్సరాల కాలంలో తెలంగాణలో ప్రాంతీయ అసమానతలు ఇంకా ఉన్నాయి. రెండు రాష్ట్రాల మధ్య అసమానతలు తొలగించడం ఆశించిన స్థాయిలో జరగలేదు. అందువల్ల మూడు ప్రాంతాల ఉనికి అసమానతలు చారిత్రక పరిణామాల వల్ల తెలంగాణ రాష్ట్రం ఏర్పడడానికి తోడ్పడ్డాయి.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏర్పడే నాటికే మూడు ప్రాంతాల మధ్య ఆర్థిక, సాంఘిక ,సాంస్కృతిక వ్యత్యాసాలు అధికంగా ఉండేవి. అలాగే తెలంగాణ రాష్ట్ర జిల్లాలలో ఉత్తర తెలంగాణ, దక్షిణ తెలంగాణ జిల్లాల మధ్య భారీ వ్యత్యాసం ఉంది. దక్షిణ తెలంగాణలోని హైదరాబాద్ రంగారెడ్డి జిల్లాలకు మిగతా జిల్లాలకు అభివృద్ధిలో పోలికలేదు. హైదరాబాద్ జిల్లా పూర్తిగా నగరికరణం చెంది రాష్ట్ర రాజధాని కావడం అభివృద్ధిలో ప్రథమ స్థానంలో ఉంది. దక్షిణ తెలంగాణలో హైదరాబాద్ ను కలిపినప్పటికీ ఆ ప్రాంతంలో అభివృద్ధి అంతగా కనిపించదు. హైదరాబాదులోని దక్షిణ తెలంగాణ అత్యంత వెనుకబడిన ప్రాంతంగా పేర్కొనవచ్చు. అసమానతలు అభివృద్ధి గురించి చెప్పాల్సి వస్తే తలసరి ఆదాయం ముఖ్యమైనది. రాష్ట్ర సగటు కంటే తలసరి ఆదాయంలో హైదరాబాద్ జిల్లా అగ్రస్థానంలో ఉంది .ఉత్తర తెలంగాణ అత్యల్ప స్థానంలో ఉంది. జిల్లాల వారీగా ఆదాయ వ్యయాలు చాలా వ్యత్యాసం కనిపిస్తుంది. మెదక్ జిల్లా వనరుల పరంగా వెనుకబడినప్పటికీ వెనుకబడిన జిల్లాగా రాయతీయులు ప్రకటించి పరిశ్రమలు నెలకొల్పడం మూలంగా హైదరాబాద్ తర్వాత అత్యధిక తలసరి ఆదాయం ఉన్న జిల్లాగా పేరుపొందింది. దక్షిణ తెలంగాణలోని మహబూబ్నగర్ రాష్ట్రంలో అత్యల్ప తలసరి ఆదాయం కలిగిన జిల్లాగా ఉంది. మెట్ట భూములు అధికంగా ఉండడం వర్షాధార పరిస్థితి జీవనోపాధి లేక కూలీల వలసలకు ముఖ్య కారణమయ్యాయి. మొదటి రెండు దశాబ్దాల్లో తలసరి ఆదాయంలో ప్రాంతీయ అసమానతలు పెరిగి చివరకు రెండు దశాబ్దాల్లో కొద్దిపాటి అభివృద్ధి వల్ల జిల్లాల మధ్యన అసమానతలు తగ్గు ముఖం పట్టాయి. ఆర్థిక మౌలిక వస్తుల పరంగా తెలంగాణలో అభివృద్ధి చెందిన ప్రాంతం 37.78 శాతం మాత్రమే. దక్షిణ తెలంగాణలో కొద్దిపాటి అభివృద్ధి ఉన్న ఉత్తర తెలంగాణలో మాత్రం అభివృద్ధి శాతం ఉత్తర తెలంగాణ ప్రాంతం వెనుకబాలు లో ఉంది. అయితే 2008 కాలంలో ఉత్తర తెలంగాణ సాంఘిక పరమైన మౌలిక వసతులతో బాగా అభివృద్ధి చెందింది. ఉత్తర తెలంగాణలో సగభాగం వర్షాధారంపై ఆధారపడి ఉంది. అందువల్ల నీటిపారుదల సౌకర్యం కల్పించి అభివృద్ధి పరచడం అనేవి ప్రభుత్వం యొక్క ముఖ్య కర్తవ్యం. వనరుల దృష్ట్యా ఉత్తర తెలంగాణ ఇతర ప్రాంతాల కంటే ముందుంది కానీ అభివృద్ధి పరంగా ఆసాధన క్రమంలో లేదు. ఈ ప్రాంతాన్ని వ్యవసాయ అభివృద్ధి కోసం ప్రత్యేక ప్రణాళిక రూపొందించవలసి వచ్చింది.వ్యవసాయ ఉత్పత్తులతో అసమానతలు నీటిపారుదల నేల సారాన్ని బట్టి వ్యవసాయ అభివృద్ధి అసమానతలు తెలుస్తాయి. జిల్లాల వారీగా చూసిన రంగారెడ్డి జిల్లా అత్యంత అభివృద్ధి చెందిన జిల్లా మహబూబ్నగర్ జిల్లా అత్యంత వెనుకబడిన జిల్లా పారిశ్రామిక రంగంలో అభివృద్ధి సాధించింది. రంగారెడ్డి మెదక్ జిల్లాలు అగ్రస్థానంలో ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా వ్యవసాయం బిడి పరిశ్రమ రంగాల్లో మంచి అభివృద్ధి సాధించింది. మొదటి 40 సంవత్సరాల కాలంలో అంత అభివృద్ధి సాధించకపోయిన ఈ మధ్యకాలంలో నల్గొండ కరీంనగర్ ఖమ్మం జిల్లాలో ప్రగతి బాటలో పయనిస్తున్నాయి. దీనికి మూల కారణం సరళీకృత ఆర్థిక విధానాలే. ఆ తర్వాత ప్రాంతీయంగా అభివృద్ధి అసమానతలు కొన్ని విషయాల పెరుగుదల వచ్చింది. దక్షిణ తెలంగాణలోని సరైన నీటి వసతి లేకపోవడం వ్యవసాయంపై ఆధారపడే జనాభా ను తగ్గిస్తూ భూమి ఉత్పాదకరం పెంచవలసిన పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ రంగాలను అభివృద్ధి చేసి భూమిపై జనాభా ఒత్తిడి తగ్గించవలసిన అవసరం ఎంతైనా ఉంది. వ్యవసాయం వెనుకబాటుతనానికి నీటిపారుదల లభ్యత ప్రధాన కారణం. ప్రాంతీయ అసమానతలు అభివృద్ధి అనేది నీటిపారుదల దెబ్బతపై ఆధారపడి ఉంటుంది. పంటల దిగుబడి పెరుగుదల లాభసాటి పంటలను పండించుటకు నీటిపారులు ముఖ్యమైనవి. ఉత్తర తెలంగాణలో అత్యధిక వర్షపాతం నీటి పారుదల లభ్యత వల్ల ప్రాజెక్టులు, చెరువులు అధిక సాగులో భూమి ఉంది. దక్షిణ తెలంగాణలో వర్షపాతం నీటిపారుదల తక్కువ అయినప్పటికీ కాలువల ద్వారా నీటిపారుదల నల్గొండ ఖమ్మం జిల్లాలో ఎక్కువగా ఉంది. అదిలాబాద్ జిల్లా భౌగోళికలంగా నీటినిలువ సామర్థ్యం లేకపోవడం 14% భూమి మాత్రమే నీటి వస్తువులు ఉన్నాయి. భూగర్భ జలాల పరిరక్షణ వల్ల వ్యవసాయం సాటిగా ఉంటుంది. కాలువల ద్వారా నీటిపారుదల అత్యంత సులభమైనవి మండలానికి ఒక యూనిట్ గా తీసుకొని వ్యవసాయ ప్రణాళికను తయారు చేయాలి. దక్షిణ తెలంగాణలో 65% వ్యవసాయం ఎక్కువగా వర్షాపాతంపై ఆధారపడుతుంది. వర్ష భావ పరిస్థితుల వల్ల వ్యవసాయం శ్రమతో కూడుకొని ఉంటుంది. ఇక్కడ వాణిజ్య పంటలు పండ్ల తోటలు ఎక్కువగా ఉన్నప్పటికీ వ్యవసాయదారుల నిర్లక్ష్యానికి గురవుతున్నారు. మౌలిక వసతులు లేకపోవడం సంక్షేమ శాఖల మధ్య సంబంధం లేకపోవడం వల్ల ఈ ప్రాంతం వ్యవసాయపరంగా వెనుకబాటుతనంలో ఉంది. ఉత్తర తెలంగాణలో అధిక వర్షపాతం ఉండడం వల్ల అక్కడి చెరువులు పూడిక తీసి నీటి నిలువ సామర్థ్యం పెంపొందింప చేసుకోవడానికి ప్రాధాన్యత ఇవ్వాలి. మిషన్ కాకతీయ పథకం ఇందుకు ఎంతగానో ఉపయోగపడుతుంది. అదేవిధంగా వ్యవసాయ తరంగంలో కూడా దృష్టి సారించి తగిన జీవన ఉపాధి అవకాశాలు కలిగేటట్టు చేయాలి. ఉపరితల నీటిపారుదల సౌకర్యాలు మెరుగుపరచాలి. భూగర్భ జలాల వాడకం తగ్గించడానికి వాటర్షెడ్ పథకాలు అమలు చేయాలి. నీటిని పొదుపుగా వాడే డ్రిప్ ఇరిగేషన్ ద్వారా నీరు తక్కువగా పండే పంటలకు ప్రోత్సహించాలి. బీడు భూములను సాగులోకి తేవడం వల్ల అనేకమందికి జీవనోపాధి లభిస్తుంది. ఈ క్రమంలోనే వెనుకబడిన జిల్లాలకు తగిన ప్రాధాన్యత ఇవ్వాలి. సరైన ప్రణాళికలు పథకాల వల్ల తెలంగాణలోని ఉత్తర తెలంగాణ దక్షిణ తెలంగాణ ప్రాంతాలు అభివృద్ధి చెందడమే కాకుండా ప్రాంతీయ అసమానతలు వ్యత్యాసాలు దూరం అవుతాయి.

-పందిరి శ్రీనివాసులు.
ఎంఏ ( జాగ్రఫీ). బిఈడి, ఎంసీజే (జర్నలిజం), పిజిడిసిజే (జర్నలిజం). (ఓయూ).



## 17న తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం

### ఏర్పాట్లను సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

హైదరాబాద్ :

ఈ నెల 17వ తేదీన నిర్వహించే తెలంగాణా ప్రజాపాలన దినోత్సవానికి విస్తృత ఏర్పాట్లు- చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజాపాలన దినోత్సవం ఏర్పాట్లపై మంగళవారం డా.బీ.ఆర్. అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవీ గుప్తా, డీజీపీ డా. జితేందర్, పరిశ్రమల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్, హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఇంటలిజెన్స్ అడిషనల్ డీజీ శివధర్ రెడ్డి, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, జీఏడీ కార్యదర్శి రఘునందన్ రావు తదితరులు హాజరయ్యారు. ఈ సమావేశంలో సి.ఎస్. రామకృష్ణారావు మాట్లాడుతూ, ఈనెల 17 తేదీన ఉదయం గన్‌పార్క్ లోని అమరవీరుల స్తూపం వద్ద రాష్ట్ర ముఖ్యమంత్రి నివాళులు అర్పిస్తారని, అనంతరం పబ్లిక్ గార్డెన్ లో జరిగే ప్రజాపాలన దినోత్సవంలో పాల్గొంటారని వివరించారు. గన్ `పార్క్ వద్ద జరిగే కార్యక్రమానికి జీ.హెచ్.ఎం.సి కమిషనర్ నోడల్ అధికారిగా ఉంటారని, గన్ `పార్క్ కు ఫ్లోరల్ డెకరేషన్ తో పాటు-, షామియానా తదితర ఏర్పాట్లు- చేపట్టాలని అన్నారు. ఈ సందర్భంగా నగరంలోని అని ప్రధాన కార్యాలయాలు, విగ్రహాలు, పర్యాటక ప్రదేశాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని అన్నారు. పబ్లిక్ గార్డెన్ లో నిర్వహించే సమావేశానికి తగు ఏర్పాట్లను చేపట్టాలని రోడ్లు భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాన్ని స్ఫూర్తిదాయకంగా జరిగేలా చూడాలని సి.ఎస్ అధికారులను ఆదేశించారు. నిరంతర విద్యుత్ సౌకర్యం కల్పించడంతో పాటు- తగు తాగునీరు, శానిటేషన్ ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు- చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి వీవీఐపీలతో పాటు- ప్రజాప్రతిధులందరికీ ఆహ్వాన పత్రికలను అందచేయాలని ఆదేశించారు. ఈ సమావేశానికి ఫైర్ సర్వీసుల డీజీ నాగిరెడ్డి, మున్సిపల్ శాఖ కార్యదర్శి ఇలంబర్తి, ప్రోటోకాల్ శాఖ డైరెక్టర్ శివ లింగయ్య, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, ఎస్.పి.డీసీ.ఎల్ ఎండి ముషారఫ్, జలమండలి ఎండి అశోక్ రెడ్డి తదితర అధికారులు హాజరయ్యారు.




# నేపాల్‌లో రాజకీయ సంక్షోభం

### వరుసగా మంత్రుల రాజీనామాలు
### ఇప్పటికే ముగ్గురు మంత్రుల రాజీనామా
### దేశం విడిచేందుకు ప్రధాని ఓలి సిద్ధమైనట్లు వార్తలు

ఖాట్మాండు, నినాదం:

బంగ్లాదేశ్ తరవాత ఇప్పుడు నేపాల్ రాజకీయ సంక్షోభంలో చిక్కుకుంది. ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో తాజాగా కీలక పరిణామం చోటు- చేసుకుంది. నేపాల్‌లో రాజకీయ సంక్షోభం తలెత్తినట్లు తెలుస్తోంది. హిమాలయ దేశం నేపాల్‌లో సామాజిక మాధ్యమాలపై ప్రభుత్వం నిషేధం విధించడాన్ని నిరసిస్తూ ఆ దేశ యువత చేపట్టిన నిరసన హింసాత్మకంగా మారింది. వేలాది మంది జనరేషన్ జెడ్ ఆందోళనకారులు సోమవారం దేశ రాజధాని కాత్మాండులో చేపట్టిన ఉద్యమం రణరంగాన్ని తలపించింది. ఈ నిరసనల్లో 20 మంది ప్రాణాలు కోల్పోయారు. 300 మందికిపైగా గాయపడ్డారు. యువత హింసాత్మక నిరసనల నేపథ్యంలో సామాజిక మాధ్యమాల నిషేధంపై నేపాల్ ప్రభుత్వం వెనక్కి తగ్గింది. ఫేస్‌బుక్, ట్విటర్, వాట్సాప్‌తోసహా 26 సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లను నిషేధింస్తూ ఈ నెల 4న తీసుకున్న నిర్ణయాన్ని ఉపసంహరించుకున్నట్లు ప్రకటించింది. అయినప్పటికీ నిరసనలు చల్లారట్లేదు. మరోవైపు రాజధాని సహా పలు ప్రధాన నగరాల్లో సైన్యం మోహరించింది. ఆ దేశ ప్రధాని కేపీ ఓలి రాజకీయ సంక్షోభంలో ఇరుక్కున్నారు. ఇప్పటికే పలువురు కేబినెట్ మంత్రులు రాజీనామా చేశారు. హోంమంత్రి రమేష్ లేఖక్ అధికారికంగా తన పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. కేబినెట్ సమావేశంలో లేఖక్ తన రాజీనామాను ప్రధాని ఓలికి సమర్పించారు. ఆ తర్వాత వ్యవసాయ శాఖ మంత్రి రామ్‌నాథ్ అధికారి, ఆరోగ్య శాఖ మంత్రి ప్రదీప్ పౌడేల్ కూడా తమ పదవులకు రాజీనామా చేశారు. దీంతో నేపాల్‌లో రాజకీయ సంక్షోభం నెలకొనే పరిస్థితి తలెత్తింది. తాజా పరిస్థితుల నేపథ్యంలో నేపాల్ ప్రధాని కేపీ ఓలి దేశం విడిచి పారిపోయేందుకు సిద్ధమైనట్లు- వార్తలు వస్తున్నాయి. ఆయన దుబాయ్ కి వెళ్లేందుకు రెడీ అవుతున్నట్లు- సమాచారం. హిమాలయ ఎయిర్‌లైన్స్ అనే ప్రైవేట్ విమానయాన సంస్థకు చెందిన □`లఫైట్‌లో ఆయన దుబాయ్ వెళ్లేందుకు సిద్ధమైనట్లు- తెలిసింది. ఆయన ఇప్పటికే ఉప ప్రధాన మంత్రికి తాత్కాలిక బాధ్యతలు కూడా అప్పగించినట్లు- మీడియా కథనాలు వెల్లడిస్తున్నాయి. అయితే, ఓలి వైద్య చికిత్స నిమిత్తం దుబాయ్ వెళ్తున్నట్లు- ఆయన సన్నిహిత వర్గాలు తెలిపాయి. సెప్టెంబర్ 4వ తేదీన నేపాల్ ప్రభుత్వం సోషల్‌మీడయాపై నిషేధం విధించింది. ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా సోషల్ మీడియా మద్దతుదారులు ఆందోళనలకు పిలుపునిచ్చారు. వారి పిలుపుమేరకు యువత సోమవారం భారీ ఎత్తున నిరసనలు నిర్వహించారు. ఆ దేశాధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాని నివాసాలను చుట్టుముట్టారు. దీంతో పోలీసులు కాల్పులు జరపడంతో 19 మంది మృతి చెందారు. అయినప్పటికీ.. నేపాల్ ప్రభుత్వ చర్యలకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి. రెండోరోజు మంగళవారం కూడా పెద్దఎత్తున యువత వీధుల్లోకి వచ్చి నిరసనలు తెలిపారు.



ఉదయం 8.30 గంటల నుంచే పార్లమెంటు- వెలుపల రోడ్లని ఆందోళనకారులు నిర్బంధించారు. కలంకి వంటి ప్రాంతాలతోపాటు- మరికొన్ని ప్రాంతాల్లో కూడా ఆందోళనకారులు రోడ్లను నిర్బంధించారు. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో భారత ప్రభుత్వం మంగళవారం నేపాల్‌లోని భారత పౌరులకు కీలక సూచన జారీ చేసింది. భారత విదేశాంగ శాఖ అధికారిక ప్రకటనలో నేపాల్‌లోని పరిస్థితిని గమనిస్తున్నామని తెలిపింది. ఈ క్రమంలో అక్కడ ఉన్న భారతీయులు అప్రమత్తంగా ఉండాలని, ప్రభుత్వ సూచనలు, నిబంధనలను పాటించాలని తెలిపింది. ఇలాంటి సమయంలో ప్రతి ఒక్కరు సహనంతో వ్యవహరించి, సమస్యలను శాంతియుతంగా, చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని ఆశిస్తున్నామని వెల్లడిరచింది. దీంతోపాటు మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ఆశిస్తున్నట్లు- వెల్లడిరచింది. అత్యవసర ప్రయాణాలు తప్పించి, నిరసనలు జరిగే ప్రాంతాలకు దూరంగా ఉండాలని కోరింది. శాంతియుత వాతావరణం తిరిగి నెలకొనేంతవరకూ జాగ్రత్తలు తీసుకోవాలని విదేశాంగ శాఖ కోరింది. నేపాల్‌లో ఉన్న భారతీయ పౌరుల భద్రతే ప్రధానం అన్న నమ్మకంతో ఈ అడ్వైజరీని జారీ చేసింది. మొదట్లో ఈ ప్రదర్శనలు శాంతియుతంగానే జరిగాయి. కానీ, కొందరు ఆందోళనకారులు పోలీసు బ్యారికేడ్‌లను దాటి నిషేధిత పార్లమెంట్ ప్రాంతాల్లోకి వెళ్లారు. అక్కడ కొంతమంది నీటి బాటిళ్లు, చెట్ల కొమ్మలు పోలీసుల మీదకు విసిరారు. దాంతో పోలీసులు టియర్ గ్యాస్, రబ్బర్ బుల్లెట్లతో స్పందించారు. ఒక దశలో పోలీసులు తట్టుకోలేక పార్లమెంట్ కాంపౌండ్‌లోకి వెనక్కి వెళ్లిపోయారు. ఈ గొడవలో 19 మంది చనిపోయారు. దీంతో ప్రభుత్వం పార్లమెంట్, ముఖ్య కార్యాలయాలు, రాష్ట్రపతి భవనం చుట్టూ కర్ఫ్యూ విధించింది.



# మహా మనిషి.. కాళోజీ



## హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో... ఘనంగా కాళోజి 111వ జయంతి ఉత్సవాలు

ఏ భాష నీది!? ఏమి
వేషమురా!..
ఈ భాష, ఈ
వేషమెవరి కోసమురా?
ఆంగ్లమందున మాటలనగానే..
ఇంత కుల్కెదవెందుకురా!?
తెలుగువాడివై..
తెలుగు రాదనుచు.
సిగ్గు లేక ఇంక
చెప్పుటెందుకురా..
అన్యభాషలు నేర్చి
ఆంధ్రంబు రాదంచు
సకిలించు ఆంధ్రుడా..
చావవెందుకురా..!'



హైదరాబాద్, (నినాదం):ప్రశ్నించడమే కవిత్వ ప్రధాన లక్ష్యమని కాళోజీ నారాయణరావు కవిత్వానికి నిర్వ చనం చెప్పి ప్రజానీకాన్ని మేల్కొల్పిన వైతాళికుడని హైదరాబాద్ విశ్వవిద్యాలయ తెలుగు శాఖ అధ్యక్షులు ఆచార్య పిల్లలమర్రి రాములు అభివర్ణించారు.. పద్మవిభూషణ కాళోజీ నారాయణరావు గారి 111వ జయంతి సందర్భంగా తెలంగాణా భాషా దినోత్సవాన్ని హైదరాబాద్ విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఆచార్య పిల్లలమర్రి రాములు అధ్యక్ష ఉపన్యాసమి స్తూ సమాజంలో ఎప్పుడూ ఆధిపత్యాన్ని ప్రశ్నిం చాడని, సమస్యలను పరిష్కరిం చడానికి తాను బాధ్యతతో కవిత్వాన్ని వెలువరించాడని సోదా హరణంగా వివరించారు.. కాళోజీ వ్యక్తి త్వం, ధిక్కారస్వరం నేటి విద్యార్థులు అందరూ అలవ ర్చుకోవాల్సిన ఉత్తమ గుణమని కీలకోపన్యాసం చేసిన ఆచార్య వి. త్రివేణి విద్యార్థులను ఉద్దేశించి తెలిపారు. బడి పలుకుల భాష గాక పలుకుబడుల భాషను సమాజమంతా ఉపయోగించా లని, తెలంగాణ మాండలికం కాదు తెలంగాణ భాష అనే అభిప్రాయాన్ని కాళోజీ పదేపదే వ్యక్తీకరిం చేవారని ఆచార్య భూక్య తిరుపతి అభివర్ణించారు.. డాక్టర్ డి. విజయ్ కుమారి స్వాగత వచనాలు పలికిన ఈ సభలో డాక్టర్ బాశెట్టి లత వందన సమర్పణ చేశారు. కార్యక్రమంలో తెలుగు శాఖ పూర్వాధ్యక్షులు ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు, ఆచార్య గోనా నాయక్, ఆచార్య పమ్మి పవన్ కుమార్, ఆచార్య పి. వారిజారాణి, డాక్టర్ పి విజయ్ కుమార్, ఇతర శాఖల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కాళోజీ చిత్రపటాన్ని పుష్పాలంకృతం చేశారు.. వారి సాహితీ కృషి, సమాజానికి అందించిన చైతన్యం అందరికీ స్ఫూర్తిదాయకమని వక్తలందరూ కొనియాడారు..




## మెంతాకు చక్రాల రొట్టె

కావలసిన పదార్థాలు
మెంతికూర: కప్పు
గోధుమ పిండి: కప్పు
జీలకర్ర, ధనియాల పొడి: స్పూను
కారం: అరస్పూను
నూనె: రెండు స్పూన్లు
ఉప్పు: తగినంత

తయారీ విధానం... మెంతి ఆకును బాగా కడిగి సన్నగా తరిగి పక్కకు పెట్టుకోవాలి. గోధుమ పిండిలో కాస్త ఉప్పు వేసి కొద్దిగా నూనె కూడా జోడించి పిండి కలుపుకొని పెద్ద రొట్టెలాగా పల్చగా ఒత్తుకోవాలి. దాని మీద మళ్లీ నూనె లేదా ఇష్టముంటే నెయ్యి రాసుకోవాలి. ఇప్పుడు రొట్టె మీద జీలకర్ర-ధనియాల పొడి, ఉప్పు, కారం, ఇందాక తరిగి పెట్టుకున్న మెంతి ఆకులను రొట్టె అంతా విస్తరించేలా సమంగా చల్లాలి. చేత్తో కాస్త అదిమి, రొట్టెను గుండ్రంగా గొట్టంలాగా మలచాలి. ఇప్పుడు దాన్ని రెండంగుళాల ముక్కలుగా కత్తిరించుకోవాలి. వాటన్నింటినీ మళ్లీ గుండ్రంగా చిన్న చిన్న రొట్టెల్లా ఒత్తుకొని, పెనం మీద కాల్చుకుంటే పొరలు పొరలుగా ఉండే మెంతి ఆకు చక్రాల రొట్టె సిద్ధమైనట్టే! దీన్ని పైన్ ఆపిల్ పచ్చడితో తింటే రుచి అదిరిపోతుంది. ఇందుకోసం పైనాపిల్‌ను సన్నని ముక్కలుగా తరుగుకొని, ఇంగువ పోపు పెట్టుకోవాలి. మగ్గాక కాస్త చింతపండు రసం, బెల్లంముక్క, రవ్వంత సాంబార్ పొడి కలిపి మగ్గనిస్తే రొట్టెలతో తినేందుకు బాగుంటుంది.



# డీఎన్‌ఏను మార్చేసే గోళ్ల రంగు!



గోరు చుట్టుపై రోకలి పోటు సామెత వినే ఉంటారు. అలాంటిదేనట గోళ్లకు వేసే నెయిల్ పాలిష్. గోళ్లరంగుతో ప్రమాదకరమైన ముప్పును కొని తెచ్చుకోవద్దని ఐరోపా దేశాలు ప్రజలకు సూచిస్తున్నాయి. అంతేకాదు హానికారక నెయిల్ పాలిష్‌లను నిషేధించాయి కూడా! ఈ నెల నుంచే ఐరోపాలోని అన్ని దేశాల్లో ట్రైఫినైల్ ఫాస్ఫిన్ ఆక్సైడ్ (టీపీవో) ఉపయోగించి తయారు చేసిన నెయిల్ పాలిష్‌లను వాడొద్దని ప్రజలకు సూచిస్తూ, నిషేధించింది. టీపీవో రసాయనం వల్ల నెయిల్ పాలిష్ మరింత కాంతివంతంగా మెరిసిపోతుంది. ఇది వేసుకున్నప్పుడు గోళ్లు మరింత ముచ్చటగా కనిపిస్తాయి. ఈ కెమికల్ ప్రాణాంతకమైందని ఇటీవల గుర్తించడమే ఈ నిషేధానికి కారణం. కణంలోని డీఎన్‌ఏలో శాశ్వతమైన మార్పులకు కారకంగా (మ్యూటాజెనిక్‌గా) ఈ టీపీవో పనిచేస్తుందని గుర్తించారట శాస్త్రవేత్తలు. డీఎన్ఏ, కణం, అవయవాల్లో మార్పులకు కారణమయ్యే టీపీవోను కార్సినోజెనిక్ (క్యాన్సర్ కారకం)గా నిర్ధారించారు. ఇలాంటి నెయిల్ పాలిష్ వేసుకోవడం వల్ల క్యాన్సర్ ఒక్కటే కాదు, సంతాన సమస్యలు, చర్మ రోగాలు వస్తాయని గుర్తించారు. టీపీవో ఉన్న ఇతర సౌందర్య సాధనాలకు కూడా ఈ నిషేధం వర్తిస్తుందని యురోపియన్ దేశాలు తేల్చాయి. సెలూన్లు, బ్యూటీపార్లర్లు, కాస్మెటిక్ తయారీదారులు అత్యంత ప్రమాదకరమైన టీపీవో రసాయనానికి బదులుగా బెంజోయల్ పెరాక్సైడ్ (బీపీవో) లేదా తక్కువ ప్రమాదకరమైన రసాయనాలను ఉపయోగించాలని సూచిస్తున్నాయి. ఇది ఐరోపా ప్రజలకే వర్తించే చట్టమే అయినప్పటికీ ప్రపంచంలోని ప్రజలందరూ గుర్తించాల్సిన హెచ్చరిక, ఆరోగ్య సూచన. అందం కన్నా అందమైన జీవితమే ముఖ్యం అనుకుని జెల్ నెయిల్ పాలిష్ కొనేటప్పుడు అందులోని రసాయనాలను శ్రద్ధగా చదివి కొనాలని నిపుణుల మాట.

# కొబ్బరి నీళ్లు ప్రమాదమే!


ప్రపంచవ్యాప్తంగా ఆరోగ్యకరమైన పానీయంగా ప్రజాదారణ పొందిన కొబ్బరి నీళ్లు మనకు ఎన్నో రకాలుగా మేలు చేస్తాయని తెలిసిందే! కానీ, కొన్నిసార్లు అవే కొబ్బరినీళ్లు కీడునూ తలపెడతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. 2021లో డెన్మార్క్‌కు చెందిన 69 ఏళ్ల వ్యక్తి.. పైకి తాజాగా కనిపించే కొబ్బరి నీళ్లు తాగాడు. అప్పటిదాకా ఆరోగ్యకరంగా కనిపించిన వ్యక్తి కొద్ది సమయంలోనే తీవ్రమైన అనారోగ్యానికి గురయ్యాడట. తాను తాగిన కొబ్బరి నీళ్లలో 3-నైట్రోప్రొపియోనిక్ యాసిడ్ అనే ప్రాణాంతక టాక్సిన్ ఉత్పత్తై కొద్ది గంటల్లోనే అతనికి వికారం, వాంతులతో పాటు శరీరమంతా చెమటలు పట్టడం మొదలయ్యాయి. మల్టీ ఆర్గాన్స్ పాడైపోయి చివరకు ఆ వ్యక్తి ప్రాణాలే కోల్పోయాడు. కొబ్బరి నీళ్లలో ఎలక్ట్రోలైట్, విటమిన్లు, ఖనిజాలు సమృద్ధిగా ఉంటాయి. అయితే, అన్ని కొబ్బరి బోండాలూ సురక్షితం కాదన్న విషయం గుర్తించాలి. వెచ్చదనం, తేమతో కూడిన పరిస్థితుల్లో కొబ్బరిబొండాలను నిల్వ చేసినప్పుడు టెంకపై ఉండే చిన్న పగుళ్లద్వారా శిలీంద్రాలు కాయలోకి చొచ్చుకుపోతాయట. అయితే, పైకి మాత్రం ఆ బోండం తాజాగానే కనిపిస్తుంటుంది. లోపల మాత్రం విషపదార్థాలు ఉత్పత్తవుతాయి. ఇలాంటి బోండాల్లోని నీళ్లు నాడీ వ్యవస్థ, మెదడు, ముఖ్య అవయవాలను తీవ్రంగా దెబ్బతీస్తాయని పరిశోధకులు చెబుతున్నారు.



## ప్లాస్టిక్ దాడి తప్పించుకుందాం!

మీరు రోజూ ప్లాస్టిక్ తింటున్నారా? అదేంది.. మేమెందుకు తింటాం అంటా రా? అయితే ఈ కింది వస్తువులు మీ వంటింట్లో ఉన్నాయంటే, మీరు కచ్చితంగా ప్లాస్టిక్ తింటున్నట్లే. మరి ఇప్పటికైనా అవేంటో తెలుసుకుని, వాటికి దూరంగా ఉండటం మంచిది. చాలామంది తమకు తెలియకుం డానే రోజువారీగా వంటగదుల్లో ఎన్నో ప్లాస్టిక్ పాత్రలు ఉపయోగిస్తున్నారు. స్పాటులా, టాంగ్స్, లాడల్స్ పేర్లతో రకరకాల ప్లాస్టిక్ చెంచాలతో వంటలు చేస్తున్నారు. కానీ ఇవన్నీ ఆరోగ్యానికి హానికరం. ముఖ్యంగా నల్లటి ప్లాస్టిక్ పాత్రలు మరింత హాని చేస్తాయంటున్నారు నిపుణులు. వీటిని ఎలక్ట్రానిక్ వేస్ట్ నుంచి తయారు చేస్తారట. వంట చేసేటప్పుడు వీటిని వినియోగిస్తే విషపూరితమైన మైక్రోప్లాస్టిక్స్ విడుదలవు తాయి. దానివల్ల హార్మోన్ల అసమానతలు ఏర్పడతాయి. అలాగే క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా ఉంటుంది. వీటికి ప్రత్యామ్నాయంగా చెక్క, స్టీల్ లేదా నాణ్యమైన సిలికాన్ చెంచాలు వాడొచ్చు. కొన్నేళ్లుగా కత్తిపీట వాడకం పూర్తిగా తగ్గిపోయింది. ఎక్కువమంది ప్లాస్టిక్ కట్టింగ్ బోర్డులను తీసుకొచ్చి, వాటిపైనే కూరగాయలు, పండ్లు కోస్తున్నారు.

# మార్కెట్



## లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

*సెన్సెక్స్ 314 పాయింట్లు జంప్..!*

దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం లాభాల్లో ముగిశాయి. 30 షేర్ల బీఎస్ఈ సెన్సెక్స్ 314 పాయింట్లు పెరగ్గా.. నిఫ్టీ 95పా యింట్లకుపైగా పెరిగాయి. ఐటీ స్టాక్స్ రాణించడంతో పాటు ఈ నెల చివరలో యూఎస్ ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేట్లు తగ్గించనుందనే అంచనాల మధ్య ర్యాలీ కొనసాగింది. సెన్సెక్స్ 81వేల పాయింట్ల ఎగువన ముగిసింది. క్రితం సెషన్‌తో పోలిస్తే సెన్సెక్స్ 81,129. 69 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,9 27.97 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యధికంగా 81,1 81.37 పాయింట్లకు పెరిగింది. చివరకు 314.02 పాయింట్ల లాభంతో 81,101.32 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 0.39 శాతం పెరిగి 24,868.60 పాయింట్ల వద్ద ముగిసింది. వరుసగా ఐదోరోజు మార్కెట్లు లాభపడ్డాయి. భారత్‌లో ప్రముఖ ఐటీ సేవల సంస్థ అయిన ఇన్ఫోసిస్ సెప్టెంబర్ 11న ఈక్విటీ షేర్లను తిరిగి కొనుగోలు చేసే ప్రతిపాదనను బోర్డు పరిశీలిస్తుందని చెప్పడంతో 5.03 శాతం లాభపడింది. టెక్ మహీంద్రా, అదానీ పోర్ట్స్, హెచ్‌సీఎల్ టెక్, టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్, బజాజ్ ఫిన్‌సర్వ్ లాభాలను ఆర్జించాయి. ట్రెంట్, ఎటర్నల్, అల్ట్రాటెక్ సిమెంట్, ఎన్‌టీపీసీ నష్టాల్లో ముగిశాయి.

## పండగలకు కారు చౌక బేరం

జీఎస్‌టీ రేట్ల కోతతో, ధరలు తగ్గింపు రూపంలో కొనుగోలుదార్లకు ఉత్సాహం వస్తోంది. సరిగ్గా దసరా ఉత్సవాలు ప్రారంభమయ్యే ఈనెల 22 నుంచే తగ్గింపు ధరలు అమలవుతాయని కంపెనీలు ప్రకటిస్తున్నాయి. కారు కొనాలనుకునేవారి ఆశలకు మరింత ఉత్సాహాన్నిచ్చేలా ధరలు దిగివస్తున్నాయి. తాజాగా తగ్గింపు ప్రకటించిన కంపెనీల్లో కియా, ఎంజీ మోటార్, నిస్సాన్, ఆడి ఉన్నా యి. ఇది వరకే టాటా మోటార్స్, హ్యుందాయ్, రెనో, మహీంద్రాలు తగ్గింపును ప్రకటించిన సంగతి తెలిసిందే. విలాస వంత కార్లు: ఆడి ఇండియా తన క్యూ3పై రూ.3.07 లక్షలు మొద లుకుని, క్యూ8పై రూ.8 లక్షల వరకు ధర తగ్గించింది. మెర్సిడెస్ బెంజ్ తన మోడళ్లపై రూ.2.6 లక్షల నుంచి రూ.11 లక్షల వరకు, బీఎమ్‌డబ్ల్యూ రూ.8.9 లక్షల వరకు తన మోడళ్ల ధరలను సవరించాయి. లెక్సస్ తన 6 మోడళ్లపై రూ.1.47 లక్షలు - రూ.20.8 లక్షల వరకు తగ్గింపు ప్రకటించింది. రేట్ల కోత ప్రయోజ నాన్ని ఈనెల 22 నుంచి వినియోగదార్లకు బదిలీ చేస్తామని టీవీఎస్ ప్రకటించింది.

# చరిత్ర సృష్టించిన బంగారం

### తొలిసారిగా తులానికి రూ.1.10లక్షలకు..!


బంగారం ధరలు బెంబేలెత్తిస్తున్నాయి. ఇటీవల వరుసగా గతంలో ఎన్నడూ లేనివి ధంగా ధరలు పెరుగుతున్నాయి. మరోసారి ధర భారీగా పెరిగి సరికొత్త గరిష్ఠానికి చేరింది. దేశీయ ఫ్యూచర్ మార్కెట్‌లో బంగారం రూ.458 పెరిగి తొలిసారిగా తులానికి రూ.1,10,047 పెరిగి చరిత్ర సృష్టించింది. అంతర్జాతీయ మార్కెట్లలో ధరలు పెరగడం, యూఎస్ డాలర్ బలహీనపడడం కారణంగా పసిడికి డిమాండ్ పెరిగింది. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో డిసెంబర్ డెలివరీకి సంబంధించిన గోల్డ్ ఫ్యూచర్స్ రూ.458 (0.41శాతం) పెరిగి తులానికి రూ.1,10,047కి చేరుకుంది. అక్టోబర్ డెలివరీకి సంబంధించి 0.44శాతం పెరిగి తులానికి రూ.1,09,000 రికార్డు స్థాయికి చేరుకుంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బంగారం ధర పెరిగి కొత్త శిఖరాలను చేరాయి. యూఎస్ మార్కెట్ కామెక్స్‌లో డిసెంబర్ డెలివరీకి సంబంధించి గోల్డ్ ఔన్స్‌కు 3,694.75 డాలర్లకు చేరింది. ఇప్పటికీ వరకు ఇదే అత్యధికం. రిలయన్స్ సెక్యూరిటీస్ సీనియర్ రీసెర్చ్ అనలిస్ట్ జిగర్ త్రివేది మాట్లాడుతూ.. యూఎస్ డాలర్ బలహీనంగా ఉండడమే కారణమన్నారు. ఈ ఏడాది వడ్డీ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనాలు న్నాయి. వడ్డీ రేట్ల తగ్గింపు కారణంగా బంగారం డిమాండ్ పెరుగుతుందని తెలిపారు. ఎందుకంటే బంగారం పెట్టుబడిదారులకు పసిడి మరింత ఆకర్షణీయంగా ఉంటుందని.. డాలర్ బలహీనపడడంతో బంగారానికి డిమాండ్ వస్తుంది. డాలర్ బలహీనపడిన సమయంలో ఇతర కరెన్సీల్లో బంగారం కొనడం చౌకగా ఉంటుందని,



అంతర్జాతీయంగా డిమాండ్ పెంచడంతో పాటు ధరలు పెరుగుతాయని మార్కెట్ వర్గాలు తెలిపాయి. వేగంగా పెరుగుతున్న ధరలు పెరుగుతుండడంతో పెట్టుబడిదారులు సైతం ఉత్సాహంగా ఉన్నారని మార్కెట్ నిపుణులు తెలిపారు. ముఖ్యంగా ఆర్థిక అనిశ్చితి పరిస్థితుల్లో బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడిగా భావిస్తారని పేర్కొంటున్నారు. రాబోయే రోజుల్లో బంగారం ధర పెరిగే అవకాశం ఉందని.. ఈ క్రమంలో దేశీయ మార్కెట్లో బంగారు ఆభరణాల ధరలు పైతం పెరిగే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. రాబోయే పండుగలు, పెళ్లిళ్ల సీజన్‌లో భారీగా బంగారం కొనుగోలు చేసే అవకాశం ఉంది. వారిపై ధరల పెరుగుదల వారిపై భారీగా ప్రభావం చూపే అవకాశం ఉంది.

# పాత స్టాక్‌కూ కొత్త ధర

వస్తు, సేవలు పన్ను రేట్లకు సంబంధించి అటు వినియోగదారులకు, ఇటు కంపెనీలకు ఊరటనిస్తూ కేంద్రం కీలక నిర్ణయం తీసుకుంది. పాత స్టాక్‌కూ గరిష్ఠ రిటైల్ ధరను సవరించే అవకాశం కల్పించింది. దీంతో కొత్త స్టాక్ వచ్చేంత వరకూ వేచి చూడాల్సిన అవసరం లేకుండా.. పాత స్టాక్ ధరలు కూడా తగ్గనున్నాయి. దీనివల్ల ముఖ్యంగా వినియోగదారులకు ప్రయోజనం చేకూరనుంది. జీఎస్టీ శ్లాబులకు సంబంధించి ఇటీవల జీఎస్టీ కౌన్సిల్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఇకపై 5, 18 శాతం శ్లాబ్‌లు మాత్రమే ఉండనున్నాయి. దీంతో నిత్యం వినియోగించే వస్తువులు ఈ రెండు శ్లాబుల పరిధిలోనే ఉండనున్నాయి. సెప్టెంబర్ 22 నుంచి మార్పులు అమల్లోకి రానున్నాయి. అయితే, ఇప్పటికే పెద్దఎత్తున స్టాక్ మార్కెట్‌లోకి వెళ్లిపోయిన నేపథ్యంలో జీఎస్టీ రేట్ల సవరణ వల్ల కలిగే ప్రయోజనం వినియోగదారులకు చేరడానికి ఇంకాస్త సమయం పడుతుంది. ఈ నేపథ్యంలో అమ్ముడు కాని స్టాక్‌కూ సవరించిన ఎమ్మార్పీని నిర్ణయించుకోవచ్చంటూ తయారీదారులు, ప్యాకర్స్, దిగుమతిదారులకు కేంద్రం అవకాశం కల్పించింది. సవరించిన ఎమ్మార్పీని స్టాంపింగ్, స్టిక్కర్ లేదా ఆన్‌లైన్ ప్రింటింగ్ ద్వారా మార్చుకోవచ్చని కేంద్ర వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆదేశించింది. పాత ఎమ్మార్పీని కొనసాగించాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. పన్ను తగ్గింపు/పెంపునకు అనుగుణంగా సవరించిన ధర ఉండాలని పేర్కొంది. ఈ మేరకు పత్రికా ప్రకటన ఇవ్వాలని తయారీదారులు, ప్యాకర్లకు సూచించింది. స్టాక్ పూర్తయ్యేంత వరకు లేదా డిసెంబర్ 31 వరకు ఈ ఆదేశాలు వర్తిస్తాయని ప్రభుత్వం స్పష్టంచేసింది. మరోవైపు కొన్ని కంపెనీలు వస్తువు ధరను తగ్గించకుండా బరువుల్లో మార్పులు చేస్తుంటాయి. ఎక్కువగా రూ.10, 20 ప్రైస్ ట్యాగ్ ఉన్న ఉత్పత్తుల విషయంలో ఇలా వ్యవహరిస్తుంటాయి.



# భారత్‌లో 'స్టార్‌గేట్'

### దిగ్గజ డేటా సంస్థలతో ఓపెన్ ఏఐ చర్చలు..!




అమెరికాకు చెందిన కృత్రిమ మేధ సంస్థ ఓపెన్ ఏఐ భారత్ లోని డేటా సెంటర్ల కంపెనీలతో చర్చలు జరుపుతోంది. వీటిల్లో సిఫి టెక్నాలజీస్, యట్టా డేటా సర్వీసెస్, ఈ2ఈ నెట్‌వర్క్స్, కంట్రోల్ ఎస్ డేటా సెంటర్స్ ఉన్నట్లు తెలుస్తోంది. అమెరికా చేపట్టిన గ్లోబల్ జాయింట్ వెంచర్ స్టార్‌గేట్‌ను భారత్‌కు తీసుకురావడంలో భాగంగా ఇవి జరుగుతున్నాయి. మరోవైపు ఓపెన్ ఏఐ గత ఆరు నెలలుగా చమురు, టెలికాం రంగ సంస్థ రిలయన్స్‌తో కూడా చర్చలు జరుపుతోంది. ఈవిషయాన్ని ఆ సంస్థే వెల్లడించింది. ఇప్పటికే రిలయన్స్ ప్రపంచంలోనే అతిపెద్ద డేటా సెంటర్‌ను జామ్‌నగర్‌లో నిర్మించేందుకు సిద్ధమైంది. మరోవైపు రిలయన్స్, ఓపెన్ ఏఐ ఎటువంటి బహిరంగ ప్రకటన చేయలేదు. ప్రస్తుతం చర్చలు డేటా కంపెనీల ఏర్పాటు, వాటికి అవసరమైన విద్యుత్తు, ఇతర సరఫరాల లభ్యత వంటి వాటిపై కూడా చర్చలు జరుగుతున్నాయి. స్టార్‌గేట్ ప్రాజెక్టును తమ దేశానికి తీసుకురా వాలని కొన్నాళ్ల క్రితం భారత ప్రభుత్వం ఓపెన్ ఏఐ ను కోరింది. భారతీయుల డేటాను స్థానికంగా ఉంచేటట్లు చేయడమే దీని లక్ష్యం. ఈనేపథ్యంలో తాజాగా చర్చలు మొదలయ్యాయి. భారత ప్రభుత్వం కూడా దీనిలో కొన్ని బిలియన్ డాలర్ల మేరకు పెట్టుబడి పెట్టనున్నట్లు తెలుస్తోంది. భారతదేశం ఓపెన్ ఏఐకు కీలక మార్కెట్‌గా ఎదుగుతోంది. భవిష్యత్తులో దానికి అత్యధిక ఆదాయం కూడా ఇక్కడినుంచే లభించనుంది. ఈ క్రమంలో ఆ కంపెనీలో భాగమైన స్టార్‌గేట్ ప్రాజెక్టులో చెప్పుకోదగిన వాటాను భారత్‌లో పెట్టాల్సిఉంటుందని ఓ ఉన్నతాధికారి పేర్కొన్నారు. ఆ సంస్థ కూడా ప్రజల డేటాను స్టోర్ చేయడం, ప్రాసెస్ చేయడం లాంటివి చేయాల్సి ఉంటుంది. ఇప్పటికే గూగుల్, మైక్రోసాఫ్ట్, మెటా, ఏడబ్ల్యూఎస్ వంటి కంపెనీలు భారత్‌లో భారీ డేటా సెంటర్లను నిర్వహిస్తున్నాయి. వీటిల్లో కొన్ని విస్తరిస్తున్నాయి కూడా. దీంతో లేటెన్సీ తగ్గడంతోపాటు.. వారి సేవల నాణ్యత కూడా మెరుగుపడు తోంది. గత నెల ఓపెన్ ఏఐ సీఈవో శామ్ ఆల్ట్‌మన్ మాట్లాడు తూ అమెరికా తర్వాత భారత్ తమకు అతిపెద్ద మార్కెట్ అని పేర్కొన్నారు. ఇక్కడ తమ కంపెనీలు వేగంగా ఎదుగుతాయని చెప్పారు. ఇప్పటికే కంపెనీ న్యూఢిల్లీలో సరికొత్త ఆఫీస్‌ను ఏర్పాటుచేస్తోంది. స్థానిక నియామకాలను కూడా మొదలుపెట్టిం ది. ధరలను భారత కరెన్సీల్లోకి మార్చి సబ్‌స్క్రైబర్లను పెంచుకొంటోంది. ఓపెన్ కీలక ఆసియా దేశాల్లో వినియోగదా రుల డేటాను అక్కడే స్టోర్ చేసే ప్రక్రియను మే నెలలోనే మొదలుపెట్టింది.

నినాదం
నిఖార్సైన జర్నలిజం

ఉమ్మడి రంగారెడ్డి-హైదరాబాద్-మెదక్

బుధవారం, తెలంగాణ
10 సెప్టెంబర్ 2025
ninadam.in

## జిల్లా ఎస్పీని కలిసిన అదనపు ఎస్పీ



**వికారాబాద్, సెప్టెంబర్ 9(నినాదం):** జిల్లా ఎస్పీ నారాయణరెడ్డిని మంగళవారం నిర్మల్ జిల్లా నుండి జిల్లా కు అదనపు ఎస్పీ గా అటాచ్ పైన వచ్చిన అదనపు ఎస్పీ బి రాములు నాయక్ మర్యాద పూర్వకంగా కలసి పూల బోకెను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ సాధారంగా ఆహ్వానించారు.

## జలమండలి అధికారులతో కార్పొరేటర్ సమీక్ష



**నాచారం, సెప్టెంబర్ 9 (నినాదం) :** మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయంలో జలమండలి మేనేజర్ సిరాజుద్దీన్ తో కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి భూగర్భ డ్రైనేజీ పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఓల్డ్ మల్లాపూర్, న్యూ భవాని నగర్, అశోక్ నగర్, బ్రహ్మపురి కాలనీ, నాచారం బాబా నగర్ (పార్ట్) ఏరియాలో మంజూరైన డ్రైనేజీ పనులను వెంటనే ప్రారంభించాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆదేశించారు. అవసరమైన కాలనీలలో భూగర్భ డ్రైనేజీ కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో సూపర్వైజర్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియా వినియోగం, నిల్వలపై అధికారుల నివేదిక



**వికారాబాద్, సెప్టెంబర్ 9(నినాదం):** వికారాబాద్ జిల్లా వానకలం 2025, 26లో మొత్తం సాగు భూమి 5,46,363 ఎకరాలుగా నమోదు కాగా వానకలం 2024-25లో 5,51,559 ఎకరాల సాగుకాగా 24,440.422 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగంచినట్లు జిల్లా వ్యవసాయాధికారి రాజరత్నం మంగళవారం నివేధించారు. ఈ ఏడాది వానకలం 2025, 26కు గాను 26,000 మెట్రిక్ టన్నుల యూరియా కేటాయింపు జరగగా, 2025 ఏప్రిల్ 1 నాటికి 4,487 మెట్రిక్ టన్నుల యూరియా ప్రారంభ నిల్వలు ఉన్నట్లు తెలిపారు. 2025 ఏప్రిల్ 1 నుండి సెప్టెంబర్ 8 వరకు జిల్లాకు 16,703.92 మెట్రిక్ టన్నుల యూరియా అందగా, ఇప్పటివరకు 21,190.92 మెట్రిక్ టన్నుల యూరియా పంపిణీ చేసినట్లు వివరించారు. ప్రస్తుతం మార్కెట్లో యూరియా నిల్వలు సొసైటీల్లో 78.36 మెట్రిక్ టన్నులు, ప్రైవేట్ ఔట్‌లెట్లలో 79.606 మెట్రిక్ టన్నులుగా లభ్యమవుతున్నాయని చెప్పారు. అదనంగా జిల్లాలో 6,200 లీటర్ల నానో యూరియా కూడా అందుబాటులో ఉందన్నారు. సెప్టెంబర్ నెలలో పంటలకు టాప్ డ్రెసింగ్, పత్తి పంటలకు రెండవ మోతాదుగా 11,200 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం ఉంటుందని అంచనా వేశామని అన్నారు. యూరియా నిల్వలను ప్రతిరోజు ఇన్‌డెంట్ల ఆధారంగా సొసైటీలకు పంపిణీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. రైతులు నానో యూరియా వాడేలా ఫీల్డ్ సిబ్బందిని అవగాహన కల్పించమని ఆదేశించామని. జిల్లా పరిధి దాటి యూరియా తరలింపును నిరోధించేందుకు చెక్‌పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే, డీలర్ ఔట్‌లెట్లలో ఏఈవో లను నియమించి యూరియా పంపిణీ పర్యవేక్షణ చేయాలని, యూరియా అమ్మకాల సమయంలో ఇతర ఉత్పత్తులను కట్టబెట్టరాదని, ఎం ఆర్ పి ధరకు మాత్రమే విక్రయించాలనే ఆదేశాలు ఇచ్చినట్లు జిల్లా వ్యవసాయ అధికారి రాజారత్నం వెల్లడించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు వరం

### బాధితుడికి 2.5 లక్షల ఎల్ఓసిని అందజేసిన కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం నివాసి దుంపల భాస్కరా రావు అనారోగ్యంతో పంజాగుట్ట నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. రెండు రోజుల క్రితం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ను కలిసి వైద్యపరీక్షల నిమిత్తము ప్రభుత్వం తరుపున ఆర్థిక సహాయం చెయ్యాలని కోరారు. అందుకు మాజీ ఎమ్మెల్యే వెంటనే స్పందించి ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్ళి 2.5 లక్షల ఎల్ ఓ సి పత్రాన్ని మంజూరు చేయించి మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలలో చికిత్స పొందినవారు, చికిత్స నిమిత్తము వైద్యాసేవల కోసం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుంది. అర్హులైన నిరుపేద ప్రజలు సిఎంఆర్ఎఫ్ ను సద్వినియోగపర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దుగ్యాల ప్రసాద్, మురళి, లక్ష్మయ్య, పి నరసింహమూర్తి, టి శ్రీనివాస్, కే మల్లేష్, వీరయ్య, నాయక్ పాల్గొన్నారు.

# రోడ్డు ఇలా.. ప్రయాణమెలా.?

**అధ్వాన స్థితిలో చెన్నాపురం - లెప్రసీ కాలనీ రోడ్డు**

**ఇబ్బందులు పడుతున్న వాహనదారులు**

**పట్టించుకోని అధికారులు**



**జవహర్‌నగర్, సెప్టెంబర్ 9 (నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ని రోడ్లు అద్వాన స్థితిలో తయారయ్యాయని ముఖ్యంగా చెన్నాపురం చౌరస్తా నుండి వికలాంగుల కాలనీకి వెళ్లే రోడ్డు మరి అద్వానంగా తయారయ్యిందని బిజెపి నేత రంగుల శంకర్ దుయ్యబట్టారు. మంగళవారం చెన్నాపురం నుంచి లెప్రసీ కాలనీలోని డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు వెళ్లే ప్రధాన రహదారి దుస్థితిపై బీజేపీ నాయకుడు రంగుల శంకర్ నేత కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. గత మూడేళ్ల నుంచి పైప్‌లైన్ పనుల కోసం తవ్విన ఈ రోడ్డును తిరిగి బాగు చేయకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది అధికారుల, అధికార పార్టీ నాయకుల పూర్తి నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. "పశువులు తిరిగే చోట కూడా ఇలాంటి రోడ్లు ఉండవు. మేము మనుషులమే, కాంగ్రెస్ నాయకులకు కళ్లు లేవా? ఈ అధ్వానపు రోడ్డు కనిపించడం లేదా?" అని రంగుల శంకర్ నేత తీవ్ర పదజాలంతో ధ్వజమెత్తారు. "ఈ రోడ్డుపై ప్రయాణించడం అంటే ప్రాణాలతో చెలగాటమే. ముఖ్యంగా వికలాంగులు, గర్భిణీ స్త్రీలకు ఇది మరింత ప్రమాదకరం అయినా అధికార కాంగ్రెస్ నాయకులు, మున్సిపల్ అధికారులు మొద్దునిద్ర పోతున్నారు" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రోడ్డును తక్షణమే మరమ్మతు చేయకపోతే, ప్రజలతో కలిసి రోడ్లపైకి వచ్చి పోరాటం చేస్తామని, అధికార పార్టీ నాయకులకు గట్టిగా బుద్ధి చెబుతామని రంగుల శంకర్ నేత హెచ్చరించారు. ఈ పోరాటంలో వెనకడుగు వేసే ప్రసక్తే లేదని ఆయన స్పష్టం చేశారు.

## పంటపొలాలను సందర్శించిన ఏడి శంకర్ రాథోడ్



**కొడంగల్, సెప్టెంబర్,09(నినాదం):** బొంరాస్ పేట్ మండలం లోని మెట్లకుంట గ్రామంలో రైతుల పంటపొలాలను కొడంగల్ వ్యవసాయ సహాయ సంచాలకులు శంకర్ రాథోడ్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ పంట దిగుబడులు పొందేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. రైతులు తమ పొలంలో సాగుచేస్తున్న పంటల వివరాలను ఏఓ ల దగ్గర నమోదు చేసుకోవాలని సూచించారు. పంటల నమోదు ప్రకారమే ధాన్యం కొనుగోలు, పంటనష్ట పరిహారం, రైతు భరోసా వంటివి అందుతాయని అన్నారు. సెప్టెంబర్ 01 నుండి నవంబర్ 01 తారీఖు వరకు ప్రతి రైతు తమ పంటలు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏఈఓ పవన్, జగదీశ్వర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## చేపల టెండర్లలో అధికారులు, కాంగ్రెస్ నాయకుల హస్తం

**ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్**



**సిద్ధిపేట ప్రతినిధి (నినాదం):** ముదిరాజుల పైన మత్స్యకారుల పైన దూతరాష్ట్ర ప్రేమను వలకబోసిన సిఎం రేవంత్ రెడ్డి నిండా ముంచి రాజ్యమేలడం మీకు న్యాయమా అని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ముదిరాజ్ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ విమర్శించారు. మంగళవారం రోజున మాజీ మంత్రి హరీష్ రావు క్యాంపు ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షులు మేడికాయల వెంకటేశం, జిల్లా నాయకులు రెడ్డి యాదగిరి ముదిరాజులతో కలిసి జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో మాజీ సిఎం కేసీఆర్ ప్రభుత్వం మీద నిందలు మోపిన రేవంత్ రెడ్డి ఈనాడు ముదిరాజ్ మత్స్యకారులకు ఉచిత చేప పిల్లలు ఇవ్వకుండా ఎగనామం పెడుతున్నాడని గత సంవత్సరంలో చేప పిల్లలకు ఎగనామం పెట్టి ఈ సంవత్సరం టెండర్ల పేరుతో కాలయాపన చేస్తున్నాడని మండి పడ్డారు, చేప పిల్లల టెండర్లలలో అధికారులు, హస్తం నాయకులు హస్తం ఉందని అందుకే ఈ కాలయాపనన్నారు.. చేప పిల్లలు వదిలే సీజన్ అయిపోయి నెల గడుస్తుంది అని జూన్ జూలైలో ఇవ్వాల్సినటువంటి చేప పిల్లలు ఇప్పటివరకు కూడా టెండర్లు పూర్తి చేయకపోవడం చూస్తా ఉంటే ముదిరాజ్ మత్స్యకారుల పైన రేవంత్ రెడ్డికి ఏ పాటి చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు చేపలు పిల్లలు చేయడంతోనే రాష్ట్రంలోని అన్ని చెరువు కుంటలు డ్యాములలో చేప పిల్లల్ని 100% వదిలిపెట్టేదని రేవంత్ రెడ్డి వచ్చినాక ముదిరాజ్ మత్స్యకారుల పరిస్థితి అగమ్య గోచారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు తక్షణమే పూర్తిస్థాయిలో చేపపిల్లల్ల పంపిణి చేయాలనీ లేదా మత్స్యసోసైటి లకు నగదు బదిలీ చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, మేడికాయల వెంకటేశం, కోనయ్యగారి ఎల్లం ఇట్టమేన శ్రీనివాస్, అప్పలయచేరువు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి యాదగిరి ముదిరాజ్ గాడిచర్ల నాగరాజు, కొత్త శంకర్, యాట రాజేష్ శిలాపూర్ రాజు మైలారం వంశీ తదితరులు ఉన్నారు.

## తెలంగాణ ప్రజల ధిక్కార స్వరం కాళోజీ

### కవి రచయిత గాయకులు రాకేశ్ భవాని



**కొడంగల్, సెప్టెంబర్ 09 (నినాదం):** ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇబ్రహీంపట్నం తెలుగు శాఖ సహాయ ఆచార్యులు, కవి ,రచయిత, గాయకులు డాక్టర్ చింతల రాకేశ్ భవాని హాజరై "ప్రజాకవి కాళోజి నారాయణరావు జీవిత ప్రస్థానం, సాహిత్యం మరియు తెలంగాణ ఉద్యమ స్ఫూర్తి " అను అంశంపై ప్రసంగించారు. పుట్టుక, చావులు కాకుండా బతుకంతా తెలంగాణ కోసమే ఉద్యమించిన మహనీయుడు, సామాజిక సమస్యలే తన సమస్యగా భావించి, ప్రజా సమస్యలపై ధిక్కార స్వరం విన్పించిన అసలు సిసలైన తెలంగాణ వాది కాళోజీ అని కొనియాడారు. తెలంగాణ భాషకు కాళోజీ చేసిన సేవల్ని వివరించారు. కాళోజి కవితలను,పాటలను గానం చేసి అందరినీ అలరించారు. విద్యార్థులు కాళోజీ స్ఫూర్తితో తెలంగాణ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి శ్రీనివాస్ రెడ్డి మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది డాక్టర్ చింతల రాకేశ్ భవానిని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ఐక్యుఏసి కోఆర్డినేటర్ టి రాంబాబు, న్యాక్ కోఆర్డినేటర్ ఆర్ శ్రీనివాస్ తెలుగు అధ్యాపకులు బంటు నర్సిములు, ఎన్.రవీందర్, అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## యువజన వికాస్ సమితి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవం

**ఉత్తమ విద్యార్థి అభినందన సభ**



**జిన్నారం సెప్టెంబర్ 9 (నినాదం):** గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని మాదారం గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక ఉన్నత పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవం, 2024-2025 %బాజ% ఉత్తమ విద్యార్థి అభినందన సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలగరి ఎట్టయ్య ముదిరాజ్ ( పటాన్ చెరు ముదిరాజ్ సంఘం అధ్యక్షులు) విచ్చేసి విద్యార్థులు అంచెలంచెలుగా ఎదిగి మంచి ఉన్నత స్థానంలో ఉండాలని కోరారు అదేవిధంగా ఉపాధ్యాయులందరినీ ఘనంగా సత్కరించడం మరియు ఉత్తమ విద్యార్థులకు నగదు బహుమానంతో పాటు విద్యార్థులను సత్కరించారు. యువజన వికాస్ సమితి అధ్యక్షులు బి విజయకుమార్ మాట్లాడుతూ... విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకొని దానికోసం నిరంతరము కృషి చేస్తూ లక్ష్యాన్ని సాధించి ఉన్నతమైన స్థానంలో నిలిచి గౌరవం పొందాలని కోరారు. జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయురాలు కవిత మాట్లాడుతూ.. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని జరుపుకోవడం సంతోషంగా ఉందని కొనియాడారు యువజన వికాస్ సమితి వారు చేస్తున్న సమాజ సేవలు అభినందనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జలగరి ఎట్టయ్య ముదిరాజ్, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాయులు కవిత గారు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాచార్యులు శోభారాణి గారు, యువజన వికాస్ సమితి అధ్యక్షులు బి విజయ్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్ విజయ్ గౌడ్, ఉపాధ్యాయులు పద్మజ, సత్యనారాయణ, కృష్ణ గౌడ్, భానుమతి, సత్యనారాయణ, షణ్ము, సంతోష్, స్వామి, అనిల్ కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతి దేవాలయంలో అల్పాహారం పంపిణీ



**అల్వాల్, సెప్టెంబర్ 9 (నినాదం):** మేడ్చల్ జిల్లా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గణపతి దేవాలయం అల్వాల్ దగ్గర బాటసారులకు అల్పాహారం పంపిణీ చేసిన క్లబ్ సభ్యులు ఈ కార్యక్రమంలో బాలసుదన్, శ్రీనివాస్ రెడ్డి, సురేందర్ రెడ్డి, అజ్జు అరవింద్ నాజ్ సిమర్జిత్ సింగ్, డింపుల్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృషి ఫలితంగానే ఫైర్ స్టేషన్



**అల్వాల్, సెప్టెంబర్ 9 (నినాదం):** అల్వాల్ ఫైర్ స్టేషన్ కోసం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పలు మార్లు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి కి, రెవెన్యూ శాఖ మంత్రివర్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా డిస్టిక్ ఫైర్ ఆఫీసర్ కు జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్లకు లేఖలురాశారని కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అంతేకాకుండా అసెంబ్లీ సమావేశాలలో, జిహెచ్ఎంసి కౌన్సిల్ సమావేశాల్లో పలుమార్లు ఈ అంశాన్ని ప్రస్తావించి, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ లో తీర్మానం చేసి11 గుంటల స్థలానికి అవసరమైన ఎన్ఓసి తెప్పించారని దాంతో ప్రహరీ గోడ నిర్మాణ పనులు అధికారికంగా ప్రారంభమయ్యాయి ఆమె అన్నారు. ఈ అభివృద్ధి పనులు ప్రారంభమైన తరుణంలో ఆల్వాల్ సర్కిల్ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ, తమ సమస్యపై చిత్తశుద్ధితో కృషి చేసి పరిష్కారం సాధించిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్, వెంకన్న, సిబ్బంది తోపాటు స్థానిక నాయకులు డోలిరమేష్, అనిల్ కిషోర్ గౌడ్, శరన్ గిరి, ఢిల్లీ పరమేష్, సురేందర్ రెడ్డి, లింగారెడ్డి, అరుణ్, శోభన్ బాబు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

**పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.వి.శ్రీకాంత్**



**సిద్దిపేట ప్రతినిధి (నినాదం):** ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పీ.డీ.ఎస్.యూ) సిద్దిపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీం బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమనికి ముఖ్య అతిథిగా హాజరైన పీ.డీ.ఎస్.యూ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.వి.శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎనిమిది వేల ఐదువందల కోట్ల స్కాలర్ షిప్ లు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలుగా ఉన్నాయని , పేద విద్యార్థుల విద్యాభివృద్ధి పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఇదేనా అని ప్రశ్నించారు. గతంలో తమ ప్రభుత్వ హయాంలో తీసుకువచ్చిన రియంబర్స్మెంట్ పథకాన్ని నేడు అదే కాంగ్రెస్ ప్రభుత్వం నీరుగార్చే విధానాలకు పాల్పడడం సిగ్గుచేటని ఆరోపించారు. తక్షణమే సమస్యలను పరిష్కరించి ప్రభుత్వ విద్యా సంస్థలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో ఉద్యమాలను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యూ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవులపల్లి రమేష్, రాహుల్,సునీల్ నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు




**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 9 (నినాదం):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సుభాష్ నగర్ డివిజన్లో నిర్వహించబడుతున్న టి వి ఆర్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థలలో తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుభాష్ నగర్ డివిజన్లోని టీవీఆర్ మోడల్ హైస్కూల్ అపురూప కాలనీ, ఎస్ ఆర్ నాయక్ నగర్ లోని సత్యవాణి విద్యా నికేతన్ హై స్కూల్ లలో "కాళోజీ నారాయణరావు " 111 వ జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ భాష దినోత్సవ వేడుకలను పివిఆర్ విద్యాసంస్థల మేనేజింగ్ డైరెక్టర్ టి వంశీకృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టి వంశీకృష్ణ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ యాస, భాష లను తనదైన శైలిలో కవి పితామహులు కాళోజి నారాయణరావు తెలంగాణ జాతిని మేలుకొలిపి తనదైన కవితా శైలి తో తెలంగాణ భాష ఔన్నత్యాన్ని చాటి చెప్పారని పేర్కొన్నారు. తూటాల వంటి కవితల ను రచించి, నిప్పు రవ్వ లాంటి మాటలతో యువతను నిద్రలేపి తెలంగాణ జాతిని జాగృతి పరిచారని తెలిపారు. యువతను మేల్కొల్పి చైతన్యవంతం చేసిన మహాకవి కాళోజి నారాయణరావు ఆనాటి తెలంగాణ ప్రభుత్వం కాళోజి జన్మదినం రోజున తెలంగాణ భాష దినోత్సవం జరుపుకోవాలని నిశ్చయించింది. అందులో భాగంగా ఈ కార్యక్రమం ఏర్పాటు చేసి నేటితరం విద్యార్థులకు కాళోజి గురించి, వారి కవితల గురించి తెలంగాణ సాధనలో వారి ప్రాముఖ్యతను గురించి తెలియజేసే విధంగా విద్యార్థినీ విద్యార్థులు చక్కటి పాట కాళోజి కవితలను, తెలంగాణను జాగృతి పరిచిన భాష గొప్పతనాన్నిప్రదర్శించారని ఈ సందర్భంగా కాళోజీ ఔన్నత్యాన్ని వివరించారు. "కాళోజి" నారాయణరావు 111వ జన్మదినం సందర్భంగా టివిఆర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ టి కోటి రెడ్డి, అకాడమిక్ డైరెక్టర్ దీప్తి రెడ్డి, తెలంగాణ భాషా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు డిపార్ట్మెంట్ అధ్యాపక బృందం, ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కాళోజీ సేవలు చిరస్మరణీయం



**వికారాబాద్, సెప్టెంబర్ 9(నినాదం) :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశం మందిరంలో ప్రజాకవి స్వర్గీయ కాళోజీ నారాయణరావు 111 వ జయంతిని బిసి వెల్ఫేర్ అధికారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళవారం అయన చిత్ర పటానికి జిల్లా అదనపు కలెక్టర్ లింగాన్యాయక్ తదితరులు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాకవి కాళోజీ సేవలు చిరస్మరనీయమని అన్నారు. బతుకంతా తెలంగాణకోసం దారపోసిన మహనీయుడని నవయుగ , వైతాళికుడని కొనియాడారు. నిజాం ధమన నీతికి, నిరంకుశత్వానికి, అరాచక పాలనకి వ్యతిరేకంగా అతను తన కలం ఎత్తాడని అన్నారు. అంతేకాకుండా స్వాతంత్ర్య సమరయోధుడని గుర్తు చేశారు. తెలంగాణా ఉద్యమకారునిగా 1992లో భారతదేశ రెండవ అత్యున్నత పౌర పురస్కారం పద్మవిభూషణ్ బిరుదును కౌవశం చేసుకున్న ఘనత కాలోజీ దని అన్నారు. జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిందని. తెలంగాణ తొలిపొద్దు కాళోజీఅని అన్నారు. అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తిప్రాప్తి అంటూ నినదించిన వీరుడని చెప్పారు. అన్యాయాన్నెదిరించిన వాడే నాకు ఆరాధ్యుడని నొక్క వక్కాడించిన ధీరుడని అన్నారు. ఉద్యమమే ఊపిరిగా జీవించిన ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని అయన సేవలను మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుదీర్, ట్రైని కలెక్టర్ హర్ష చౌదరి,ఆర్ డి ఓ వాసు చంద్ర, బి సి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, జిల్లా అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ విద్యార్థుల హక్కు

**రాష్ట్ర వనవాసి కో కన్వీనర్ గూగులోత్ పరశురాం**



**సిద్దిపేట ప్రతినిధి(నినాదం):** బడుగు , బలహీన వర్గాల విద్యార్థులకు ఇచ్చే స్కాలర్ షిప్, రియింబర్స్మెంట్‌లు దానం కాదని అది విద్యార్థుల హక్కు అని రాష్ట్ర వనవాసి కో కన్వీనర్ గూగులోత్ పరశురాం అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా కేంద్రంలోని సుభాష్ రోడ్ లో విద్యార్థుల పట్ల ప్రభుత్వ తీరుకు నిరసనగా ఏబీవీపీ ఆధ్వర్యంలో చేపట్టిన భిక్షాటన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పరుశురాం మాట్లాడుతూ గత కొన్నేళ్లు గా ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్ పథకం కింద ప్రభుత్వం విడుదల చేసే బకాయిలు సమయానికి విడుదల చేయకపోవడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు అనిశ్చితిలో పడిపోయిందన్నారు. ప్రస్తుతం తెలంగాణాలో పెండింగ్‌లో ఉన్న బకాయిలు మొత్తం ?9,000 కోట్లకు పైగా చేరుకుందన్నారు. ప్రతీ సంవత్సరం వేలాది మంది విద్యార్థులు ఇంజినీరింగ్, మెడిసిన్, డిగ్రీ, పీజీ, పాలిటెక్నిక్ వంటి కోర్సుల్లో చేరుతున్నారన్నారు. వారి ఆశలు మాత్రం ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్‌షిప్‌పైనే ఆధారపడి ఉంటాయన్నారు. కానీ ఈ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడిపోయాయిందన్నారు. కొన్ని కళాశాలలు చదువు పూర్తయినా స్కాలర్‌షిప్ పడలేదని సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఆపేస్తున్నాయన్నారు. దీంతో కొందరు విద్యార్థులు అప్పు తీసుకొని చదువు కొనసాగిస్తున్నారన్నారు. దీంతో చాలా మంది విద్యార్థులు మధ్యలోనే చదువును మానేయాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని 9,000వేల కోట్ల బకాయిలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర జోనల్ ఇంచార్జ్ భాను ప్రసాద్, కళాశాల అధ్యక్ష కార్యదర్శి అరవింద్, కావ్య, నగర కార్యవర్గ సభ్యులు నరేష్, విద్యార్థులు, పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమమే యూనియన్ ధ్యేయం

- **టీయుడబ్ల్యూజె యూనియన్ జిల్లా అధ్యక్షుడు గడ్డమీది బాలరాజు**



**అల్వాల్, సెప్టెంబర్ 9 (నినాదం):** జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఎల్లప్పుడూ పోరాటం చేస్తుందని టీయూడబ్ల్యూజే మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా అధ్యక్షులు జి.బాల్ రాజ్, ప్రధాన కార్యదర్శి జి.వెంకట్ రాంరెడ్డిలు అన్నారు. శామీర్ పేట ప్రెస్ క్లబ్ లో మంగళవారం జరిగిన టీయూడబ్ల్యూజే సభ్యత్వ నమోదు కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. సందర్భంగా ప్రెస్ క్లబ్ సభ్యులు 21 మంది పూర్తి చేసిన సభ్యత్వ నమోదు ఫారంలను వారు స్వీకరించారు. యూనియన్ లో సభ్యత్వ నమోదు చేసుకున్న సభ్యులకు ఐడి కార్డు, జిల్లా డైరీ, భావస్వేచ్ఛ మాసపత్రిక అందజేయడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వాసలమర్రి నర్సింహా రావు, సింగిరెడ్డి వెంకటరెడ్డి, జిల్లా నాయకులు దేశం కృష్ణ, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు క్యాతం రవి, మాజీ అధ్యక్షులు ఆర్.భూపాల్, ప్రధాన కార్యదర్శి బత్తుల ప్రభాకర్ యాదవ్, ఉపాధ్యక్షులు మంచాల శేఖర్, సింగం పవన్ కుమార్, కార్యవర్గ సభ్యులు శ్రీహరి, రవీందర్ గౌడ్, మేడి చిన్న, శ్రవణ్ కుమార్, సభ్యులు రవి గౌడ్, శ్రీనివాస్, బాలకృష్ణ, పాల్గొన్నారు.

## తెలంగాణ యాస, భాషను ఎలుగెత్తి చాటిన కాళోజీ

### కాళోజికి ఘన నివాళులు అర్పించిన మాజీ మేయర్ వై.సునీల్ రావు



**కరీంనగర్, సెప్టెంబర్ 9(నినాదం):** తెలంగాణ యాస, భాషను తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజాకవి, పద్మవిభూషన్.. కాళోజి నారాయణరావు అని బీజేపీ నాయకులు- మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు అన్నారు. కాళోజీ నారాయణరావు జయంతి పురస్కరించుకొని కరీం నగర్ రేకుర్తిలోని కాళోజీనగర్ మెయిన్ రోడ్డు చౌరస్తాలో కాళోజీ నారాయణరావు విగ్రహానికి... మాజీ కార్పోరేటర్లు సుధగోని మాధవి-కృష్ణగౌడ్, కోటగిరి భూమగౌడ్, తదితరులతో కలిసి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సునీల్ రావు మాట్లాడుతూ, తెలంగాణ యాస, భాషను తన రచనలతో ఎలుగెత్తి చాటిన ప్రజాకవి కాళోజి నారాయణ రావు అని, నేటితరాలకు ఆదర్శ ప్రియుడని తెలిపారు. పుట్టుక నీది, చావు నీది బతుకంతా దేశానిది అని నినాదించిన.. ప్రజాకవి కాళోజి జీవితం అంతా తెలంగాణ భాష సాహితి సేవ దిశగా సాగిందని కొనియాడారు. కాళోజీ పుట్టినరోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో కాళోజీ నగర్ వాసులు, గౌడ సంఘం నాయకులు, ఎంజీ కార్ షోరూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంట పత్తి మార్కెట్‌కు కొత్త పత్తి రాక

### క్వింటాల్ ధర 5021



**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం)** :ఉత్తర తెలంగాణలోనే రెండవ అతిపెద్ద మార్కెట్ గా ప్రసిద్ధి చెందిన జమ్మికుంట పత్తి మార్కెట్ కు ఈ సంవత్సరం కొత్త పత్తి వచ్చింది. ఇల్లందకుంట గ్రామానికి చెందిన దంచాని స్వామి రెండు బస్తాల కొత్తపత్తిని విక్రయానికి తీసుకుని రాగా మొదటిసారి కొత్తపత్తి రాగా మార్కెట్ పాలకవర్గం ముహూర్తం చేశారు. పత్తి మార్కెట్లో బహిరంగ వేలం ద్వారా కొత్తపత్తి బస్తాలను 5021 రూపాయల చొప్పున కొనుగోలు చేశారు. అదేవిధంగా విడిపత్తి 15 కింటాలు రాగా గరిష్టధర 7400 చొప్పున వ్యాపారులు కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా మార్కెట్ చైర్పర్సన్ పుల్లూరి స్వప్న సదానందం మాట్లాడుతూ రైతులు నేరుగా పత్తిని మార్కెట్ యార్డ్ కు తీసుకొని వచ్చి బహిరంగ వేలం ద్వారా అధిక ధరలు పొందాలని, మధ్య దళారుల మాటలు నమ్మి మోసపోకూడదని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి మల్లేశం, రాజా, మార్కెట్ కమిటీ సభ్యులు దీక్షిత్ ,సూర్య ,శ్రీపతి రెడ్డి ,సదానందం, శ్రీనివాస్ సునీల్ ,రాజేశ్వరరావు తిరుపతి తో పాటు అర్తి దాడ్వాయి ల సంఘం అధ్యక్షులు రాజేశ్వరరావు తోపాటు తదితరులు పాల్గొన్నారు..

## నాగార్జున పాల డైరీ యజమాన్యం ఔదార్యం



**జమ్మికుంట ,సెప్టెంబర్ 9 (నినాదం):** నాగార్జున డైరీ లో పాల వాహనం నడుపుతూ ఇటీవల విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మృతి చెందిన కేశపట్నం మండలం వంకాయగూడెం గ్రామానికి చెందిన మూల రాకేష్ కుమార్తె అయిన మూల శాన్వి పేరుపైన నాగార్జున డైరీ యాజమాన్యం 1,50,000 రూపాయలు తాడికల్ పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేసి ఇవ్వడం జరిగింది. ఇట్టి పత్రాలను స్వీకరించినా అతని భార్య లావణ్య ఆమె తల్లిదండ్రులు రాకేష్ తల్లిదండ్రులు కన్నీటి పర్యాంతంతో మేనేజింగ్ డైరెక్టర్ పుల్లూరి ప్రభాకర్ రావు కి మరియు అందుకు కృషి చేసిన ఏజీఎం ఆకునూరి సుధాకర్ సిసిఎం మల్లారెడ్డి సూపర్వైజర్ నరేష్ గార్లకుకృతజ్ఞతలు తెలియజేశారు..



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ దివ్యాంగుల సంక్షేమ శాఖ మంత్రివర్యులు లక్ష్మణ్ కుమార్ ను మంగళవారం ఛాంబర్ లో కలిసి జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ఎస్సీ ఎస్టీ మైనార్టీ వెనకబడిన ప్రజలు నివాస ప్రాంతాల అభివృద్ధి కి రోడ్లు మరియు సంఘ భవనాలు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని,ఎస్సీ ఎస్టీ మైనార్టీ గురుకులాల కు,ఎస్సీ, ఎస్టీ తాండాల పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల మౌలిక సదుపాయాలు కల్పనకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ మంత్రి.సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే సంజయ్ తెలిపారు.

జగిత్యాల ప్రతినిధి (నినాదం)

### హుస్నాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

## తెలంగాణ భాషా దినోత్సవం

### మన భాష తెలంగాణ, మన యాస తెలంగాణ.. ఘనంగా కాళోజీ జయంతి



**హుస్నాబాద్ సెప్టెంబర్ 9 నినాదం :** ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుస్నాబాద్ నందు మంగళవారం నాడు కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకుని జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో తెలంగాణ భాషా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. కాళోజీ నారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ విజయగిరి బిక్షపతి మాట్లాడుతూ మన తెలంగాణ భాషను, మన యాసను గర్వంగా మాట్లాడాలి, మనం గౌరవంగా భావించాలి, ఇతరులు అవహేళన చేస్తే చూస్తూ ఊరుకోరాదని పిలుపునిచ్చారు. కాళోజీ నారాయణరావు తెలంగాణ భాషకు, తెలంగాణ ఉద్యమానికి చేసిన కృషిని కొనియాడారు. కొన్ని దశాబ్దాల కాలం నుండి తెలంగాణ భాషను చలనచిత్రం మాధ్యమాలలో, పుస్తకాలలో అవహేళన చేస్తూ జరిపిన సాంస్కృతిక దాడిని విద్యార్థులకు వివరించారు. కాళోజీ నారాయణరావు నా గొడవ అంటూ రాసిన కవితలు విద్యార్థులలో స్ఫూర్తి నింపుతాయని విద్యార్థులు తప్పనిసరిగా కాలోజీ నారాయణరావు రచనలను చదివి మన తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన ఏర్పరచుకోవాలని వివరించారు. "అన్యాయాన్ని ఎదిరిస్తే నా గొడవకు సంతృప్తి , అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి" అని అంటూ విద్యార్థిని హర్షవర్ధని, "అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక" అంటూ విద్యార్థి సృజన్ కుమార్ చదివిన కాళోజి కవితలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. నైనా దేవి సమన్వయకర్తగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని తెలంగాణ భాషను, తెలంగాణ యాసను కాపాడుతామని ప్రతిన పూనారు.

## ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల్లో తెలంగాణ భాషా దినోత్సవం




**కరీంనగర్, సెప్టెంబర్ 9 (నినాదం) :** తెలంగాణ భాషా దినోత్సవం స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల లో ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ.నిర్మల ఆధ్వర్యంలో పద్మవిభూషన్ కాళోజి నారాయణ రావు జయంతిని పురస్కరించుకొని తెలంగాణ భాషా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్మల మాట్లాడుతూ, కాళోజి నారాయణ రావు ఒక కవి, స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ ఉద్యమకారుడు, బహుళ భాషలలో ప్రావీణ్యం కలవారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాడి, తెలంగాణ ప్రజల హక్కుల కోసం తన కలాన్ని ఎత్తారని,1992లో ఆయనకు పద్మవిభూషణ్ అవార్డు లభించిందని కొనియాడారు. కాళోజి నారాయణరావు రాసిన నా గొడవ, ఆయన కవితా సంకలనానికి పేరు, ఇది సామాజిక అన్యాయాలకు వ్యతిరేకంగా చేసిన పోరాటానికి నిదర్శనం. ఆయనను కాళన్న అని కూడా పిలుస్తారని, తెలంగాణ ప్రజల ఆశలు, ఆకాంక్షలకు ప్రతిబింబంగా నిలిచిన ప్రజాకవి. అన్యాయాన్నెదిరిస్తే నా గొడవకు సంతృప్తి, అన్యాయం అంతరిస్తే నా గొడవకు ముక్తి ప్రాప్తి అని ఆయన తన నా గొడవ కవితలో పేర్కొన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ జి. వెంకటరాజిరెడ్డి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువతి అత్యాచారం కేసులో నిందితుడి అరెస్ట్

### తప్పని తెలితే హాస్పిటల్ యాజమాన్యం పై చర్యలు
### జ్వరంతో బాధపడుతున్న, బాధితురాలికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడ్డా.. హాస్పిటల్ కాంపౌండర్
### నగర పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం




**కరీంనగర్, సెప్టెంబర్ 9(నినాదం):**నగరం లో ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న యువతిపై అత్యాచారం చేసిన కేసులో నిందితుడిని కరీంనగర్ త్రీ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు వివరాలలో కి పోతే జగిత్యాల జిల్లాకు చెందిన దళిత మహిళ.జ్వరంతో బాధపడుతున్న యువతిని ఆమె తల్లిదండ్రులు సెప్టెంబర్ 6వ తేదీన కరీంనగర్‌లోని దీపిక ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అదే ఆసుపత్రిలో కాంపౌండర్,ఓటీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్న మహారాష్ట్రకు చెందిన పెద్ది దక్షన్ మూర్తి దక్షిణామూర్తి 23 అనే వ్యక్తి రాత్రి విధుల్లో ఉండగా బాధితురాలికి మత్తుమందు ఇచ్చి అత్యాచారానికి పాల్పడ్డాడు. ఈ విషయాన్ని బాధితురాలు తన తండ్రికి చెప్పడంతో, అతను వెంటనే కరీంనగర్ త్రీ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. దీనిపై పోలీసులు పలు సెక్షన్ ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. పోలీసులు ఆసుపత్రికి వెళ్లి సాక్షులను విచారించారు. టెక్నికల్ ఆధారాలను సేకరించారు. ఆధారాలన్నీ పరిశీలించిన తరువాత, సెప్టెంబర్ 8న పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేశారు.

అత్యాచార నిందితుడి నేపథ్యం నిందితుడు ఇంటర్మీడియట్ బైపిసి వరకు చదువుకుని, నాలుగు సంవత్సరాల క్రితం కరీంనగర్ వచ్చాడు. మొదట ఆర్కిడ్ ఆసుపత్రిలో వార్డ్ బాయ్‌గా పని చేసి, ఆ తర్వాత హరిణి ఆసుపత్రిలో మేల్ స్టాఫ్ నర్సుగా చేరాడు. అయితే, తరచుగా మద్యం సేవించి డ్యూటీకి రావడం వల్ల అతడిని ఉద్యోగం నుంచి తొలగించారు. అనంతరం స్వగ్రామానికి వెళ్లి తిరిగి కరీంనగర్ వచ్చి ఈ ఆసుపత్రిలో కాంపౌండర్‌గా చేరాడు. నిందితుడు తరచుగా అశ్లీల వెబ్‌సైట్లు చూస్తూ, మద్యం సేవించి విధులకు హాజరయ్యేవాడు అని పోలీసులు తెలిపారు. దర్యాప్తులో భాగంగా, ఆసుపత్రి యాజమాన్యం నిర్లక్ష్యం వహించినట్లు తేలితే సంబంధిత అధికారులకు నివేదిక పంపి తగు చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, వాటికి బానిసలు కావద్దని పోలీసులు సూచించారు. ఈ కేసులో నిందితుడు చెడు అలవాట్లకు బానిసై తన జీవితాన్ని నాశనం చేసుకోవడమే కాకుండా, ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడ్డాడు అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ తెలిపారు.. ఈ కార్యక్రమం లో ఏసిపి, సిఐ లు పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెడల్స్ అందజేత



**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం):**జమ్మికుంట పట్టణం లోని ప్రభుత్వ డిగ్రీ పీ.జీ కళాశాలలో మంగళవారం ప్రిన్సిపాల్ డా.బి.రమేష్ విద్యార్థులైన ఎండి రహమాన్ , ఎండి అరాఫత్, కె అనిత లకు గోల్డ్ మెడల్స్, సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. డ్రగ్స్ కు బానిస కావద్దని వారు తీసిన షార్ట్ ఫిలిమ్ కు విశేష స్పందన వచ్చిందన్నారు. సే నో టు డ్రగ్స్ ప్రోగ్రాం లలో భాగమైనందుకు విద్యార్థులను ప్రిన్సిపాల్ అధ్యాపకులు అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ సి. రాజకుమార్, సభ్యులు డా.రవి, ఎల్.రవీందర్, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

### పీసీసీ అధ్యక్షుడికి శుభాకాంక్షలు

## తెలిపిన సుడా చైర్మన్



**కరీంనగర్, సెప్టెంబర్ 9(నినాదం):** పి సి సి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించి సంవత్సరం పూర్తి అయిన సందర్భంగా హైదరా బాద్ లో పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి సుడా చైర్మన్ నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ నరేందర్ రెడ్డి తో మాట్లాడుతూ, ఈ నెల 15 వ తేదీన కామారెడ్డిలో జరిగే బహిరంగ సభకు కరీంనగర్ నుండి భారీగా తరలి రావాలని చెప్పారని అన్నారు. కరీంనగర్ లో నాయకులంతా ఒక్క తాటిపై పనిచేయాలని కార్యకర్తలలో కన్ఫ్యూజ్ క్రియేట్ చేయవద్దని ఎవ్వరికి వారు టికెట్లు మీకే ఇస్తాం.అని ఇష్టాను సారంగా ప్రకటించవద్దని ఆ వ్యవహారమంతా అధిష్టానం చూసుకుంటుందని చెప్పారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.

## చేనేత కార్మికుల కై ప్రత్యేక వైద్య శిబిరం

### ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి
### డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు




**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆదేశాల మేరకు ఈరోజు వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి లో గల జమ్మికుంట పట్టణంలోని షత్రంజి చేనేత సంఘం లో గల చేనేత కార్మికుల కొరకు వైద్యాధికారి డాక్టర్ వరుణ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య ఆరోగ్య శిబిరం ,ఎన్ సి డి క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగింది, షత్రంజి చేనేత సంఘంలో గల 115మంది చేనేత కార్మికులకు ఆరోగ్య పరీక్షలు ఎన్ సి డి పరీక్షలు నిర్వహించడం జరిగింది, ప్రభుత్వ పెన్షన్ తీసుకుంటున్న కార్మికులకు ఎన్సీడి పరీక్షలు నిర్వహించడం జరిగింది,చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉన్న చేనేత కార్మికులకు మందులు ఇవ్వడంజరిగింది. డాక్టర్ చందు డిప్యూటీ డి ఎం హెచ్ ఓ శిబిరాన్ని సందర్శించి చేనేత కార్మికులకు వ్యక్తిగత పరిశుభ్రత మరియు పరిసరాల పరిశుభ్రత సీజనల్ డిసీజెస్ (వర్షాకాలంలో సంభవించే వ్యాధుల) మీద డ్రై డే మీద అవగాహన కల్పించడం జరిగింది బీపీ, షుగర్ మందులు ప్రభుత్వం అందించే మందులనే వాడాలని తద్వారా ఆర్థికంగా భారం తగ్గించుకోవచ్చు అని ప్రభుత్వ మందులు సమర్థవంతంగా పనిచేస్తాయని,ఆరోగ్య మహిళా కార్యక్రమం ప్రతి మంగళవారం,శుక్రవారం ఆరోగ్య ఉప కేంద్రాలలో జరుగుతుందని మహిళలందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరడం జరిగింది. ఈ వైద్య శిబిరంలో డాక్టర్ వరుణ,డాక్టర్ మహోన్నత పటేల్,హెల్త్ ఎడ్యుకేటర్స్ మోహన్ రెడ్డి,పంజాల ప్రతాప్ గౌడ్ షత్రంజి చేనేత సంఘం అధ్యక్షుడు ఉడుత రమేష్, సూపర్వైజర్ అరుణ,ల్యాబ్ టెక్నీషియన్ రామకృష్ణ, నరేందర్ హెల్త్ అసిస్టెంట్, ఏఎన్ఎంలు మంజుల, రజిత ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### కేడీసీసీ బ్యాంక్ జిల్లా వైస్ చైర్మన్ పింగళి రమేష్



**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం)** :కరీంనగర్ లోయర్ మానేరు డ్యాం లోకి ఎగువన కురుస్తున్న వర్షాల కారణంగా వరద ప్రవాహం పెరగడంతో మంగళవారం సాయంత్రం ఎల్ ఎం డి డాన్ గేట్లను అధికారులు తెరవనున్నారని దీంతో జిల్లాలోని మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ ఒక ప్రకటనలో కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, ఎల్ఎండి గేట్లను ఎత్తివేసి కిందకు అధికారులు ప్రజాప్రతినిధులు నీళు విడుదల చేయనున్నారని దీంతో మానేరు పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ముఖ్యంగా వీణవంక జమ్మికుంట మండల ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మత్స్యకారులు చాపల వేటకు వెళ్ళొద్దని రైతులు పొలాలకు నీళ్లు పెట్టడానికి రాత్రి సమయంలో వెళ్లడం శ్రేయస్కరం కాదని తెలిపారు. వీలైనంతవరకు రైతుల తమ మోటార్లను మానేరు నుండి తీసుకొని జాగ్రత్త పడాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులకు సూచించారు. పశువుల కాపర్లు గొర్ల కాపర్లు మానేరు లోకి వెళ్లకూడదని ఏ క్షణానైనా నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఎక్కువగా ఉంటుందని ప్రజలు ఈ విషయంపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

## ప్రజల్లో చైతన్యం నింపిన గొప్ప కవి రచయిత కాళోజి

### జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండీ ఆయాజ్
### ఘనంగా కాళోజీ నారాయణ జయంతి వేడుకలు




**జమ్మికుంట, సెప్టెంబర్ 9 (నినాదం):** స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమ పోరాట యోధుడు కాళోజీ నారాయణ రావు జయంతి వేడుకలు మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయజ్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. మంగళవారం కాళోజీ నారాయణ రావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ అయాజ్ మాట్లాడుతూ 1914 సెప్టెంబర్ 9 న జన్మించిన కాళోజీ నారాయణ రావు ఆయన జీవితం కలంతో తెలుగు యాస, తెలుగు భాష మీద ఎన్నో రచనలు చేసి స్వాతంత్ర్య ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో ఆయన రచనలతో ప్రజలను చైతన్య పరిచారన్నారు. ఆయన 1992 లో పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న రెండోవ వ్యక్తిగా పేరు పొందారని, ఆయన 2002 నవంబర్ 13 న పరమపదించారని, ఆయనను గుర్తు చేసుకొనుటకు రాష్ట్ర ప్రభుత్వం ఆయన జయంతిని తెలుగు భాష దినోత్సవంగా నిర్వహించాలన్నారు. ఆయన మన మాతృభాష తెలుగు భాష గురించి ఎన్ని రచనలు చేసి, ప్రజలను ఉత్తేజ పరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ వికాస్, టౌన్ ప్లానింగ్ అధికారి శ్రీధర్, జూనియర్ అకౌంట్ ఆఫీసర్ రాజశేఖర్ రెడ్డి, టిపోబివో దీపిక, సీనియర్ అసిస్టెంట్లు భాస్కర్, వాణి, శ్రీనివాస్, శానిటరీ ఇన్స్ పెక్టర్ మహేష్, సదానందంలతో పాటు పలువురు వార్డు ఆఫీసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## అక్కన్నపేట బీజేపీ ఆధ్వర్యంలో ధర్నా

### అక్కన పేట అంబేద్కర్ చౌరస్తాలో
### కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం





**హుస్నాబాద్/ అక్కన్నపేట సెప్టెంబర్9 (నినాదం) :** అక్కన్నపేట మండల అధ్యక్షులు రామంచ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న రైతు వ్యతిరేక విధానాలకు బిజెపి ఆధ్వర్యంలో అక్కన పేట మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల అధ్యక్షులు మాట్లాడుతూ .కాంగ్రెస్ రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అలాగే .రైతులకు సన్న వడ్లు బోనస్ .ఫసల్ బీమా అమలు చేసి అలాగే .ఎలక్షన్లో ఇచ్చిన హామీలను అమలు చేసి రైతు కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు ఎప్పుడు ఇస్తారు .కౌలు రైతులకు రైతుబంధు ఎప్పుడు జమ చేస్తారు అలాగే రైతులకి యూరియా కొరత లేకుండా సకాలంలో యూరీయన్ తెప్పించి అందించే విధంగా చూడాలని స్థానిక మంత్రి రైతుల గోస కనిపిస్తే లేదా రైతులను పట్టించుకోనినీ ప్రభుత్వం గద్దె దిగాలని డిమాండ్ చేస్తున్నాం. రైతులు రోడ్డు మీదకే వస్తుంటే కాంగ్రెస్ వాళ్ళు ఒకరేమో ఇక్కడ యూరియా కొరత లేదని ఒకరు చెప్తారు కేంద్రం ఇస్తలేదని బద్నామ చేస్తారు. కేంద్రం ఇచ్చే పథకాలేమో మేమే ఇస్తున్నాం చెప్పుకుంటే పబ్బం గడుపుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ మీ మొండి వైఖరి నిరసిస్తూ ఈరోజు ఈ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ జనగామ వేణుగోపాలరావు .జిల్లా కౌన్సిల్ సభ్యులు కరుణాకంటి నరేష్. మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్ మడక రవికుమార్. %ా% మోర్చా మాజీ జిల్లా అధ్యక్షులు నూనావత్ మోహన్ నాయక్. గుగ్లులోత్ తిరుపతి నాయక్. మాజీ సర్పంచ్లు బానోత్ రవీందర్. మాలోత్ రాజ్ కుమార్ ఎల్లయ్య. బిజెపి నాయకులు తీగల శ్రీనివాస్ గౌడ్ కుంట సప్నారెడ్డి. లక్పత్ నాయక్. చందుపట్ల నాగరాజు జగదీశ్వర చారి సలేంద్ర తిరుపతి. రైనా నాయక్ కళ్యాణ్ విష్ణు సంతోష్ చౌహాన్ శ్రీధర్ రెడ్డి. స్వామి. పరశురాములు భాస్కర్ సమ్మిరెడ్డి ప్రభాకర్ రెడ్డి శ్రవణ్ ప్రభాకర్ రజినీకాంత్ మధు ప్రవీణ్ రాజు రాజు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్‌లో ఘనంగా తెలంగాణ భాష దినోత్సవ వేడుకలు

### కాళోజీ నారాయణరావు జయంతి ఉత్సవాలు
### ఉత్తమ తెలుగు ఉపాధ్యాయులకు సత్కారం
### డా.అశ్విని తానాజీ వకాడే, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు




**కరీంనగర్, సెప్టెంబర్ 9(నినాదం):**కాళోజీ నారాయణ రావు తెలంగాణ ఉద్యమానికి గొప్ప ప్రతీకని వారు ఇచ్చిన స్ఫూర్తి నేటికి కొనసాగుతున్నదని డా.అశ్విని తానాజీ వకాడే, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి , కరీంనగర్ జిల్లా క్వాలిటీ కో-ఆర్డినేటర్ అశోక్ రెడ్డి , ప్రముఖ కవి డాక్టర్. కెప్టెన్ మధుసూదన్ రెడ్డి తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో ఏసీ కళాశాలలో వేడుకగా నిర్వహించినటువంటి తెలంగాణ భాష దినోత్సవ వేడుకలకు కాళోజి నారాయణరావు జయంతి ఉత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరై మాట్లా డారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసినటువంటి కాళోజి నారాయణరావు చిత్రప టానికి పుష్పాంజలి ఘటించి వారు చేసిన సేవలను స్మరిం చుకున్నారు. కాళోజి నారాయణరావు గొప్ప ఉద్యమ కారుడని వారి యొక్క రచనల ద్వారా తెలంగాణ రాష్ట్రా న్ని మనం సాధించగలిగామని గర్వంగా తెలియ పరుస్తూ, ప్రతి ఒక్కరు కాళోజి ని స్ఫూర్తిగా తీసుకొని సమాజ అభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. వారి యొక్క పోరాట పటిమ యువతలో స్ఫూర్తినింప డమే కాకుండా నిజాం లకు వ్యతిరేకంగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేయడంలో కీలక పాత్ర పోషించారని అనడంలో ఎటు వంటి సందేహం లేదన్నారు.కాళోజి తన యొక్క రచనల ద్వారా యావత్ తెలంగాణ ప్రజానీకానికి ఆదర్శంగా నిలిచారు. వారి పేరుతో వరంగల్ లోని మెడికల్ కళాశాల నిర్వహణ కొనసాగుతుందని, జ్ఞాపకార్థం ప్రతి సంవత్స రం కాళోజీ సాహితీ పురస్కారం ప్రధానం చేయడం జరుగుతుందని చెప్పారు. విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, కాళోజి నారాయణరావు ప్రజా కవిగా ఖ్యాతి గడించారని, ప్రజల సమస్యకు తక్షణమే పరిష్కారం తెలపడానికి పొందడానికి పలు ఉద్యమాలు చేపట్టారని వారి ఉద్యమ స్ఫూర్తి తెలంగాణ రాష్ట్రానికి మూలమైనదని కొనియాడారు. ఈ సంవత్సరం సైతం వారు అందించిన స్ఫూర్తితో తెలంగాణ భాష అభివృద్ధికై అహ ర్నిశలు కృషి చేస్తున్నటువంటి ఉత్తమ తెలుగు ఉపాధ్యా యులకు సన్మానాన్ని నిర్వహించడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో తెలుగు ఉపాధ్యాయులకు, అల్ఫోర్స్ విద్యాసంస్థల్లోని తెలుగు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం చేశారు.వేడుకల సందర్భంగా ఉపాధ్యాయులు ఆలపించినటువంటి పలు తెలంగాణ జానపద గేయాలు, పల్లె వాతావరణాన్ని తలపించే కవితలు ఆలోచింప చేసాయి.అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎల్ఎండీ డ్యామ్ గేట్లు ఎత్తి దిగువకు నీటి విడుదల

### ఎల్ఎండీ 2 గేట్ల ఎత్తివేత
### 4000 క్యూసెక్కులు విడుదల చేసిన కలెక్టర్ ఎమ్మెల్యే

**కరీంనగర్, సెప్టెంబర్ 9(నినాదం) :** లోయర్ మానేరు జలాశయానికి సుమారు 8 వేల క్యూసెక్కుల ప్రవాహం వస్తుండడం, ఇప్పటికే 24.034 టీఎంసీల కెపాసిటీ గల డ్యామ్ నీటిమట్టం 23.516కు చేరుకోవడంతో మంగళవారం సాయంత్రం రెండు గేట్లు ఒక అడుగు మేర ఎత్తి 4000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. నీటి విడుదల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ, సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, సిపి గౌస్ ఆలంతో కలిసి ప్రారంభించారు. ముందుగా పూజ కార్యక్రమం ప్రారంభించి స్విచ్ ఆన్ చేసి నీటి విడుదలను ప్రారంభించారు. ఈ సీజన్ కు తాగు, సాగునీటి కొరత లేదు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ రాష్ట్రంలో వచ్చే ఏడాది సాగు, తాగునీటి కొరత లేదని మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. ఎగువ నుంచి ప్రవాహం ఎక్కువగా ఉండటంతో రెండు గేట్లు తెరిచి నాలుగు వేల క్యూసెక్కులు దిగువకు విడుదల చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో పంటలు సమృద్ధిగా పండి రైతులు ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎల్ఎండి 920 అడుగుల నీటిమట్టానికి గాను 919.40 అడుగులకు చేరింది. మొత్తం 7642 ఇన్ఫ్లో వస్తుండగా స్పిల్ వే ద్వారా 4 వేల క్యూసెక్కులు, కాకతీయ కెనాల్ కు ఐదువేల క్యూసెక్కులు నీటి విడుదల చేస్తున్నారు అన్నారు.



# రైతులకు యూరియా కష్టాలు తీరేదెన్నడు



**మిర్యాలగూడ సెప్టెంబర్ 9( నినాదం ) :** మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో యూరియా కోసం బారులు తీరిన రైతులు ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు ఇరువురు కలిసి రైతులతో మాట్లాడి వారి విషయాలను తెలుసుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల యూరియా కష్టాలు ఇంకెన్నడు తీరును అని వారు ఆవేదన వ్యక్తం చేసినారు రైతులు గంటలు తరబడి క్యూలో నిలబడి ఒక్కొక్క మనిషికి రెండు బస్తాల చొప్పున ఇవ్వడం వలన రైతులకు పూర్తిస్థాయిలో యూరియా అంధక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పునరాలోచన చేసి యుద్ధ ప్రాతిపదిక పైన ఈ రాష్ట్రానికి అవసరమైనంత యూరియా పంపించాలని వారు డిమాండ్ చేసినారు ఈ రాష్ట్రంలో రైతులు అనేక జిల్లాలలో మండలాలలో యూరియా కోసం రోజుల తరబడి పడిగాపులు కాసినా కూడా యూరియా దొరకక అనేక ఇబ్బందులకు గురవుతున్నారని వారన్నారు అక్కడికి వచ్చిన రైతులు అప్పన బోయిన వెంకటయ్య వస్కుల రవి కన్ని కంటి రామకృష్ణ అప్పన బోయిన పురుషోత్తం చింతమల రాములు గువ్వలముట్టయ్య సిహెచ్ ఆంజనేయులు బొబ్బిలి ప్రశాంత్ గువ్వల శేఖర్ ప్రతాప్ బంటు నరసయ్య వెంకన్న రామలింగయ్య లక్ష్మీ లక్ష్మమ్మ యశోద తదితర రైతులు ఉన్నారు

# కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలి

### ఏఐసీటీయు రాష్ట్ర అధ్యక్షులు అనిల్‌కుమార్




**మిర్యాలగూడ సెప్టెంబర్ 9( నినాదం ):** కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడులను వెంటనే రద్దు చేయాలని ఏఐసియుసి రాష్ట్ర అధ్యక్షులు తుడుం అనిల్ కుమార్ అన్నారు. మంగళవారంమిర్యాలగూడ మండలం యాద్గార్ పల్లి గ్రామంలో ఎస్ డి ఎన్ గార్డెన్ ఫంక్షన్ హాల్లో ఏ ఐ సి టీ యు నల్లగొండ జిల్లా జనరల్ బాడీ సమావేశం మంద అనుక్ అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథి కనీస వేతనం 30 వేల రూపాయలు అమలు చేయాలని ఈపీఎఫ్ పెన్షన్ 15 వేల రూపాయల అమలు చేయాలని మున్సిపాలిటీ గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని వారికి కనీస వేతనం 30 వేలు అమలు చేయాలని విధినిర్వాహణలో మృతి చెందిన వారికి సుప్రీంకోర్టు తీర్పును అనుసరించి ఢిల్లీ తరహాలో 30 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం రాష్ట్ర ప్రభుత్వం కల్పించాలని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు విధి నిర్వహణలో మృతిచెందితే 50 లక్షల రూపాయలు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినారు. అసంఘటిత కార్మికులకు సమగ్ర రక్షణ చట్టం రూపొందించాలని పదివేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు అన్ని ప్రభుత్వ శాఖలలో ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరినారు. పదో తేదీ నుండి 17వ తేదీ వరకు జరిగే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చినారు ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు కర్ర దానయ్య ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ ఎంసిపిఐ(యు) జిల్లా సహాయ కార్యదర్శి పోతుగంటి కాశి నాయకులు మోహన్ నాయక్ జ్యోతి శివ ఆశీర్వాదం వీరయ్య కమలమ్మ ఆదిలక్ష్మి అనసూయ సైదులు నాగయ్య మల్లేష్ రవి తదితరులు పాల్గొన్నారు .

# వనపర్తి జిల్లాలో యూరియా కొరత లేదు

**రైతులకు ప్రస్తుత అవసరాల మేరకు ఇవ్వండి**

**ఇతర జిల్లాల రైతులు యూరియా కోసం వస్తున్నారు**

**కలెక్టర్ ఆదర్శ్ సురభి**



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (నినాదం) :** వనపర్తి జిల్లాలో గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా అందుబాటులో ఉందని, రైతులు అపోహలు పడొద్దని, పంటకు రెండవసారి వేయాల్సిన యూరియా ఇప్పుడే కొని పెట్టుకోవాలని అనుకోవడం వల్ల మిగతా రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి అన్నారు. మంగళవారం వనపర్తి జిల్లా గోపాల్ పేట మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహ కార సంఘంతో పాటు శ్రీ సాయి ఫెర్టిలైజర్స్ సీడ్స్ గోదామును కలెక్టర్ తనిఖీ చేశారు. రికార్డుల ప్రకారం వాస్తవిక యూరియా నిల్వలను పరిశీలించారు. పి.ఎ.సి.ఎస్ చైర్మన్లు సకాలంలో యూరియా కొరకు డి.డి.లు కట్టి రైతులకు ఇబ్బందులు లేకుండా చూసు కోవాలని సూచించారు. అనంతరం అక్కడే రైతులతో మాట్లాడారు. అందుబాటులో ఉన్న యూరియా రైతులకు సక్రమంగా పంపిణీ చేయాలని వ్యవసాయ సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. వనపర్తి జిల్లాలో గత సంవత్సరం కంటే ఎక్కువ యూరియా వినియోగిస్తున్నారని అన్నారు. మళ్ళీ యూరియా దొరుకుతుందో లేదో అనే భయాందోళనలు పడొద్దని రైతులకు సూచిం చారు. కొంత మంది రైతులు ప్రస్తుత అవసరానికి మించి కొనడం వల్ల ఇతర రైతులకు ఇబ్బందులు కలుగుతుందన్నారు. రెండో దఫా వేయాల్సిన యూరియా సైతం ఇప్పుడే కొని పెట్టుకోవడం సరి కాదన్నారు. యూరియా పంపిణీ నిరంతర ప్రక్రియ కాబట్టి రైతులు అనవసరంగా ఆందోళన పడి ఉదయాన్నే లైన్లో వేచి ఉండాల్సిన పని లేదన్నారు. జిల్లాలో గత సంవత్సరం ఇంతకన్నా తక్కువ యూరియా ఉండిందని కానీ ఎక్కడ సమస్య తలెత్తలేదన్నారు. ఇప్పుడు ఎంత అవసరమో అంత మాత్రమే తీసుకెళ్లాలని తర్వాత మళ్ళీ తీసుకోవచ్చని రైతులకు భరోసా కల్పించారు. ప్రస్తుతం గోపాల్ పేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో 54 మెట్రిక్ టన్నుల యూరియా ఉందన్నారు. రైతులు ఎక్కువమంది రావడంతో నాలుగు స్టాక్ పాయింట్లు ఏర్పాటుచేసి పంపిణీ చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్, గోపాల్ పేట తహసీల్దార్ పాండు, ఎంపీడీవో భావన, ఏఓ కరుణశ్రీ, రైతులు కలెక్టర్ వెంట ఉన్నారు

# గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలి

**సమగ్ర ప్రణాళికను రూపొందించాలి**

**కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** గోదావరి పుష్కరాలను విజయవంతం చేయాలని ఇందు కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐడిఓసి కార్యాలయంలో గోదావరి పుష్కరాలు నిర్వహణకు శాఖల వారిగా చేయాల్సిన ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ రాజ్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, అగ్నిమాపక, వైద్య, ఆర్టీసీ, విద్యుత్తు, ఉద్యాన, ఆర్ అండ్ బి, మహిళా సంక్షేమ, జాతీయ రహదారులు, మత్స్య, దేవాదాయ తదితర శాఖల అధికారులతో మాట్లాడారు. 2027లో జరుగనున్న గోదావరి పుష్కరాల సందర్భంగా లక్షలాది భక్తులు రానున్న నేపథ్యంలో అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. ఇందుకోసం ముందుగానే భక్తులకు చేపట్టాల్సిన సౌకర్యాలపై సమగ్ర కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీరు, విద్యుత్, శానిటేషన్, వైద్య, రవాణా, భద్రత తదితర సౌకర్యాలను సమగ్రంగా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న 3 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై అంచనా నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రత్యేకంగా ఘాట్ల వద్ద శుభ్రత, భద్రతా చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సదుపాయాలు, తాత్కాలిక వసతి గృహాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసే దిశగా తక్షణం శాఖల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఇతర శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల ఉపాధ్యక్షుల ఎన్నిక



**మహాముత్తారం, సెప్టెంబర్ 9 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహా ముత్తారం బీజేపీ మండల కమిటీ ఉపాధ్య క్షులను ఎన్ను కున్నట్లు అపార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ తెలిపారు. ఉపాధ్యక్షులుగా పసుల శివ, చాట్ల అంజి బాబు, లింగమల్ల సదువలి రావు, కాల్వపల్లి వెంకటేష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి, మంథని నియోజకవర్గ ఇంచార్జి చంద్రుపట్ల సునీల్ రెడ్డి ఆదేశాల మేరకు ఎన్నిక జరిగినట్లు ఆయన తెలిపారు.

## రేణుక ఎల్లమ్మ ఆలయ కమిటీ చైర్మన్ గా మధుకర్



**మహాముత్తారం సెప్టెంబర్ 9 (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండల కేంద్రంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయ ఆలయ కమిటీ చైర్మన్గా వేముల మధుకర్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం గౌడ కుల సంఘం సమావేశం ఏర్పాటు చేసుకుని కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## పశువుల అక్రమ రవాణాను అడ్డుకున్న పోలీసులు



**మునుగోడు సెప్టెంబర్ 8 (నినాదం) :** మునుగోడు నియోజకవర్గం యాదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండల కేంద్రంలోని మధ్యాహ్నం 1:30 గంటలకు బ్లూ కోల్ట్ - ఎల్ వలిగొండ ఎక్స్ రోడ్ దగ్గర వాహనాలు తనిఖీలు చేస్తుండగా మధ్యాహ్నం 2: 00 గంటల సమయంలో, ఒక డీసీఎం వ్యాన్ నెంబర్ టీ ఎస్ 29 వి 2041 గల దానిని తనిఖీ చేయగా, అందులో మొత్తం 40 పశువులు ఉన్నాయి. ఎద్దులు (20), ఆవులు (20) అట్టి పశువులను సూర్యాపేట సంత నుండి కొనుగోలు చేసి బహదూర్ పురం హైదరాబాద్ కు తరలిస్తుండగా, పట్టుకోవడం జరిగింది. ఎండి ఇస్మాయిల్, అహ్మద్, వయస్సు: 50 సంవత్సరాలు పోలీసు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## యూరియా కొరతపై మంత్రి తుమ్మల కలిసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ సెప్టెంబర్ 9(నినాదం):** యూరియా కొరతపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావును కలిసి యూరియా కొరత తీర్చాలని గురువారంలోగా యూరియా కొడతా తీరుస్తామని మంత్రి నుండి హామీ వచ్చినట్లు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు ఉదయం హైదరాబాద్ లోని సెక్రటేరియట్ నందు మరోసారి యూరియా కొరతపై రైతుల సమస్యలపైత్వరగా యూరియా సమస్యను నియంత్రించాలని మంత్రి గారికి విన్నపించడంతో గురువారం వరకు సమస్యను పూర్తిగా తీర్చేందుకు రైతులకు కావాల్సినంత యూరియాను సమకూర్చుతా మని మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర్ రావు హామీ ఇవ్వడం జరిగింది. ఆయన తెలిపారు.

### అర్ధరాత్రి గ్యాంగ్ వార్

## రెండు వర్గాల మధ్య ఘర్షణ



**కోదాడ, సెప్టెంబర్ 8 (నినాదం):** అర్ధరాత్రి నడిరోడ్డుపై ఇరువర్గాలకు చెందిన యువకులు విచక్షణారహితంగా దాడి చేసుకున్నారు. ఈ సంఘటన కోదాడ మండలం గుడిబండ గ్రామంలో సోమవారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. తొగర్రాయి గుడిబండ గ్రామాలకు చెందిన యువకులు ఒకరిపై ఒకరు పిడి గుద్దులతో, రాళ్లతో దాడి చేసుకు న్నారు.. ఈ ఘటన అర్ధరాత్రి ఒంటి గంట ప్రాంతంలో జరిగింది. దాడికి సంబంధించిన దృశ్యాలు సిసి కెమెరాలో రికార్డు అయ్యాయి. దాడి జరుగుతున్న సమయంలో రహదారిపై వాహనాల రాకపోకలకు సైతం ఇబ్బందులు ఏర్పడ్డాయి. చుట్టుపక్కల వారు గమనించి గొడవ పడుతున్న వారిని విడిపించే ప్రయత్నం చేశారు..

**కేసు నమోదు చేసిన పోలీసులు....**

గుడిబండ గ్రామానికి చెందిన సోమపంగుప్రసాద్, కొండపల్లి రాజేష్ ,కొండపల్లి రాకేష్, తొగర్రాయి గ్రామానికి చెందిన తిరుపతయ్యా లు మద్యం తాగుతూ ఉండి మేళ్లచెరువు రోడ్డు మీద ఉన్న గుడిబండ గ్రామానికి చెందిన కలకొండ గోపి, సంపంగి జీవన్ ల తో గొడవ పడి కత్తితో దాడి చేయగా కలకండ గోపి పొట్ట మీద జీవన్ కు గాయాలు అయినట్లు రూరల్ ఎస్సై తెలిపారు.

### విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే

## మంచి భవిష్యత్తు ఉంటుంది



**మిర్యాలగూడ సెప్టెంబర్9( నినాదం) :** విద్యతోపాటు క్రీడ ల్లో రాణించినట్లయితే మంచి భవి ష్యత్ ఉంటుందని మిర్యా లగూడ డిఎస్పి రాజశేఖర్ రాజు అన్నారు. మంగళవారం అవంతి పురం ఎస్టి గురుకుల పాఠశాల లో గేమ్స్ ఫెడరేషన మిర్యాల గూడ నియోజ కవర్గస్థాయి పాఠ శాలల క్రీడోత్స వాలను విచ్చేసి ప్రారంభించారు. మాట్లాడుతూ చిన్న వయసు నుంచే విద్యార్థు లు క్రీడల పట్ల మక్కువ పెంచు కోవాలని క్రీడలు మీ జీవితంలో భాగం చేసుకో వాలని గెలుపోట ములు సహజ మని వాడిన అధికమించి మీరు ఉన్నత శిఖ రాలను అందుకోవా లని క్రీడల ద్వారా జీవితంలో క్రమశిక్షణ అలవర్చుకోవాలని కోరారు. జిల్లా సెక్రటరీ దగ్గు పాటి విమ ల మేడం మాట్లాడుతూ జిల్లా లో మొట్టమొదటి నియోజకవర్గ స్థాయి క్రీడలను నిర్వహిస్తున్నం దుకు మిర్యాలగూడ నియోజక వర్గ వ్యాయామ ఉపాధ్యాయుల ను అభినందిస్తూ వచ్చినటువం టి క్రీడాకారులకు ఎమ్మెల్యే సహకారంతో చక్కని భోజనం మరియు గిఫ్ట్ లు ఏర్పాటుచేసిన మిర్యాలగూడ ఎస్జీఎఫ్ టీమ్‌కు అభినందన తెలియజేశారు కార్య క్రమం లోఎజిఎఫ్ మిర్యాలగూడ నియోజకవర్గ కన్వీనర్ శోభా రాణి మిర్యాలగూడ ఎమ్మార్వో సురేష్ పట్టణ కాంగ్రెస్నాయకులు వేణుగోపాల్ రెడ్డి, ఆలగడప గజిటెడ్ హెడ్ మాస్టర్ వెంకట రెడ్డి, గారు పిజి పేట జిల్లా అధ్యక్షులు సురేందర్ రెడ్డి , సీనియర్ వ్యాయమ ఉపాధ్యా యులు పి సైదులు పాల్గొన్నారు.

## ఘనంగా కాలోజి నారాయణరావు జయంతి వేడుకలు



**నల్లగొండ ప్రతినిధి సెప్టెంబర్ 9 (నినాదం) :** "పుట్టుక నీది చావు నీది, బ్రతకంతా దేశానిది "అని చాటి చెప్పడమే కాకుండా, తన జీవితాన్ని తెలంగాణకు అంకితం చేసిన "ప్రజాకవి" కాలోజీ నారాయణరావు మహనీయుడని ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి ,నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి అన్నారు. మంగళవారంకాళోజి నారాయణరావు 111వ జయంతిని పురస్కరించుకొని నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన కాళోజి నారాయణరావు చిత్రపటానికి ఆయన పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాళోజి నారాయణరావు తన రచనల ద్వారా నిజాం నిరంకుశ పాలనను, దమన నీతిని ఎండగట్టారని, నిజాం రజాకార్ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన స్వతంత్ర సమరయోధుడు అని కొనియాడారు .అలాంటి మహానుభావుడి జన్మదినాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ భాష దినోత్సవం గా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయ ఏవో మోతిలాల్, ఆయా విభాగాల అధిపతులు, సిబ్బంది హాజరయ్యారు.

## పుస్తక పఠన నైపుణ్యం అలవర్చుకోవాలి : మండల విద్యాధికారి పాతులోతు ధారాసింగ్



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 9 (నినాదం) :** విద్యార్థులు పాఠశాల స్థాయి నుండి పుస్తక పఠన నైపుణ్యాన్ని అలవర్చుకోవాలని మండల విద్యాధికారి పాతులోత్ ధారాసింగ్ అన్నారు. మంగళవారం ఆత్మకూరు మండలం ఏనుబాముల ఉన్నత పాఠశాల విద్యార్థులకు పిల్లలమర్రి పిన వీరభద్ర కళాపీఠం వ్యవస్థాపకులు శీలా అవిలేను ఆగస్టు 29 వ తేదీన తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రతిభ పరీక్షలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు,60 పుస్తకాలను బహుమతిగా అందజేశారు. అనంతరం గ్రంథాలయ పుస్తకాలను పాఠశాలకు తీసుకురావడంలో కృషి చేసిన తెలుగు ఉపాధ్యాయుడు దేవరాజును శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు భరణి కుమార్, శ్రీనివాస్, ఝాన్సీ, మహాలక్ష్మి ,వెంకన్న ,నాగరాజు, రాజ్యలక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## మద్ది మేడారం ఆలయ ప్రధాన పూజారి మృతి



**నల్లబెల్లి సెప్టెంబర్9( నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో నాగరాజు పల్లి గ్రామం మద్ది మేడారం సమ్మక్క, సారలమ్మల ప్రధాన పూజారి దరిశెట్టి సమ్మయ్య (80) మంగళవారం రోజున అనారోగ్యంతో మృతి చెందాడు. ఈయన గత 45 సంవత్సరాల నుంచి మద్ది మేడారం జాతరలో పూజ కార్యక్రమాలు నిర్వహిస్తున్నాడు. రెండు సంవత్సరాలకు ఒకసారి నిర్వహించే అమ్మవార్ల మహా జాతరలో ఎంతో నిష్టతో పూజల్లో పాల్గొనే వాడు. సమ్మయ్య అకాల మరణంతో గ్రామంలో విషాదఛా యలు అలుముకున్నాయి. గ్రామస్తులు, భక్తులు పూజారి మర ణంతో కన్నీటి పర్యంతమవుతున్నారు. సమ్మయ్య అంత్యక్రియలను గుండ్ల పహాడ్ లో నిర్వహించ నున్నట్లు ఆయన పెద్ద కుమారుడు నాగరాజు తెలిపారు.

## బిఆర్ఎస్ కార్యకర్తను పరామర్శించిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (నినాదం) :** పెద్దమందడి మండలం అల్వాల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త అఖిల్ పాషా లివర్ సంబంధింత వ్యాధితో బాధపడుతున్నాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మంగళవారం వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో వారి నివాసానికి వెళ్ళి అఖిల్ పాషాను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని మనోధైర్యం కల్పించారు. మెరుగైన వైద్యం కోసం అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి వెంట నందిమల్ల అశోక్, నిరంజన్ ఉన్నారు.

## మాజీ మంత్రి సతీమణి వర్ధంతిలో నాయకులు

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 9 (నినాదం):** మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గ కేంద్రంలోని ప్రేమ్ రంగా గార్డెన్స్ లో మంగళవారం మాజీ మంత్రి లక్ష్మారెడ్డి సతీమణి చర్లకోల శ్వేత ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు

### ఎమ్మెల్సీ రవీందర్ రావు చేతుల మీదుగా

## "నిక్షయ్ మిత్ర" సర్టిఫికెట్స్ పంపిణీ





**మహబూబాబాద్ సెప్టెంబర్ 9 (నినాదం):** క్షయ వ్యాధిగ్రస్తులకు "న్యూట్రిషన్ కిట్స్" అందించిన, కాలోజీ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు "కాళోజీ జయంతి" సందర్భంగా "నిక్షయ మిత్ర" పత్రాలను శాసనమండలి సభ్యులు తక్కెళ్లపల్లి రవీందర్ రావు అందించారు. ఎన్టీఆర్ స్టేడియంలో కాలోజి నారాయణ జయంతి కార్యక్రమం లో భాగంగా ఏర్పాటుచేసిన సమావేశంలో శాసన మండలి సభ్యులు తక్కెళ్ళపల్లి రవీంద్రావు మాట్లాడుతూ, క్షయ వ్యాధిగ్రస్తు లకు న్యూట్రిషన్ కిట్లు అందించిన కాళోజి వాకర్స్ సభ్యులను అభినందించారు. సమాజంలో సమస్యలు గుర్తించి సమాజ సేవ చేస్తున్న కాళోజీ వాకర్స్ సభ్యులని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. క్షయ వ్యాధిగ్ర స్తులు ఆరు నెలలు క్రమం తప్పకుండ మందులు వాడటం, సరైన అవగాహనా కలిగి ఉంటే క్షయ వ్యాధిని నిర్మూలించవచ్చని తెలిపారు. వీటితోపాటు న్యూట్రిషన్ ఆహారం తీసుకున్నట్లయితే ఆరోగ్యానికి మంచి జరుగుతుంది సూచించారు. క్షయ వ్యాధి ప్రోగ్రామ్ అధికారి డా. విజయ్ కుమార్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, మాజీ కౌన్సిలర్ ఎడ్ల వేణు, "కాళోజి వాకర్స్ సభ్యులు": డోలి సత్యనారాయణ, పట్టాభి, లక్ష్మయ్య, సోమా విష్ణువర్ధన్, మైస నాగయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆపద్బాంధవుడు నల్లమోతు సిద్దార్థ

**భాస్కర్ కుటుంబానికి యువనేత భరోసా**

**కుటుంబ సభ్యులకు రూ.50,000 తక్షణ ఆర్థిక సాయం**

**కుమార్తెల ఉన్నత చదువులకు సహకరిస్తాం**



**మిర్యాలగూడ సెప్టెంబర్ 9( నినాదం ):** నల్లగొండ జిల్లాలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రముఖ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టు, టీవీ-5 రిపోర్టర్ దండ భాస్కర్ (52) కుటుంబానికి బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్దార్థ బాసటగా నిలిచారు. గత శుక్రవారం అర్ధరాత్రి ఒక్కసారిగా గుండెపోటు రావడంతో హఠాన్మరణం చెందిన సిటీ కేబుల్ భాస్కర్ కుటుంబ సభ్యుల పట్ల యువనేత ఆపద్బాంధవుడయ్యారు. మంగళవారం ఈదులగూడెంలోని భాస్కర్ నివాసానికి నల్లమోతు సిద్దార్థ వెళ్ళారు. భాస్కర్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి నివాళి అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. భాస్కర్ కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా రూ. 50,000 వేలు ఆర్థిక సాయం అందజేసి మానవత్వానికి ప్రతీకగా నిలిచాడు. అంతేగాకుండా, భాస్కర్ కుటుంబానికి అండగా నిలుస్తామని చెప్పారు. భాస్కర్ కుమార్తెల ఉన్నత చదువుల కోసం మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు సంపూర్ణ సహకారం అందిస్తారని వెల్లడించారు. భాస్కర్ అకాల మరణం తనను ఎంతో బాధించిందన్నారు. మీడియా రంగం భాస్కర్ రూపంలో గొప్ప జర్నలిస్టును కోల్పోయిందని అన్నారు. యువ జర్నలిస్టులు భాస్కర్ ను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. భాస్కర్ కుటుంబ సభ్యులకు వెన్నుదన్నుగా నిలుస్తామని నల్లమోతు సిద్దార్థ భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పల్నాటి జానకి రెడ్డి , ప్రశ్నా శ్రీనివాసరెడ్డి, మన్నెం శ్రీనివాసరెడ్డి, రెడబోతు సంతోష్ రెడ్డి, షోయబ్ , పిన్నబోయిన శ్రీనివాస్ యాదవ్, ఎలక్ట్రానిక్, ప్రింట్ మీడియా జర్నలిస్టులు, తదితరులు ఉన్నారు.

## కాళోజి జయంతి వేడుకలు



**సూర్యాపేట ప్రతినిధి సెప్టెంబర్ 9 (నినాదం) :** సూర్యాపేట పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం కాళోజి111 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పెరుమాళ్ళ యాదయ్య ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడారు. సమకాలిన సమాజంపై ఆయన ప్రభావం అపారమైనదని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు లాంటివారు కాళోజి అంటే అమితమైన గౌరవ అభిమానాలు చూపే వారని తెలిపారు. తన జీవితకాలంలో జరిగిన ప్రతి ఉద్యమాన్ని తన ఊపిరిగా మార్చుకున్నారని గుర్తు చేశారు. వీడిఎస్ ప్రసాద్, సైదులు ,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చికూరి కృష్ణ, నవీన్ కుమార్ ,ప్రతాప్, గురువయ్య, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

# పూసాల రజిత న్యాయ పోరాటం

**మంథని మున్సిపల్ కార్యాలయం ఎదుట బైఠాయింపు**

**మద్దతు తెలిపిన సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్**



**మంథని టౌన్ సెప్టెంబర్ 09 (నినాదం):** మంథని మెప్మా సీఈవో బంధం లావణ్య మెప్మాలో పనిచేస్తున్న పూసాల రజితను అక్రమ తొలగింపును నిరసిస్తూ మంగళ వారం పూసాల రజిత మహిళా సభ్యులతో కలిసి మంథని మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ మంథని మెప్మాలో గత ఐదు సంవత్సరాలుగా పూసల రజిత టివిఎఫ్ ఆర్ పి గా నిస్వార్థంగా పనిచేస్తున్నారని ఆమెను అక్రమంగా ఎలాంటి సమాచారం లేకుండా తొలగించడం అన్యాయమన్నారు. తనను ఆర్పి గా నియమిస్తామని చెప్పి తొలగించడం అన్యాయమని అన్నారు. ఐదు సంవత్సరాలుగా పనిచేసిన ఆమెను కాదని కొత్తవారికి అవకాశం ఇవ్వడం సరికాదని అన్నారు. ఆమెతో సర్వే తో పాటు ఆడిట్ రికార్డులను రాయించుకొని తీరా ఆమెను తప్పించడం శోచనీయమని అన్నారు. మెప్మా సీఈఓ వెంటనే స్పందించి పునరాలోచన చేసి పూసల రజిత కుటుంబం రోడ్డున పడకుండా ఆమెను విధుల్లోకి తీసుకొని న్యాయం చేయాలని లేని పక్షంలో ఆమెకు న్యాయం జరిగే వరకు సిఐటియు పక్షాన పోరాడుతామని డిమాండ్ చేశారు.

**తెలంగాణ ప్రజల గుండెల్లో**

# గుర్తుండిపోయే వ్యక్తి కాళోజీ

**-మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్**

**-మున్సిపల్ కార్యాలయంలో కాళోజీ జయంతి వేడుకలు**



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 09 (నినాదం):** తెలంగాణ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా ఎప్పటికీ గుర్తుండి పోయేవ్యక్తి ప్రజాకవి,తెలంగాణ ఉద్యమ కారుడుస్వర్గీయశ్రీ కాళోజీ నారాయణరావుఅని మున్సిపల్ కమిషనర్ తిప్పరాజు రమేష్ కొనియాడారు. మంగళ వారం సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయంనందు నిర్వహించిన స్వర్గీయ కాళోజీ నారాయణ రావు 111వ జయంతివేడుకలలో భాగంగావారి చిత్రపటానికి పూలమాలవేసినివాళులర్పించారు.అనంతరం ఆ యన మాట్లాడుతూ, విద్యార్థి దశ నుండే నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. అరాచకపాలనకి వ్యతిరేకంగా అతనుకలమెత్తి ,ప్రజాస్వామ్యం వైపు విభజనకి పోరాదారని,అతని జన్మదినాన్ని తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ భాషా దినోత్సవంగా చేసి గౌరవించిన ఘనత అని అన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది రాజు, రమేష్, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్లో ఘనంగా తెలంగాణ భాషా దినోత్సవ వేడుకలు



**సుల్తానాబాద్, సెప్టెంబర్ 09(నినాదం):** ప్రజాకవి,ఉద్యమకారుడు స్వర్గీయ కాళోజి నా రాయణరావు పుట్టిన రోను పురస్కరించుకొని సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామం లోని మోడల్ స్కూల్లో మంగళ వారంవిద్యార్థిని విద్యా ర్థులు పాటలు, నృత్యా లు, బుర్రకథ, పరమా నంద శిష్యు లు, తెలంగాణా పదాలు, తెలంగాణ సామెతలు వివిధ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మోడల్ స్కూల్ వైస్ ప్రిన్సిపాల్ కొం డయ్య మాట్లాడుతూ పుట్టుక నీది చావు నీది బ తుకంతా దేశానిది అంటూ తన జీవితాన్ని ధారపో సిన ప్రజాకవి కాళోజీ అని కొనియాడారు.ఈ కార్య క్రమంలో తెలుగు ఉపాధ్యాయులు శ్రీలత, స్వప్న, పూర్ణచందర్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మతిభ్రమించి మాట్లాడుతున్నడు

**ఎల్లంపల్లి ప్రాజెక్టును కట్టింది శ్రీపాదరావు అనడం విడ్డూరమే**

**ప్రాజెక్టులను పూర్తి చేసిన చరిత్ర మాజీ సీఎం కేసీఆర్‌దే**

**గవర్నర్..రాష్ట్రపతి స్పందించి ప్రభుత్వాన్ని రీకాల్ చేయాలే : మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని టౌన్ సెప్టెంబర్ 09 (నినాదం):** రాష్ట్రాన్ని ముందుకు నడిపించాల్సిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మతి భ్రమించి మాట్లాడుతున్నాడని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అసహనం వ్యక్తం చేశారు. మంగళవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 23నెలల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తిట్టడం, ఒర్రడం తప్ప ఒక్క మంచి మాట మాట్లాడలేదని ఎద్దేవా చేశారు. ఎప్పుడు మాట్లాడినా హైట్‌ల గురించి వెయిట్ గురించి తప్పితే మరోమాట లేదని, అసలు మీ హైట్‌కు తగ్గ మెదడు ఉందా అని ఆయన ప్రశ్నించారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఎచ్చికూతలు కూస్తుంటే చూస్తూ ఊరుకోలేక, ఈ సమాజం కోసం ఆలోచన చేసే వ్యక్తిగా మాట్లాడవలసి వస్తుందన్నారు. హైదరాబాద్ నీళ్లు మూసి నది కి వెళ్లే కార్యక్రమ శంఖుస్థాపనలో ముఖ్యమంత్రి మాట్లాడిన తీరు ఆయన అవివేకానికి నిదర్శనమన్నారు. ఎల్లంపల్లి ప్రాజెక్టు కట్టింది శ్రీపాదరావు అని, కాళేశ్వరం ప్రాజెక్టు కూలిపోయిందంటూ మాట్లాడారని, అసలు ఎల్లంపల్లి ప్రాజెక్టుపై పూర్తిగా ముఖ్యమంత్రికి అవగాహన లేకపోవడం బాధాకరమన్నారు. 2004లో ఎల్లంపల్లి ప్రాజెక్టు పనులు ప్రారంబిస్తే 2016లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పూర్తి చేశారని గుర్తు చేశారు. 1999 ఏప్రిల్ 13న శ్రీపాదరావు మృతి చెందితే ఎల్లంపల్లి ప్రాజెక్టును ఎలా కట్టారో చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి మాట్లాడే సమయంలో పక్కనే ఉన్న మంత్రి అయినా చెప్పాలి కదా అది శ్రీపాదరావు కట్టించలేదని, అంటే చదువుకున్న మేధావి అని పక్కన ఉండే మంత్రికి కూడా తెలివి, జ్ఞానం లేదని తెలుస్తోందన్నారు. ముఖ్యమంత్రితో పాటు మంత్రివర్గంలో ఉన్న వారికి తెలివి లేదని తేలిందని విమర్శించారు. కాళేశ్వరం కూలిపోయిందని పదే పదే అంటున్న ముఖ్యమంత్రి ఇక్కడి వచ్చి చూస్తారా అని సవాల్ చేశారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీవద్దకు వచ్చి ఏం డ్యామేజ్ అయిందో చూపించాలని ప్రశ్నించారు. ముఖ్యమంత్రిగా ఆనాడు కేసీఆర్ ఎల్లంపల్లి ప్రాజెక్టును పూర్తి చేశారని, నందిమేడారం గాయత్రీ పంపు హౌజ్ పూర్తి చేసి అక్కడి నుంచి మిడ్ మానేరు, కొండపోచమ్మ, రంగనాయక్ సాగర్, మల్లన్న సాగర్, అన్నపూర్ణ రిజర్వాయర్‌లను ఎస్సారెస్పీ వరద కాలువలో కలిపిన చరిత్ర కేసీఆర్‌దేనన్నారు. ఈనాడు అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పాలకులు తెల్లకల్లు తాగిన కోతుల్లా ఎగురుతున్నారని ఎద్దేవా చేశారు. ఇప్పటి వరకు ఇచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని, గొప్ప ప్రాజెక్టులను నిర్వీర్యం చేశారని, ఎక్కడ ఐదు వందల బోనస్ ఇవ్వాల్సి వస్తుందోనని యూరియా కొరత సృష్టించారని ఆయన ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రివర్గ వ్యవహారంపై బారత అత్యున్నత స్థానమైన ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా, గవర్నర్‌లు స్పందించి ఈ ప్రభుత్వాన్ని రీకాల్ చేయాలని ఆయన కోరారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తన జీవితాన్ని త్యాగం చేసి ప్రపంచమంతా తిరిగి మనకు ప్రజాస్వామ్యం అందించారని, అలాంటి ప్రజాస్వామ్యాన్ని అపహస్యం చేస్తున్నారని ఆయన వాపోయారు. సంవిధాన్ బచావ్ అంటూ దేశమంతా తిరుగుతున్న రాహుల్ గాంధీ తెలంగాణాపై దృష్టిపెట్టాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలకులకు పాలన చేతకాకపోతే ప్రజలకు క్షమాపణ చెప్పాలని ఆయన అన్నారు. సమాజం తిరుగబడకముందే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కళ్లు తెరిచి మంచిగా మాట్లాడాలని, పక్కన తెలివి కల వారిని కూర్చోబెట్టుకోవాలని హితవు పలికారు.

# ఘనంగా ప్రజాకవి కాళోజి జయంతి వేడుకలు



**మంథని టౌన్ సెప్టెంబర్ 09 (నినాదం):** మంథని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఐక్యూఏసీ, ఎన్ఎస్ఎస్ ,తెలుగు విభాగం ఆధ్వర్యంలో కళాశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ పరిషయ్య అధ్యక్షతన తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచిన ప్రజాకవి సామాజిక ఉద్యమ కారుడు కాళోజి నారాయణ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ పరిషయ్య మాట్లాడుతూ తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో కాళోజి రచనలు ఎంతగానో ఉపయోగపడ్డాయని ఆయన తెలిపారు. తెలంగాణ భాష అభివృద్ధికి కాళోజి చేసిన సేవలు మరువలేనివని విద్యార్థులకు తెలియజేశారు. తెలుగు అధ్యాపకురాలు మానస మాట్లాడుతూ కాళోజీ నారాయణరావు పుట్టినరోజును తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపు కుంటున్నామని, కాలోజీ తెలంగాణ భాషాభివృద్ధికి అహర్నిశలు కృషి చేశారని ఆయన కృషికి గాను భారత ప్రభుత్వం పద్మవిభూషణ్ పురస్కారంతో గౌరవించిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూఏసీ కోఆర్డినేటర్ కృష్ణ, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ లక్ష్మీనారాయణ, అధ్యాపకులు అమర్నాథ్, ముకుందం, దుర్గం కృష్ణ, శేఖర్, శ్రీధర్, ఫర్జానా,రజిత, విద్యార్థులు పాల్గొన్నారు.

**ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో**

# కాళోజి జయంతి వేడుకలు



**మంథని టౌన్ సెప్టెంబర్ 09 (నినాదం):** మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కోట ఉష ఆధ్వర్యంలో ప్రజా కవి కాళోజీ నారాయణరావు జయంతి వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ మాండలికంలో సామాజిక రచనలు చేస్తూ తెలంగాణ ప్రజలను సామాజికంగా మేలుకొలిపిన గొప్ప ప్రజాకవి కాళోజీ నారాయణరావు అని ఆయన కవితలు తెలంగాణ కోసం చేసిన పోరాటాలు ఆయన తన జీవితాన్ని తెలంగాణ కోసం త్యాగం చేసిన విధానాన్ని విద్యార్థులకు వివరించారు.. ప్రతి ఒక్కరు కాళోజీని ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పివో శ్రీనివాస్ అధ్యాపకులు రాజ్ కుమార్, రాఘవేంద్రచారి,జ్యోతి,పాషా, మంజుల, శైలజ, శేఖర్, మనోహర్, శ్రీధర్,అరవింద్, స్మిత,రేణుక, సమ్మయ్య, సుదర్శన్,సరేందర్, కృష్ణ ,వాసీద్ పాల్గొన్నారు.

# మహనీయుల బాటలో నడవాలి





**బీసీ గురుకులాల ఆర్సిఓ శ్రీధర్**

**అసిఫాబాద్,ఆగస్టు9 (నినాదం):** మహనీయులను స్ఫూర్తిగా తీసుకొని వారి బాటలో నడవాలని మహాత్మా జ్యోతిబాపూలే గురుకులాల రీజినల్ కోఆర్డినేటర్ శ్రీధర్ అన్నారు. ప్రజా కవి కాళోజి జయంతిని పురస్కరించుకొని ఆసిఫాబాద్ మండలంలోని బాబాపూర్ ఎం జె పి బాలికల గురుకుల పాఠశాలలో నిర్వహించిన తెలంగాణ భాష దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ యాస భాష అభివృద్ధి కోసం కాళోజీ తినలేని కృషి చేశారని తెలిపారు. ఆయన రచనలతో ఎంతోమంది చైతన్యవంతులు అయ్యారని గుర్తు చేశారు. నేటి విద్యార్థులు ఆయన రచనలను అనుసరించి ముందుకు సాగాలని సూచించారు. అంతకుముందు పాఠశాలలోని వంటగదిని స్టోర్ రూమ్ ను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి సిబ్బందితో సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న విద్య, వసతులపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సుకన్య, ఉపాధ్యాయురాలు, సిబ్బంది ,విద్యార్థులు పాల్గొన్నారు.

# స్వదేశీ వస్తు జాగరణ మంచ్ పై విద్యార్థులకు అవగాహన




**మంథని టౌన్ సెప్టెంబర్ 09 (నినాదం):** మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలుర కళా శాలలో స్వదేశీ వస్తు జాగరణ మంచ్ పేరిట మంగళవారం బిజెపి మంథని పట్టణ అధ్యక్షుడు సబ్బాని సంతోష్ ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపాల్ కోట ఉష, అధ్యాపకుల సహకారంతో బిజెపి నాయకులు అవగాహన సదస్సును ఏర్పాటు చేసి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కొండపాక సత్య ప్రకాష్ మాట్లాడుతూ మన దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరించాలన్న, దేశ యువతకు నిరుద్యోగ సమస్య తగ్గి ఉద్యోగాలు లభించాలన్న, మన దేశం ప్రపంచ ఆర్థిక రంగం లో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన దేశంగా మారాలన్న ప్రతి భారతీయుడు ఈ దేశంలో తయారు చేయబడ్డ వస్తువులను వాడడం వల్లనే సాధ్యమవుతుందని ఆయన తెలిపారు. అలాగే భారతదేశం ప్రపంచంలోనే అత్యంత శక్తి వంతమైన అతిపెద్ద మానవ వనరులు,సహజ సంపద కలిగిన దేశమని అనేక రంగాలలో ప్రావీణ్యం ఉన్న యువతకు ప్రభుత్వం ఆర్థికంగా సహాయం అందిస్తూ మేక్ ఇన్ ఇండియా పేరిట స్వదేశీ ఉత్పత్తులను తయారు చేస్తూ ప్రపంచానికే అత్యధిక వస్తువులను సరఫరా చేసే దేశంగా భారతదేశాన్ని ప్రధాని నరేంద్ర మోదీ తీర్చిదిద్దారని ఆయన తెలిపారు. అంతేకాకుండా వస్తువులపై జీఎస్టీని తగ్గిస్తూ దేశ ప్రజలకు ప్రతి నిత్యవసర వస్తువు చేరువయ్యేలాగా చేశారని ఆయన అన్నారు.

ప్రతి పౌరుడు ఏ వస్తువు కొనాలన్నా ముందుగా మేడిన్ ఇండియా లేదా మేక్ ఇన్ ఇండియా వస్తువులనే ప్రప్రథమంగా ఎంచుకోవాలని సూచించారు. దీనివల్ల మనదేశ కంపెనీలు బాగుపడతా యని తద్వారా మన దేశంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన అన్నారు. విదేశీ వస్తువులను కొనడం వల్ల మన దేశం ఆర్థికంగా నష్టపోవడమే గాక దేశ యువతకు నిరుద్యోగ సమస్యలు ఎదురవుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మల్లేష్ ,సామల అశోక్, వోడ్నాల శ్రీనివాస్,గుడ్ల గురువేష్, సదానందం పాల్గొన్నారు.

# జైనూర్‌లో సాండ్ బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

**కలెక్టర్ వెంకటేష్ ధోత్రే**



**ఆసిఫాబాద్ ,సెప్టెంబర్ 9 (నినాదం):** జిల్లాలో ఇసుక లభ్యతపై క్షేత్రస్థాయిలో విచారణ జరిపి నివేదిక రూపొందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఉన్నారు. మంగళ వారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డేవిడ్‌తో కలిసి జిల్లాలోని నదులు, వాగులు, చెక్ డ్యాములు, ప్రాజెక్టులు, చెరువులలో ఇసుక లభ్యతపై రెవెన్యూ, గనులు భూగర్భ శాఖ, నీటిపారుదల శాఖ, నీటి వనరుల శాఖ, అటవీశాఖ, రోడ్లు భవనాల శాఖ అధికారులతో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇసుక లభ్యతపై సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి పూర్తి వివరాలతో నివేదిక రూపొందించాలని తెలిపారు. జిల్లాలోని నదులు, వాగులు, చెక్ డ్యాములు, చెరువులు, ప్రాజెక్టులలో ఉన్న ఇసుక లభ్యతలు అంచనా వేయడానికి, సంబంధిత శాఖల అధికారులు ఉమ్మడిగా క్షేత్రస్థాయిలోకి వెళ్లి లభ్యతపై అంచనాలు రూపొందించి ఈ నెల 20వ తేదీలోగా నివేదికలు సమర్పించాలని తెలిపారు. నివేదిక వివరాలను పబ్లిక్ డొమైన్ లో ఉంచి అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా సర్వే కమిటీ నివేదికను టి.జి.ఎం.డి.సి. పంపించడం జరుగుతుందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని తెలిపారు. జిల్లాలోని జైనూర్ లో సాండ్ బజార్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ ఎ.డి. గంగాధరరావు, నీటిపారుదల శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గుణవంత రావు, భూగర్భ నీటి వనరుల శాఖ, అటవీ, రోడ్లు భవనాల శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే... రాజ మార్గం



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, సెప్టెంబర్ 09(నినాదం):** జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ జిల్లాలో ఈ నెల 13వ తేదీన జరుగనున్న "జాతీయ లోక్ అదాలత్"ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు. మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. వివాదాలు అనేవి పెంచుకోవాలనుకుంటే జీవితకాలం కొనసాగుతాయనీ, ఇంతటితో కలిసుందా మని ఒక నిర్ణయానికి వస్తే ఇప్పుడే అవి సమసి పోతాయన్నారు. రాజీమార్గమే రాజమార్గమని జిల్లా ఎస్పీ తెలిపారు. జాతీయ లోక్ అదాలత్ సందర్భంగా జిల్లాలో వివిధ రకాల రాజీపడదగు కేసులలోని కక్షిదారులకు విజ్ఞప్తి చేస్తూ ఈ ప్రకటనను విడుదల చూస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉచిత న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 13 వ తేదీన ఆసిఫాబాద్, సిర్పూర్ (టీ) కోర్టులలో "జాతీయ లోక్ అదాలత్" కక్షిదారులకు అందుబాటులో ఉంటుందని తెలిపారు. కేసులు ఉన్నవారు రాజీ చేసుకొని కోర్టుకు హాజరైనట్లయితే ఆ కేసులను పూర్తిగా క్లోజ్ చేస్తామని తెలిపారు. యాక్సిడెంట్ కేసులు, వ్యక్తుల పై దాడి చేసే కేసులు, చీటింగ్ కేసులు, వివాహ బంధానికి సంబంధించిన కేసులు, చిన్న చిన్న దొంగతనం కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు మరియు ఇతర రాజీ పడదగు కేసులను ఈ నేషనల్ లోక్ అదాలత్ లో రాజీ చేసుకోవచ్చని ఎస్పీ తెలిపారు. ఈ లోక్ అదాలత్‌ను వినియోగించుకోవాలనుకునేవారు సంబంధిత పోలీస్ స్టేషన్లలో లేదా కోర్టు కానిస్టేబుళ్ళను సంప్రదించాలని తెలిపారు.

**ప్రజా హృదయాలు హత్తుకునే**

# యాస కాళోజీ సొంతం

**నిజాం నిరంకుశ , రజాకార్ల అరాచకాలపై గళమెత్తిన వీరులు**

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా**





**గోదావరిఖని సెప్టెంబర్ 09 (నినాదం) :** ప్రజాకవి కాళోజీ చిరస్మరణీయుడు అని గోదావరిఖని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జై కిషన్ ఓజా అన్నారు. ఈ మేరకు మంగళవారం డిగ్రీ కళాశాలలో కాళోజి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాళోజి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలు వక్తలు మాట్లాడుతూ.సాధారణ ప్రజల హృదయాలకు హత్తుకునేలా, తెలంగాణ యాసలో కవితలు రాసి ప్రజలను చైతన్యపరిచిన మహనీయుడు కాళోజీ అని కొనియాడారు. కాళోజీ పుట్టినరోజుని తెలంగాణ భాషా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు లెక్చరర్లు సమత, సతీష్, సుబ్బారావు, సాంబశివరావు, అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

**సామాజిక మాధ్యమాల్లో**

# వ్యక్తిగత దూషణలు వద్దు

**-ఎస్సై ప్రవీణ్ కుమార్**



**ధర్మారం సెప్టెంబర్ 9 ( నినాదం) :** సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత దూషణలు పెట్టుకుంటూ మండలంలో తప్పుడు సమాచారంతో ఒకరిపై ఒకరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సందర్భంలో ఈరోజు ఎస్సై ప్రవీణ్ కుమార్ అన్ని పార్టీల ముఖ్య నాయకులను స్టేషన్ కు పిలిపించి సమావేశం నిర్వహించారు. ఇకపై రాజకీయ నాయకులు పార్టీల గురించి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం లేదా వ్యక్తిగతంగా దూషించడం లాంటిది చేసినట్లయితే వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని గ్రూపుల అడ్మిన్ పై కూడా కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఈ సందర్భంగా అన్ని పార్టీల నాయకులకు హెచ్చరిక జారీ చేశారు.

## అక్రమ పశువుల రవాణాను అడ్డుకున్న పోలీసులు

**ధర్మారం సెప్టెంబర్ 9 (నినాదం):** ఈ రోజు కటికనపల్లి వద్ద ఒక బొలెరో – (టి ఎస్ 02 యు సి 4420 )వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా నాలుగు ఆవులు, ఒక ఎద్దు ఎలాంటి ఆహారం ఇవ్వకుండా క్రూరమైన పద్ధతిలో కట్టిపడేసి కొండాపూర్ గ్రామం చిగురుమామిడి మండలానికి తీసుకు వెళ్తుండగా పట్టుకొన్నారు. క్రూరమైన పద్ధతిలో రవాణా చేస్తున్న, గంట కొమురయ్య, బత్తుల రమేష్, గంట రాజు, వీరందరూ కొండాపూర్ గ్రామం చిగురుమామిడి మండలం వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపాడు.

**కమిషనరేట్‌లో**

## ఘనంగా కాళోజి జయంతి వేడుకలు



**గోదావరిఖని సెప్టెంబర్ 09 (నినాదం):** ప్రజా కవి కాళోజీ 111వ జయంతి ఉత్సవాన్ని (తెలంగాణ తెలుగు భాష దినోత్సవం) రామగుండం పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనరేట్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కాళోజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ... తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారు. కాళోజీ కి నివాళులు అర్పించిన వారిలో అడ్మిన్ ఇంచార్జ్ ఏసీపీ శ్రీనివాస్, ఏవో శ్రీనివాస్, ఆర్ఐ లు దామోదర్, శ్రీనివాస్, మల్లేశం, వివిధ వింగ్స్ ఇన్స్ స్పెక్టర్లు, సీపీఓ సూపరెంటెంట్లు, సిబ్బంది, ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.

## జాబ్ మేళాకు విశేష స్పందన

**-పెద్దపల్లి జిల్లా ఉపాధి కల్పనాధికారి తిరుపతిరావు**




**పెద్దపల్లి ప్రతినిధి,సెప్టెంబర్09(నినాదం):** జిల్లా కలెక్టరేట్ సమీకృత కార్యాలయంలోనీ ఉపాధి కల్పనాధికారి కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళాకు విశేష స్పందన లభించిందనీ జిల్లా ఉపాధి కల్పనాధికారి టి తిరుపతిరావు అన్నారు.కరీంనగర్ కు చెందిన మెరీనా పెయింట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేయుటకు ఇంటర్ నిర్వహించగా సుమారు 171 మంది యువతి యువకులు హాజరుకాగా,వారిలో 17 మంది యువతను వివిధ ఉపాధి ఉద్యోగాలకు ఎంపిక చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ జాబ్ మేళాకు పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ, పీజీ, బి.టెక్, ఐటిఐ విద్యార్థులు అధిక సంఖ్యలో హాజరు అయ్యారనీ ఆయన తెలిపారు. ఈ సందర్భంగా డిగ్రీ పూర్తయిన యువత జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న టాస్క్ శిక్షణ పొంది ఇలాంటి జాబ్ మేళాలో పాల్గొని వివిధ కంపెనీలలో ఉద్యోగాలు పొందాలని జిల్లా ఉపాధి కల్పనాధికారి యువతను కోరారు.

## అంతర్గాం తహసీల్దార్ కార్యాలయంలో కాళోజి జయంతి వేడుకలు




**గోదావరిఖని సెప్టెంబర్ 09 (నినాదం):** ప్రజా కవి కాళోజీ నారా యణ రావు జయంతి పుర స్కరించుకొని అంతర్గం ఎమ్మార్వో తూము రవీందర్ పటేల్ ఆధ్వర్యంలో మం గళ వారం అంతర్గం తాసి ల్దార్ కార్యాలయంలో ఆ మహనీయుడి చిత్రపటానికి ఎమ్మార్వో పుష్పాంజలి ఘటించారు. ఎమ్మార్వో మాట్లాడుతు తెలంగాణ యాసలో సామాజిక రచనలు చేసి ప్రజలను చైతన్యపరిచి, సామాజికంగా మేల్కొల్పిన గొప్ప ప్రజాకవి కాళోజి అని ఆయన సేవలను గుర్తించి ప్రభుత్వం పద్మవిభూషణ్ బిరుదు తో గౌరవించిందన్నారు. కాళోజి జీవితం అందరికి స్ఫూర్తిదాయకమని ఆయన సాహిత్యం ఉద్యమ సాధనలో స్ఫూర్తిని నింపిందని, అన్నివేళలా ఆదర్శం అని అన్నారు.

# మేడారం అభివృద్ధికి 150 కోట్లు



**సకాలంలో పనులు పూర్తి చేయాలి**
**మేడారంపై సీఎం ప్రత్యేక దృష్టి**
**భక్తులకు భక్తి, విశ్వాసం పెంపొందించాలి**
**దేవుళ్ళ వద్ద రాజకీయం చేసినోళ్ళు ఎవరు ఎదగలేదు**
**రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క**




**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (ములుగు) (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం 150 కోట్లతో మేడారం జాతర అభివృద్ధి పనులు చేపట్టిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళాశిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, ఎస్పీ డాక్టర్ శబరిష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్ లతో కలసి మేడారం పరిసర ప్రాంతాల్లో పర్యటించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న విఐపి పార్కింగ్ రోడ్డు, పోలీస్ కంట్రోల్ రూమ్, హరిత హొటల్ తదితర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం మేడారం లోని ఐటీడీఏ సమావేశపు హాల్ లో అమ్మవార్ల పూజారులు, అన్ని శాఖల అధికారులతో సమ్మక్క సారలమ్మ మహా జాతరపై సమీక్ష నిర్వహించారు. 2026 జనవరి 28 నుండి 31 వరకు జరగనున్న మేడారం సమ్మక్క సారలమ్మ మహా జాతరలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించాలని అన్నారు. ఇందుకోసం సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. మేడారంలో జరుగునున్న పనులను పరిశీలించడానికి వారంలోగా సీఎం మేడారాన్ని పర్యటిస్తారని మంత్రి చెప్పారు. భక్తుల సౌకర్యాల కోసం రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన 150 కోట్ల నిధులతో ఆయా శాఖల అధికారులు 100 రోజుల నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. దేవుళ్ళు కలిగిన ప్రాంతంలో రాజకీయాలు చేసే ఏ రాజకీయ నాయకుడు ఎదగలేదని, రానున్న మహా జాతరను విజయవంతం చేయడానికి అన్ని శాఖల అధికారులు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు. భక్తులకు అమ్మవార్లపై భక్తి విశ్వాసం పెంపొందించేలా జాతర ఏర్పాట్లు చేయాలని ఆమె సూచించారు.

**మేడారంలో శాశ్వత పనులు..**

అమ్మవార్ల గద్దెల ప్రాంతంలో పూజారుల మనోభావాలు దెబ్బ తినకుండా వారి సూచనల మేరకు నూతన హంగులతో శ్వాశతంగా నిలిచిపోయేలా పనులు చేయాలని మంత్రి సీతక్క ఆదేశించారు. గ్రామస్తులు, పూజార్ల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర పండుగనే కాకుండా మరో కుంభమేళా తరహాలో జరగనున్న జాతరకు సామాన్య పౌరుని నుండి రాష్ట్రపతి, ప్రధానమంత్రి లాంటి ముఖ్యులు హాజరయ్యే అవకాశం ఉందన్నారు. వివిఐపిలకు ఇబ్బందులు రాకుండా విమానాలు సైతం దిగే విధంగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఈసారి చేపట్టనున్న పనులు శాశ్వతంగా ఉండేలా పనులపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ స్థపతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ ఈ శివ నాగిరెడ్డి, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గరావు, ఈఓ వీరస్వామి, ఆర్కెటెక్చర్, ఇంజనీరింగ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.







# యూరియా పక్కదారి పడితే కఠిన చర్యలు

**యూరియా పంపిణీ పై ప్రత్యేక నిఘాను ఉంచండి**
**వ్యవసాయ అధికారులు పూర్తిస్థాయిలో బాధ్యతాయుతంగా పనిచేయండి**
**యూరియా నిల్వలు, సరఫరాపై నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ సమీక్ష**



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి సెప్టెంబర్ 9 (నినాదం) :** నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ జిల్లాలో యూరియా పూర్తిస్థాయిలో పారదర్శకంగా జరిగేలా చర్యలు చేపట్టాలని సంబంధిత వ్యవసాయ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ ప్రైవేట్ ఎరువుల దుకాణాల వద్ద అధికారులు నిఘా పెంచి, రైతులకు యూరియా సమయానికి అందేలా చూడాలని జిల్లా కలెక్టర్ సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో జిల్లా వ్యాప్తంగా యూరియా లభ్యత, డిమాండ్, సరఫరాపై కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో ఎక్కువ డిమాండ్ ఉన్న ప్రాంతాల వివరాలను అధికారుల నుండి సేకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, యూరియా కృత్రిమ కొరత సృష్టించే వ్యాపారులు, బ్లాక్ మార్కెటింగ్‌లో పాల్పడే వారిపై పీడీ యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేయాలని స్పష్టం చేశారు. ప్రాథమిక సహకార సంఘాల్లో ఉన్న స్టాక్, డిమాండ్, సరఫరా వివరాలను ఐఎఫ్‌ఎంఎస్ పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని సూచించారు. పంపిణీ జరిగే కేంద్రాల్లో వీఆర్వోలు పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 5.38 లక్షల ఎకరాల్లో పంట సాగు జరిగిందని, 40,000 మెట్రిక్ టన్నుల యూరియా అవసరం కాగా ఇప్పటివరకు 19,859 మెట్రిక్ టన్నులు అందాయని, ఇంకా 15,885 మెట్రిక్ టన్నుల యూరియా రావాల్సి ఉందని చెప్పారు. ప్రైవేట్ డీలర్ల వద్ద ఉన్న యూరియాను రైతులకు వెంటనే విక్రయించాలని సూచించారు. ఇతర క్రిమిసంహారక మందులను అమ్మేవారు, అధిక ధరలకు ఎరువులు అమ్మే డీలర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. రైతులు పంటల సాగు విస్తీర్ణం ఆధారంగా మాత్రమే యూరియాను వినియోగించుకోవాలని సూచిస్తూ, అధిక మొత్తంలో యూరియా నిల్వ ఉంచకుండా చూడాలని ఆయన పేర్కొన్నారు. అవసరానికి మించి ముందుగానే ఎరువులు కొనుగోలు చేయడం వలన దుకాణాల వద్ద రద్దీ ఏర్పడుతుందని రైతులు అవసరాన్ని బట్టి మాత్రమే కొనుగోలు ఆ విధమైన అవగాహన వ్యవసాయ అధికారులే కల్పించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో నానో యూరియా వినియోగంపై అవగాహన పెంచాలని, ఇప్పటివరకు రైతులకు 12,000 లీటర్ల నానో యూరియాను అందించినట్లు కలెక్టర్ వివరించారు. నానో యూరియా వాడకం వల్ల దిగుబడిలో అద్భుత ప్రయోజనాలు ఉన్నాయని అత్యంత ప్రయోజకరంగా ఉన్న నానో యూరియాని రైతులు వాడే విధంగా చూడాలన్నారు. నానో యూరియా అనేది నానోటెక్నాలజీ సహాయంతో తయారు చేయబడిన ద్రవ రూపంలో ఉండే ఎరువు... దీనిని వాడకం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు నానో యూరియా మొక్కలకు సమర్థవంతంగా నత్రజనిని అందిస్తుందని , పంట దిగుబడిని పెంచడంలో సహాయపడుతుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు, డివిజన్ వ్యవసాయ అధికారులు చంద్రశేఖర్, పూర్ణచంద్రారెడ్డి, కార్యాలయ వ్యవసాయ అధికారి శివ, మండల వ్యవసాయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల జీవన ప్రమాణాలు పెంచడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**
**రాష్ట్రంలోనే మోడల్ నియోజకవర్గం గా మధిర**






**ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్9 (నినాదం) :** ఎర్రు పాలెం మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, అంగన్వాడీ భవన నిర్మాణ పనులకు శంకు స్థాపనలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి ద్వారానే ప్రజల జీవన ప్రమాణాలు మెరుగవుతా యని, రాష్ట్రంలోనే మధిర నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే నా లక్ష్యం అన్నారు. మంగళవారం జరిగిన పర్యటనలో ఎర్రుపాలెం, పెద్దగోపవరం, బుచ్చి రెడ్డి పాలెం, బనిగండ్లపాడు, అయ్యవారిగూడెం, భీమవరం గ్రామాల్లో కోట్లు విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ప్రతి గ్రామానికి ఆధునిక మౌలిక వసతులు అందించేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తూ, రాబోయే 50 సంవత్సరాలకు సరిపడే అభివృద్ధి ప్రణాళికను అమలు చేస్తున్నాం అని స్పష్టం చేశారు. గ్రామాలకు చేరుకున్న ప్రతిచోటా భట్టి విక్రమార్కకు ఘన స్వాగతం లభించింది. డబ్బు చప్పుళ్లు, మంగళహారతులు, పూలవర్షంతో గ్రామస్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. అనంతరం బనిగండ్లపాడు లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, వివిధ శాఖల అధికారులతో కలిసి నియోజకవర్గ అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహించారు. కొనసాగుతున్న ప్రాజెక్టులు, పూర్తి చేయాల్సిన పనులు, రాబోయే కొత్త ప్రణాళికలపై దిశానిర్దేశం చేశారు.

NINADAM CINEMA

## హైదరాబాద్, విజయవాడల్లో ఓజి ప్రీ రిలీజ్ ఈవెంట్స్

**హైదరాబాద్ ఈవెంట్‌కు ముఖ్య అతిథిగా చిరు?**




పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ప్రధాన పాత్రలో రూపొందుతున్న 'ఓజీ' సినిమా విడుదల తేదీ దగ్గరపడుతున్న కొద్దీ, అభిమానుల్లో ఉత్కంఠ పెరుగుతోంది. యంగ్ డైరెక్టర్ సుజీత్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా, సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా ఈ నెల 19న విజయవాడ, 21న హైదరాబాద్ లో రెండు భారీ ప్రీరిలీజ్ ఈవెంట్లు నిర్వహించనున్నట్లు సమాచారం. హైదరాబాద్ ఈవెంట్‌కు మెగాస్టార్ చిరంజీవి ముఖ్య అతిథిగా హాజరయ్యే అవకాశముందని సినీ వర్గాల్లో బలమైన చర్చ సాగుతోంది. తమ్ముడు పవన్ కళ్యాణ్ సినిమాకు అన్నయ్య చిరంజీవి వస్తే, అది మెగా ఫ్యాన్స్‌కి డబుల్ సెలబ్రేషన్ అని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. చిరు-పవన్ కలిసి చాలా కాలం తరువాత ఒకే వేదికపై కనిపించనుండడం ఈ ఈవెంట్‌కు మరింత ప్రత్యేకతను తెస్తుంది. 'ఓజీ' పై అంచనాలు నేడు దేశీయ మార్కెట్‌లో మాత్రమే కాదు, విదేశాల్లో కూడా ఆకాశాన్ని తాకుతున్నాయి. నార్త్ అమెరికాలో ఇప్పటికే లక్షలాది టికెట్లు అడ్వాన్స్ బుకింగ్‌లో అమ్ముడవుతున్నాయి. అక్కడి డిస్ట్రిబ్యూషన్ కంపెనీలు ఈ ఫిల్మ్ పెద్ద హిట్టు అని ముందే ఊహిస్తున్నాయి. టీజర్, గ్లింప్స్, సాంగ్స్‌కు భారీ రెస్పాన్స్ రావడం వలన ఈ క్రేజ్ మరింత పెరిగింది. ఈ చిత్రంలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ లుక్‌లో కనిపించనున్నట్టు- సమాచారం. అంతేకాదు, డ్యూయెల్ పాత్ర పోషించినట్టు ఇండస్ట్రీ టాక్. ఈ చిత్రం ద్వారా పవన్ తన ఫ్యాన్స్‌కి మళ్లీ మాస్ ట్రీ-ట్ ఇవ్వాలని ఫిక్స్ అయిపోయాడు. ఇటీ-వల హరిహర వీరమల్లుతో నిరాశలో ఉన్న అభిమానులు, క్షప ద్వారా ఊపిరి పీల్చుకోవాలని భావిస్తున్నారు. ఈ సినిమాకు ఎస్.ఎస్. తమన్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన సాంగ్స్ అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా చేస్తున్నాయి . ఓజీ బ్యాగ్రౌండ్ స్కోర్ మరో లెవెల్‌లో ఉండబోతుందని టాక్. ఈ సినిమా కోసం థమన్ బాగానే హార్డ్ వర్క్ చేస్తున్నాడట.

## మమ్ములను శత్రువుల్లా ఎందుకు చూస్తున్నారు

**మేమేం తప్పు చేశాం.. నటుడు మోహన్ లాల్**



అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్ అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్ ఇటీవల ఎన్నికయ్యారు. ఆమె కంటే ముందు ఆ పదవిలో ఉన్న మోహన్‌లాల్ తాను రాజీనామా చేసేందుకు దారితీసిన పరిస్థితుల గురించి తాజాగా మాట్లాడారు. తనతో పాటు, తన కార్యనిర్వాహక కమిటీ-లోని ఇతర సభ్యులను చాలామంది శత్రువుల్లా చూస్తున్నారన్నారు. అధ్యక్షుడు అనేది కేవలం ఒక పదవి. ఏదైనా సమస్య వస్తే దానికి అధ్యక్షుడు ఒక్కడే కారణమా? చాలామంది నాపై శత్రుత్వం పెంచుకున్నారు. అలా అని అందరూ నన్ను ద్వేషించారని నేను చెప్పడం లేదు. ఏదేమైనా నన్ను శత్రువులా ఎందుకు చూస్తున్నారో ఇప్పటికీ అర్థంకావడం లేదు. నాతోపాటు- రాజీనామా చేసిన ఇతర వ్యక్తులు తిరిగి కమిటీ-లోకి వస్తారా, లేదా అనేది పూర్తిగా వారి నిర్ణయం. అధ్యక్షురాలిగా శ్వేతా మేనన్‌ను ఎన్నుకోవడం గొప్ప విషయం. ఎందుకంటే గతంలో మహిళలు చర్చించలేకపోయిన విషయాలు ఇప్పుడు వారు సంకోచం లేకుండా చర్చించుకోవచ్చు. 'అమ్మ'కు సపోర్ట్ ఇవ్వడానికి నేనెప్పుడూ సిద్ధంగానే ఉంటాను అని తెలిపారు. ఇక అసోసియేషన్ ఆఫ్ మలయాళం మూవీ ఆర్టిస్ట్స్‌కు నాయకత్వం వహించడానికి యువకులు ఎందుకు ముందుకురావడం లేదనే ప్రశ్నకు మోహన్‌లాల్ సమాధానమిచ్చారు. 'యువకులు ముందుకురావాలని మనం అనుకుంటే సరిపోదు. వారు బాధ్యత తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలి. బహుశా వారికి అంత సహనం లేదేమో' అని తెలిపారు.

## సల్మాన్ బ్యాటిల్ ఆఫ్ గల్వాన్




**కల్నల్ సంతోష్ బాబుపాత్రలో కండలవీరుడు**

బాలీవుడ్ కండలవీరుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న వార్ డ్రామా 'బ్యాటిల్ ఆఫ్ గల్వాన్' . ఈ సినిమాకు అపూర్వ లాఖియా దర్శకత్వం వహిస్తుండగా.. బాలీవుడ్ బ్యూటీ- చిత్రాంగద సింగ్ కథానాయికగా నటించబోతుంది. సల్మాన్ ఖాన్, చిత్రాంగద సింగ్ కలిసి నటిస్తున్న మొదటి చిత్రం ఇది. భారతదేశం-చైనా సరిహద్దులో 2020లో జరిగిన గల్వాన్ లోయ సంఘటన ఆధారంగా ఈ సినిమా తెరకెక్కబోతుంది. తాజాగా ఈ సినిమా షూటింగ్ ప్రారంభించినట్లు- సల్మాన్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు. ఇక ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ తెలంగాణకు చెందిన వీర సైనికుడు, గల్వాన్ వీరుడు కల్నల్ సంతోష్ బాబు పాత్రలో నటించబోతున్నట్లు- సమాచారం. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.

## క్రిష్-4 సీరిస్‌కు రెడీ అంటున్న హృత్రిక్




**బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ నటించిన చిత్రాల్లో 'క్రిష్' విశేష ఆదరణను సొంతం చేసుకున్న**

ఈ చిత్రానికి కొనసాగింపుగా 'క్రిష్ 3' తెరకెక్కి మంచి విజయాన్ని అందుకుంది. ఈ ఫ్రాంచైజీలోనే 'క్రిష్ 4' రానుంది. దీనికి హృతిక్ రోషన్ దర్శకత్వం వహించనున్నారు. అయితే భారీ బడ్జెట్ కారణంగా దీని షూటింగ్‌ను ప్రారంభించలేకపోతున్నట్లు- హృతిక్ తండ్రి రాకేశ్ రోషన్ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. తాజాగా దీనిపై ఆయన అప్‌డేట్ ఇచ్చారు. బడ్జెట్‌పై అవగాహన వచ్చిందన్నారు. తాము ఎంత ప్రయత్నించినా ఈ సినిమాకు బడ్జెట్ సమకూరడం లేదని అందుకే ఇది ఆలస్యమవుతోందని గతంలో రాకేశ్ తెలిపారు. నాలుగో భాగాన్ని మరింత గ్రాండ్‌గా తీయాలని ఒకవేళ బడ్జెట్ తగ్గించాలని చూస్తే.. ఈ చిత్రం ఓ సాధారణ కథలా అయిపోతుందని చెప్పారు. తాజాగా దీనిపై ఆయన ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. 'స్క్రిప్ట్ రాయడానికి పెద్దగా సమయం పట్టదు. కానీ, బడ్జెట్ విషయంలో ఒత్తిడి వల్లే ఇన్ని రోజులు ముందుకువెళ్లలేకపోయాం. ఇప్పుడు ఈ సినిమాకు ఎంత బడ్జెట్ అవుతుంది అనే దానిపై మాకు అవగాహన వచ్చింది. ప్రస్తుతం దీని పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రీ ప్రొడక్షన్ పనులకు ఎక్కువ సమయం ప-÷-టటొ-చ్చు. వచ్చే ఏడాదిలో చిత్రీకరణను ప్రారంభిస్తాం. 2027లో దీన్ని మీ ముందుకు తీసుకురావాలని భావిస్తున్నామని తెలిపారు. 'క్రిష్' సిరీస్ చిత్రాలకు దర్శకత్వం వహించిన రాకేశ్ రోషన్ నాలుగో భాగానికి కూడా తెరకెక్కించనున్నారని గతంలో వార్తలు వచ్చాయి. వాటికి చెక్ పెడుతూ తన కుమారుడు హృతిక్ రోషన్ దర్శకత్వంలో 'క్రిష్ 4' వస్తుందని తెలిపారు. ఇక ఈ సిరీస్ చిత్రాలు వరుసగా 2003, 2006, 2013 సంవత్సరాల్లో విడుదలైన విషయం తెలిసిందే.

## ఎఐ సాయంతోల అశ్లీల కంటెంట్

**హైకోర్టును ఆశ్రయించిన నటి ఐశ్వర్యారాయ్**



బాలీవుడ్ స్టార్ నటి ఐశ్వర్య రాయ్ బచ్చన్ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. తన అనుమతి లేకుండా తన ఫోటోలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా సృష్టించబడుతున్న అశ్లీల చిత్రాలను అడ్డుకోవాలని కోరుతూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. తన వ్యక్తిత్వ హక్కుల పరిరక్షణ కోసమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఐశ్వర్య పేర్కొంది. అయితే ఈ కేసు నేడు విచారణకు రాగా.. ఐశ్వర్య తరపున వాదించిన సీనియర్ అడ్వకేట్ సందీప్ సేథీ మాట్లాడుతూ.. ఐశ్వర్య రాయ్ చిత్రాలు కానీ, రూపం కానీ ఉపయోగించుకునే హక్కు ఎవరికీ లేదు. ఒక వ్యక్తి ఆమె పేరు ముఖాన్ని ఉపయోగించి ఆట ద్వారా డబ్బు సంపాదిస్తున్నాడు అని సేథీ వాదించారు. ఆమె పేరు రూపం ఎవరిదో లైంగిక కోరికలు తీర్చడానికి ఉపయోగించబడు తోంది. ఇది చాలా దురదృష్టకరం అని ఆయన కోర్టు ముందు పేర్కొన్నారు. అయితే ఐశ్వర్య పిటిషన్‌ని విచారించిన జస్టిస్ తేజస్ కరియా దీనిపై ప్రతివాదులకు వ్యతిరేకంగా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేస్తామని సూచించింది. ఈ కేసు తదుపరి విచారణను నవంబర్ 7న జాయింట్ రిజిస్ట్రార్ ముందుకి.. ఆ తర్వాత జనవరి 15, 2026న కోర్టు ముందుకి వాయిదా వేసినట్లు- హైకోర్టు తెలిపింది.

## యాక్సిడెంట్ వార్తలు అబద్ధం : నటి కాజల్



అగ్ర కథానాయిక కాజల్ అగర్వాల్‌కు యాక్సిడెంట్ అయిందని పరిస్థితి విషమంగా ఉందంటూ సోషల్ మీడియాలో కొన్ని వార్తలు వచ్చాయి. తాజాగా వాటిపై కాజల్ స్పందించారు. తాను క్షేమంగానే ఉన్నానని ఆ వార్తలన్నీ రూమర్స్ మాత్రమేనని చెప్పారు. కాజల్‌కు యాక్సిడెంట్ అయిందనే వార్తలు సోమవారం సాయంత్రం సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. ఆందోళన చెందిన అభిమానులు ఆమెను ట్యాగ్ చేస్తూ పోస్ట్‌లు పెట్టారు. దీనిపై కాజల్ స్పందిస్తూ ఈ వార్తలను ఖండించారు. నిజం చెప్పాలంటే అవి చూసి నేను నవ్వుకున్నాను. ఎందుకంటే ఇంతకుమించిన ఫన్నీ న్యూస్ ఉండదు. అవన్నీ పూర్తి అవాస్తవం. దేవుడి దయ వల్ల నేను క్షేమంగా, సురక్షితంగా ఉన్నాను. ఇలాంటి తప్పుడు వార్తలు నమ్మొద్దు, ప్రచారం కూడా చేయొద్దని మీ అందరినీ అభ్యర్థిస్తున్నాను. ఇలాంటి ఫేక్ న్యూస్‌లను షేర్ చేసే బదులు ఏవైనా నిజమైన వార్తలను నలుగురితో పంచుకోండి అంటూ నోట్ విడుదల చేశారు.

ÔáPrinted, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, Gmail: ninadamnews@gmail.com, CELL : +91 8333068787